ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
23-7-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 173 పేజీలు: 12 వెల: 6.50

దేశంలో ముగిసిన ప్రజాస్వామ్యం: ప్రియాంక గాంధీ 9లో

ప్రధాని మోడీతో పవార్, సుప్రియ భేటీ

# దద్దరిల్లిన పార్లమెంటు


బుధవారం పార్లమెంటులో మాట్లాడుతున్న మంత్రి రిజిజు


మాట్లాడుతున్న ప్రతిపక్షనేత ఖర్గే

## 'నీట్'పై చర్చకు ఒప్పుకొన్న కేంద్రం

### మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేస్తేనే చర్చలన్న ఖర్గే

### విపక్ష సభ్యుల ఆందోళనలతో ఉభయ సభల్లో రభస.. నేటికి వాయిదా

**న్యూఢిల్లీ,జులై 22:** నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం, అలాగే సోమవారం నిర్వహించిన బసంసద్ చలో నిరసన సందర్భంగా విద్యార్థులపై పోలీసులు వ్యవహరించిన తీరుపై ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలతో బుధవారం కూడా పార్లమెంట్ ఉభయ సభలు తీవ్ర తీవ్రస్థాయి నిరసనల హోరులో కొనసాగాయి. కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై సుదీర్ఘ చర్చకు సిద్ధంగా ఉన్నట్లు మరోసారి స్పష్టం చేసినప్పటికీ, నిరసనలు కొనసాగడంతో లోక్‌సభ, రాజ్యసభ రోజంతా వాయిదా పడ్డాయి. లోక్‌సభలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ అంశంపై >>2


బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, ఎంపీలు శ్రీకృష్ణదేవరాయలు, అప్పలనాయుడు

# భోగాపురానికి రండి

### ఆగస్టు 1న ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించడానికి ప్రధాని మోడీని ఆహ్వానించిన సిఎం చంద్రబాబు

### తాజా రాజకీయ పరిస్థితిపై ఉభయుల మధ్య సుదీర్ఘ చర్చ

### జాతీయ మత్స్యబోర్డు కార్యాలయం అమరావతిలో ఏర్పాటు చేయాలని వినతి

**విజయవాడ, జులై 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోడీతో సుమారు అరగంటకు పైగా సమావేశమయ్యారు. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మితమైన అల్లూరి సీతారామరాజుఅంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధానిని సిఎం ఆహ్వానించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు ఆగస్టు 1న భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ప్రధాని మోడీ ప్రారంభించనున్నారు. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య సుదీర్ఘ చర్చ జరిగినట్లు సమాచారం. రాష్ట్రానికి చెందిన పలు అంశాలను, సమస్యలను సిఎం చంద్రబాబు ప్రధాని మోడీ దృష్టికి తీసుకుని వెళ్లారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్ర దశదిశను మారుస్తుందని సిఎం చంద్రబాబు ప్రధాని మోడీకి వివ >>2

కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి భేటీ 2లో



# ఇదేం పాలన!

● గత పదేళ్లలో 152 పేపర్లు లీక్ ● ఒక్కరినైనా శిక్షించలేక పోయారు.. ● విద్యార్థులు న్యాయంగా పోరాడుతుంటే అణిచేస్తారా? ● ధర్మేంద్రను తొలగించండి ● మీడియాతో రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, జులై 22:** గత పదేళ్లలో 152 పేపర్లు లీక్ అయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే ఒక్కరికికూడా శిక్ష పడలేదని ఆయన విమర్శించారు. దేశంలోని విద్యా వ్యవస్థను లోపభూయిష్టంగా తీర్చిదిద్దారంటూ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. నీట్ లీక్‌పై సిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రమవుతున్న తరుణంలో బుధవారం ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో రాహుల్ గాంధీ మాట్లాడారు. విద్యార్థులు న్యాయమైన కారణంతోనే నిరసన తెలుపుతున్నారని అన్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అవినీతిపరుడు, >>2

## చర్చలకు కేంద్ర మంత్రులే రావాలి

### 'కాక్రోచ్' నేతల డిమాండ్

**న్యూఢిల్లీ,జులై 22:** కేంద్రంతో చర్చలకు మేము సిద్ధమేనని సిజెపి మరోసారి స్పష్టం చేసింది. అయితే చర్చల కోసం తాము ఎవరి ఇంటికి వెళ్లబోమని తెలిపింది. ఈ మేరకు ఇవాళ కాక్రోచ్ జనతా పార్టీ ప్రధాన అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ మీడియాతో మాట్లాడుతూ రెండో విడత చర్చల కోసం బుధవారం ఉదయం పోలీసులు మళ్లీ మమ్మల్ని సంప్రదించారని >>2



## నీతి ఆయోగ్ కొత్త సిఇఒ అనురాగ్ జైన్

**న్యూఢిల్లీ,జులై 22:** కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ కొత్త సిఇఒగా మధ్యప్రదేశ్ కేడర్‌కు చెందిన 1989బ్యాచ్ ఐఎఎస్ అధికారి అనురాగ్ జైన్‌ను నియమించింది. ఈ మేరకు కేంద్ర మంత్రివర్గ నియామకాలకమిటీ ఆమోదం తెలిపినట్లు సిబ్బంది, శిక్షణ శాఖ బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. డిఒపిటి విడుదల చేసిన ఉత్తర్వులప్రకారం.. అనురాగ్ జైన్ బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచే ఆయన నియామకం అమల్లోకి వస్తుంది. ప్రస్తుతం ఆయనకు మంజూరైన సేవా పొడిగింపు పూర్తయ్యే వరకు, అనంతరం మొత్తం రెండేళ్ల పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఏది ముందుగా వస్తే అంత వరకు ఆయన నీతి ఆయోగ్ సిఇఒగా కొనసాగనున్నారు. అలాగే ఆయన నియామకం తనకు ముందు ఈ పదవిలో ఉన్న సిఇఒకు వర్తించిన అదే నిబంధనలు, షరతుల ప్రకారమే >>2

## తూ.గోలో 4కు చేరిన కొవిడ్ కేసులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జూలై 22,ప్రభాతవార్త:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కోవిడ్ కేసుల సంఖ్య నాలుగుకి చేరింది. తాజాగా కొవిడ్ సోకిన ఇరువురు మహిళలకి రాజమహేంద్రవరం జిజిహెచ్‌లో వైద్యులు చికిత్స చేస్తున్నారు. ఇందులో ఒకరు అప్పుడే డెలివరీ పోసుకున్న పసిబాలింత.అయితే తల్లికి పాజిటివ్ అయినా పసికందుకి మాత్రం నెగిటివ్. వారం కిందట జిహెచ్‌లోని మాతా శిశు విభాగంలో ఆమె పురుడు పోసుకున్నారు. ఆమెకు జ్వరం జలుబు తగ్గకపోవడంతో కొవిడ్ పరీక్ష చేయగా పాజిటివ్ వచ్చినట్లు వైద్యాధికారులు తెలిపారు. దీంతో ఆమెను ప్రత్యేక వార్డులోఉంచి చికిత్స అందిస్తున్నారు. కాగా మరొకరు 54 యేళ్ల మహిళ.నాలుగు రోజుల నుంచి దగ్గు తగ్గిపోవడంతో జిజిహెచ్ ఓపికి వచ్చారు. వైద్యులు ఆర్టిపిసిఆర్ చేయగా పాజిటివ్ అని తెలిసింది. 8 మందికి ఆర్టీపిసిఆర్ పరీక్ష చేయగా ఇద్దరు వ్యక్తులకు పాజిటివ్‌గా తేలినట్లు నిర్ధారణ అయింది.

కొవిడ్ కేసులు పెరుగుతుండడంతో జిజిహెచ్‌లో ప్రత్యేక వార్డులను కేటాయించారు. మాస్కులు ధరించాలని జన సమూహాల్లోకి వెళ్లవద్దని నిత్యం చేతులు శుభ్రం చేసుకోవడంతో పాటు శానిటైజర్ వాడాలని భౌతిక దూరం పాటించాలని వైద్యులు సూచించారు.కాగా రాజమండ్రిలో మొదటి కరోనా 21 ఏళ్ల యువకుడికి పాజిటివ్. రాజమండ్రి జిల్లా ఆస్పత్రిలో చికిత్స అందించారు. చికిత్స అనంతరం ఆరోగ్యం కుదుటపడడంతో ఆ యువకుడు డిస్ చార్చి అయ్యారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

### వేతన సవరణ కమిషన్, ఐఆర్, పెండింగ్ డిఎలు తదితర డిమాండ్లపై సుదీర్ఘ చర్చలు

### 21 ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ఐదుగంటలు పైగా చర్చించిన మంత్రుల బృందం


బుధవారం సచివాలయంలో ఉద్యోగ సంఘాల భేటీలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్,మంత్రులు అనగాని, సత్యకుమార్

**అమరావతి, జులై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ అంశాలను సాధ్యమైనంత వరకూ పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నం చేస్తుందుని రాష్ట్ర ఆర్థిక,వాణిజ్య,శాసన సభ వ్యవహారాలశాఖామంత్రి పయ్యావుల కేశవ్ ఉద్యోగ సంఘాలకు స్పష్టం చేశారు. బుధవారం ఎపి సచివాలయంలో 21 ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ఆయన నేతృత్వంలోని మంత్రుల బృందం సమావేశమై సుమారు 5గం.ల పాటు ఉద్యోగుల సమస్యలను తెలుసుకుంది. సమావేశ అనంతరం ఆర్థిక మంత్రి మాట్లాడుతూ 21 ఉద్యోగ సంఘాల నుండి అన్ని సమస్యలను తెలుసుకున్నామని వాటన్నిటినీ క్రోడీకరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత వరకూ ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా వేతన సవరణ కమీషన్‌ను ఏర్పాటు, ఐఆర్ ప్రకటన,పెండింగ్ డిఎలు,ఇతర పెండింగ్ బిల్లులు సకాలంలో చెల్లించాలనే డిమాండ్లు అన్ని ఉద్యోగ సంఘాల నుండి వచ్చాయని వాటన్నిటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సానుకూలంగా పరిష్కారం అయ్యేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు.

ఉద్యోగులు వేరు ప్రజా ప్రతినిధులు వేరు కాదని ఇరువురు కలిసి పని చేస్తేనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిపథంలో ముందుకువెళుతుందని అన్నారు. ఉద్యోగులపై చేసే ఖర్చును ప్రభుత్వం భారంగా పరిగణించడం లేదని పెట్టుబడిగానే భావించడం జరుగుతోందని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూల దృక్పదంతోనే కంట్రిబ్యూటరీ ఫెన్సన్ స్కీమ్ నుండి ఓల్డ్ ఫెన్సన్ స్కీమ్‌కు మార్చిందని అన్నారు.అదే విధంగా వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా 60 నుండి 62 సంవత్సరాలకు పదవీ విరమణ వయస్సును పెంచిందని చెప్పారు. గత ప్రభుత్వంనుండి వారసత్వంగా పెద్ద ఎత్తునవచ్చిన అప్పులభారంనుండి రాష్ట్రాన్ని ఏవిధంగా బయటకు తేవాలనే దానిపై ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నారని ఇందుకు కేంద్ర ప్రభుత్వంకూడా తగిన సహాయం అంది స్తోందని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికి వచ్చాయంటేనే ఈప్రభుత్వ వచ్చాక రాష్ట్రం ఆర్థికంగా ఏవిధంగా ముందుకు వెళుతుందో అర్థం అవుతోందని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఈసమావేశంలో ప్రభుత్వ >>2



## మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరెస్టు

### కుమారుడు ఆరవ్‌వర్మ కేసు

**శ్రీకాకుళం, జులై 22 ప్రభాతవార్త :** మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును కాశీబుగ్గ జిఎంఇ కాలనీలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అప్పలరాజు కుమారుడు సీదిరి ఆరవ్ వర్మ ఇటీవల కాశీబుగ్గలో టూవీలర్‌తో గొర్రెల కాపరిని ఢీకొట్టి ఆయన మృతికి కారణమైన కేసులో రిమాండ్‌లో ఉన్నారు. తన కుమారుడిని కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నించిన అభియోగాలపై అప్పలరాజుపై కేసు నమోదుచేశారు. మాజీ మంత్రి సీదిరి కుమారుడు హిట్ అండ్ రన్ కేసులో అప్పలరాజు ఎ3గా ఉన్నారు. సీదిరి ఆరవ్ వర్మ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన సోంపేట కోర్టు తిరస్కరించింది. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఇంటిని పోలీసులు చుట్టుముట్టి అరెస్ట్ చేశారు.

# నీటి ఎద్దడి రానివ్వొద్దు

### అమరజీవి జలధార మెగా మంచినీటి పథకాల అమలు

### వేగంపుంజుకొన్న పల్నాడు-ప్రకాశం జల్‌జీవన్ మిషన్: డి.సిఎం పవన్



**విజయవాడ,జులై 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో ఈసారి రాష్ట్రవ్యాప్తంగా అధిక ప్రాంతాలు మంచినీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొనే అవకాశం ఉందని, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖలను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర నీటిఎద్దడి తీవ్రంగాఉండే పల్నాడు-ప్రకాశం లాంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని దిశా నిర్దేశం చేశారు. జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధార పథకంలో భాగంగా పల్నాడు-ప్రకాశం ప్రాంతాల్లో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాల పనులు నిర్ణీత గడువులోపు పూర్తి కావాలని ఆదేశించారు.

బుధవారం పల్నాడు-ప్రకాశం మెగా వాటర్ గ్రిడ్ పథకాల పనుల పురోగతిపై గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పురోగతిని ఆర్.డబ్ల్యూ.ఎస్. >>2


బుధవారం విజయవాడలో పరస్పరం దాడులు చేసుకుంటున్న బిజెపి, కాంగ్రెస్ శ్రేణులు

# కాంగ్రెస్, బిజెపి బాహాబాహీ

### ఢిల్లీ ఘటనలకు ప్రతిస్పందనగా విజయవాడలో ఆందోళనలు జరిపిన రెండు పార్టీల నేతలు

### కర్రలతో కొట్టుకొన్న రెండు వర్గాలు

### ఆంధ్రరత్న భవన్ ముట్టడికి యత్నం

**విజయవాడ, జులై 22,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారిక నివాసం లోక్ కల్యాణ్ మార్గ్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళనల ప్రభావం ఎపిలోనూ ప్రతిధ్వనించింది. దీనికి నిరసనగా విజయవాడలో బిజెపి నాయకులు భారీఎత్తున రోడ్లపైకివచ్చి ధర్నా నిర్వహించారు. వారిని కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవడంతో తీవ్రస్థాయిలో ఘర్షణ చెలరేగింది. నడిరోడ్డు మీద బాహాబాహికి దిగారు. కర్రలతో కొట్టుకునేంత వరకూ వెళ్లింది. కాంగ్రెస్ పార్టీ తీరును నిరసిస్తూ విజయవాడలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీ తీశారు. ప్రధానమంత్రి నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ హింసాత్మక వాతావరణానికి కారణమైందంటూ ఆరోపించారు. >>2


బుధవారం మంగళగిరిలో లబ్ధిదారులకు పట్టాలు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి నారా లోకేష్

# 3 వేల మందికి శాశ్వత ఇళ్ల పట్టాలు

### మంగళగిరి, తాడేపల్లి మండలాల లబ్ధిదారులకు పంపిణి చేసిన మంత్రి లోకేష్

### నియోజకవర్గంలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**విజయవాడ. జులై22, ప్రభాతవార్తప్రతినిధి:** మంగళగిరి నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని, రాష్ట్రమంతా ఈ నియోజకవర్గం వైపు చూసేలా అభివృద్ధి చేసి చూపిస్తానని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. 'మన ఇల్లుమన లోకేష్' కార్యక్రమంలో భాగంగా రెండోరోజైన బుధవారం మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన సుమారు 3 వేల మంది లబ్ధిదారులకు >>2

23-7pg2exHMNWJQE_23-7pg2exHMNWJQE.qxd 22/Jul/26 11:53 PM Page 1





బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి వెంకటేశ్వరస్వామి జ్ఞాపికను బహూకరిస్తున్న సిఎం చంద్రబాబు

# దద్దరిల్లిన పార్లమెంటు


>> ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందని తెలిపారు. అయితే చర్చ ఏ నిబంధన కింద, ఎప్పుడు, ఎంతసేపు నిర్వహించాలన్నది అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో సంప్రదించిన అనంతరం స్పీకర్ నిర్ణయిస్తారని చెప్పారు. ఈ అంశంపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను దేశ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని, అందుకే సమగ్ర చర్చకు సిద్ధమని రిజిజు పేర్కొన్నారు. యువతకు సంబంధించిన కీలక అంశాలను పార్లమెంట్‌లోనే చర్చించాలే తప్ప వీధుల్లో ఆందోళనలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదని ఆయన ప్రతిపక్షంపై విమర్శలు గుప్పించారు. అంతకుముందు కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్ ఉదయం స్పీకర్ ఓంబిర్లాను ఆయన ఛాంబర్‌లో కలిసి చర్చలు జరిపారు. ఇక కాంగ్రెస్ నాయకుడు కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ, నీట్ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ప్రతిపక్షం డిమాండ్ చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇలాంటి సమయంలో సభలోని ఇతర కార్యక్రమాలన్నింటినీ పక్కనపెట్టి ఈ అత్యవసర అంశానికే ప్రాధాన్యం ఇవ్వాలని వేణుగోపాల్ పేర్కొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందని స్పష్టంగా తెలిపిందని, ప్రతిపక్షం సభా కార్యక్రమాలను అడ్డుకోవడం కంటే చర్చలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ, విద్యార్థులు, యువత ప్రయోజనాలు దెబ్బతింటే ప్రతిపక్షం ప్రజల మధ్యకు వెళ్లి నిరసనలు చేపట్టడం సహజమేనన్నారు. నిరసనల్లో ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆడబిడ్డలు దుస్తులు చించేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇదేనా మనం ఆడబిడ్డలకు ఇచ్చే గౌరవం అని ప్రశ్నించారు. హౌస్‌లో బిజెపి, కాంగ్రెస్ సభ్యులు మాట్లాడుతుండగా తనను మాట్లాడనివ్వలేదని అఖిలేశ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. యువత, విద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలిగితే, ప్రతిపక్షాలు కూడా వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపట్టక తప్పదని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్లమెంట్ ప్రాంగణంలో ప్రతిపక్ష ఎంపీలు నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ హక్కులను అడుగుతున్నారని ప్రియాంక గాంధీ వాద్రా తెలిపారు. ఇదే సమయంలో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు కొనసాగించడంతో లోక్‌సభను రోజంతా వాయిదా వేశారు. నీట్ పేపర్ లీక్ ఘటనతో పాటు జంతర్ మంతర్ తదితర ప్రాంతాల్లో నిరసనకారులపై పోలీసులు తీసుకున్న చర్యలకు నిరసనగా కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు నల్ల దుస్తులు ధరించి సభకు హాజరయ్యారు. రాజ్యసభలో కూడా కిరెన్ రిజిజు ప్రభుత్వం వైఖరిని పునరుద్ఘాటించారు. నీట్ పేపర్ లీక్‌తో పాటు అన్ని ముఖ్యమైన అంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే ఏ నిబంధన కింద చర్చ నిర్వహించాలన్నది సభాపతి నిర్ణయిస్తారని తెలిపారు. సభ ప్రారంభమైన నాటి నుంచే ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందని చెబుతోందని, అయితే ప్రతిపక్షం వరుసగా సభను అడ్డుకోవడం వల్ల పేపర్ లీక్ తర్వాత ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజలకు వివరించే అవకాశం లేకుండా పోతోందని రిజిజు ఆరోపించారు. సభా నాయకుడు జెపి నడ్డా కూడా ప్రతిపక్ష తీరును తీవ్రంగా విమర్శించారు. ఇండియా కూటమి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ పార్లమెంట్ గౌరవాన్ని దెబ్బతీస్తోందని అన్నారు. నీట్ పేపర్ లీక్ సహా అన్ని అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మరోసారి స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, ఈ అంశంపై రూల్ 267 కింద చర్చ జరగాలని, అంతకుముందే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తమ ఏకైక డిమాండ్ ధర్మేంద్రప్రధాన్ రాజీనామా అని చెపుతూ మంత్రి రాజీనామా తర్వాతనే చర్చకు స్పందిస్తామని స్పష్టంచేసారు. ఉప సభాపతి హరివంశ్ స్పందిస్తూ, గత నాలుగుదశాబ్దాల్లో అత్యంత అరుదైన సందర్భాల్లో మాత్రమే రూల్ 267ను ఉపయోగించారని గుర్తుచేశారు.అయినా ప్రతిపక్ష సభ్యుల నిరసనలు కొనసాగడంతో రాజ్యసభను కూడా రోజంతా వాయిదా వేశారు.

# భోగాపురానికి రండి

>> రిందారు. గతంలో వెనుకబడిన ఈ ప్రాంతం అనూహ్యంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఎపిలో ఆక్వా రంగాన్ని మరింత అభివృద్ధి చేయటంతో పాటు ఎప్పటికప్పుడు సహకారం అందించేందుకు వీలుగా జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు కార్యాలయం అమరావతిలో ఏర్పాటు చేయాలని సిఎం కోరారు. అమరావతిలోని నెక్కల్లు గ్రామంలో 7.89 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎన్ఎఫ్‌డిబి ప్రాంతీయ కార్యాలయం, శిక్షణ కేంద్రం, పార్క్, ప్రజల సందర్శనార్థం ఆక్వేరియం ఏర్పాటు కోసం కేటాయించామన్నారు. తక్షణం ఈ భూమిని స్వాధీనం చేసుకుని నిర్మాణాలు ప్రారంభించాలని సిఎం కోరారు. 2028 నాటికల్లా ప్రాంతీయ కార్యాలయం, ఆక్వేరియం, శిక్షణ కేంద్రాల పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ ప్రాంతీయ కేంద్రం ఏపీ ఆక్వా ఎగుమతుల అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా మారుతుందన్నారు. డిజిఎఫ్‌టి ద్వారా క్రమబద్ధీకరించాలని కోరారు. ఈక్వెడార్ నుంచి అమెరికా, చైనా, యూరోప్ లాంటి దేశాలకు ఎగుమతులు పెరగటంతో అంతర్జాతీయ మార్కెట్లో రొయ్యల ధరలు గణనీయంగా పడిపోయాయని తెలిపారు. దేశంలో ఫిష్ మీల్ లభ్యతను క్రమబద్దీకరించేలా చర్యలు తీసుకోవాలని సిఎం కోరారు. ప్రస్తుతం రొయ్యల ఫీడ్‌లో ఉపయోగించే వేప పొడిని 5శాతం ప్రోత్సాహకాలతో ఎగుమతికి అనుమతిస్తున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కారణంగా దేశీయ ఫీడ్ తయారీ దారులు ఎక్కువ ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. డిజిఎఫ్‌టి ద్వారా ఎగుమతులను నియంత్రించాలన్నారు. దేశీయ రొయ్యల ఫీడ్ తయారీ దారుల అవసరాలు తీరిన తర్వాతే ఎగుమతులను అనుమతించాలని కోరారు. జీఎం సోయాబీన్ మీల్ దిగుమతికి కూడా అనుమతి ఇవ్వాలన్నారు. ఎపి నుంచి ఎన్ఎసివి పొగాకు ఎగుమతులకు ప్రోత్సాహకాలు కల్పించాలని ముఖ్యమంత్రి కోరారు. లక్షలాది మంది రైతు కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించేందుకు దోహదపడుతోందని సిఎం వెల్లడించారు. దేశంలోని పొగాకు ఉత్పత్తిలో ఎన్ఎసివి పొగాకు 70 శాతం మేర ఎగుమతి అవుతోందని సిఎం వెల్లడించారు. జింబాబ్వే, టాంజానియా లాంటి దేశాల్లోని ఎగుమతి దారులకు ఆయా దేశాలు రాయితీలు, సుంకాల మినహాయింపు ఇస్తున్నాయని తెలిపారు. భారతీయ పొగాకు ఎగుమతిదారులకు ఎలాంటి మద్దతు లేకపోవటంతో తీవ్రమైన పోటీ ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆగస్టు 2021లో రోడ్‌టెప్ పథకం కింద టీ, కాఫీ, మసాలా దినుసులు లాంటి వ్యవసాయ వస్తువులను చేర్చినప్పటికీ... ప్రాసెస్ చేయని పొగాకును (హెచ్ఎస్ కోడ్ 2401) మాత్రం ఈ జాబితాలో చేర్చలేదన్నారు. సమాన వడ్డీ పథకం, నిర్యాత్ ప్రోత్సాహన్ లాంటి పథకాల కింద ఎన్ఎసివి పొగాకుకు సబ్సిడీ లేకపోవటంతో ఎగుమతిదారులకు భారం పడుతోందని సిఎం వివరించారు. తక్షణమే ప్రాసెస్ చేయని పొగాకు (హెచ్ఎస్ కోడ్ 24012401 10, 2401 20,2401 30) రకాలను ఉదార వ్యవసాయ ఉత్పత్తులతో పాటు,ఇతరప్రయోజనాలు వర్తింపజేయాలని సిఎం కోరారు. ప్రధాని మోడీకి తన పోటుగా వచ్చిన ఎంపీలను సిఎం చంద్రబాబు పరిచయం చేసారు.పోలవరం ప్రాజెక్ట్,అమరావతి నిర్మాణం వేగంగా జరిగేందుకు కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందివ్వాలని కోరారు. భోగాపురం ఎయిర్ పోర్టు ఉన్న లోక్‌సభ నియోజకవర్గ ఎంపీ అంటూ కలిశెట్టి అప్పలనాయుడిని ప్రధానికి సిఎం పరిచయం చేయగా అప్పలనాయుడు నాకు తెలుసు. అయన రోజూ సైకిల్‌పై పార్లమెంటుకు వస్తున్నారని ప్రధాని బదులిచ్చారు. ఈ సమావేశంలో సిఎంతో పాటు కేంద్రమంత్రులు రామ్మోహన్, శ్రీనివాసవర్మ, ఎంపీలు శ్రీకృష్ణదేవరాయలు, అప్పలనాయుడు ప్రధానిని కలిశారు.

# నీటి ఎద్దడి రానివ్వొద్దు

>> అధికారులు వివరించారు. రెండు మెగా ప్రాజెక్టుల అంచనా వ్యయం దాదాపు రూ. 2,500 కోట్లు కాగా, అందులో రూ. 1,290 కోట్ల అంచనా వ్యయంతో ప్రకాశం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో, 593 ఆవాసాలకు తాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించిన ప్రకాశం మెగా వాటర్ గ్రిడ్ పథకానికి సంబంధించి ఇంటేక్ వెల్ నిర్మాణం పనులు 40 శాతానికి పైగా పూర్తయ్యాయి.
119 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి ప్లాంట్ పనులు, సంపులు, గ్రౌండ్ లెవల్ బ్యాలెన్స్ రిజర్వాయర్ పనులు పురోగన్నాయి. ప్రకాశం వాటర్ గ్రిడ్ పథకం కింద ఇప్పటి వరకు 53 కిలోమీటర్ల మేర పైపు లైన్ల నిర్మాణం పూర్తి చేసినట్టు వివరించారు.రూ. 1,200 కోట్లతో చేపట్టిన పల్నాడు వాటర్ గ్రిడ్ పథకాన్ని 235 ఆవాసాలకు తాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించగా, ఇప్పటికే 152 కిలోమీటర్ల మేర పైపు లైన్ నెట్వర్క్ పూర్తయ్యింది. ఇన్ టేక్ వెల్స్, రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం పనులు కూడా పురోగతిలో ఉన్నట్టు తెలిపారు. ఇప్పటికే రూ. 95 కోట్లు విలువ చేసే పనులు పూర్తి చేసినట్టు తాగునీటి సరఫరా విభాగం అధికారులు వివరించారు.
అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ 'తాగు నీటి సమస్యతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులుపడుతున్న పల్నాడు, ప్రకాశం ప్రాంతాల ప్రజలకు ఈ ప్రాజెక్టులు జీవనాధారంగా మారనున్నాయి. ఈ రెండు ప్రాంతాల్లో జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు చాలా కీలకమైనవి. వీటి నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. నిర్ణీత గడువులోపు ఈ రెండు ప్రాజెక్టులను పూర్తి చేసి, లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఇంటికీ మంచి నీటి సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలి. గ్రామాల మధ్య పైపు లైన్ల నిర్మాణం, అటవీ అనుమతులు లాంటి సమస్యలు ఉంటే తక్షణం పరిష్కరించుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయండి. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా నిర్మాణ కార్యకలాపాలను సాధ్యమైనంత వేగంగా ముందుకు తీసుకువెళ్లాలి. భుజం శస్త్ర చికిత్స నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాత పనుల పురోగతిని పరిశీలించేందుకు క్షేత్ర స్థాయి పర్యటనలు చేపడతాను. స్వయంగా పనుల నాణ్యతను పరిశీలిస్తా. జల్ జీవన్ మిషన్ పనుల్లో అలసత్వానికి తావివ్వొద్దు. పల్నాడు, ప్రకాశం మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు పూర్తయితే ఈ రెండు ప్రాంతాల పరిధిలోని సుమారు 10 నియోజకవర్గాల పరిధిలో 16 లక్షల మందికి పైగా ప్రజలకు శాశ్వత తాగునీటి భద్రత ఏర్పడుతుంద"న్నారు.



బుధవారం మనిలాలో ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి పెన్నీవాంగ్‌తో భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్

# కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి భేటీ

**విజయవాడ, జూలై 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో సిఎం చంద్రబాబునాయుడు అయ్యారు.గోదావరి, కావేరి నదుల అనుసంధానంపై కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో సిఎం చంద్రబాబు చర్చించారు. సముద్రంలో వృథాగా పోయే నీటిని వాడుకోవడం ఉత్తమమని సిఎం సూచించారు. శ్రీశైలం నుంచి అనుసంధానిస్తే గ్రావిటీ ద్వారా కావేరికి నీరు చేరి ఖర్చు తగ్గుతుందన్నారు. అది కుదరకపోతే బనకచర్ల నుంచి ప్రాజెక్టు చేపట్టాలని కోరగా, అధికారులు సానుకూలత తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఈ అనుసంధాన భారం తగ్గుతుందని సిఎం వివరించారు. అలాగే పోలవరం ఎడమ కాలువను శ్రీకాకుళం వరకు పొడిగించాలని ఆయన కోరారు. అయితే మహానది వంశధారతో ఆ ప్రాంతానికి ప్రయోజనం ఉంటుందని అధికారులు చెప్పారు. ఈ నదుల అనుసంధానంపై మిగతా రాష్ట్రాలను ఒప్పించాలని సిఎం విజ్ఞప్తి చేశారు. దీనిపై రెండు మూడు వారాల్లోనే భాగస్వామ్య రాష్ట్రాల సిఎంలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేస్తామని మంత్రి పాటిల్ హామీఇచ్చారు. అన్ని రాష్ట్రాలు, భాగస్వామ్య పక్షాలతో ప్రత్యేక భేటీ ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు అన్నారు. జలశక్తి శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రాల ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలే ముఖ్యమని, సముద్రంలోకి నీరు వృథాగా పోయే కంటే ఉపయోగించుకుంటే మంచిదని సిఎం తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అన్ని రాష్ట్రాలతో భేటీ ప్రతిపాదనను కేంద్రమంత్రి సి.ఆర్.పాటిల్ అంగీకరించారు.

# కాంగ్రెస్, బిజెపి బాహాబాహీ

>> రాహుల్ గాంధీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించారు. పార్టీ భవనంలోకి దూసుకెళ్లడానికి ఎగబడ్డారు. పోలీసులు అడ్డుకున్నా లెక్క చేయలేదు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ శ్రేణులు కూడా పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చాయి. పార్టీ కార్యాలయం ముట్టడిని అడ్డుకోవడానికి ప్రయత్నించాయి. కాంగ్రెస్ నాయకులు ప్రతిఘటించడంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఇది కాస్తా పరస్పర తోపులాటకు దారితీసింది. ఇరు పార్టీల కార్యకర్తలు ఒకరినొకరు నెట్టుకుంటూ భౌతిక దాడులకు దిగారు. పార్టీ జెండాలను పట్టుకున్న కర్రలతో పరస్పరం కొట్టుకున్నారు.పరిస్థితి చేజారిపోతుండటంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న విజయవాడ నగర పోలీసులు తక్షణమే రంగంలోకి దిగారు. ఘర్షణ పడుతున్న ఇరు పార్టీల నాయకులను, కార్యకర్తలను విడదీసేందుకు పోలీసులు లాఠీలకు పనిచెప్పాల్సి వచ్చింది. గొడవ మరింత పెరగకుండా నిరసనకారులను బలవంతంగా చెదరగొట్టారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు. విజయవాడలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని నగర పోలీసు అధికారులు ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడ్డుకునేందుకు కాంగ్రెస్, బిజెపి కార్యాలయాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

>> ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన అంశాలను వీలైనంత వరకూ చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు.వివిధ ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన అన్ని అంశాలను పరిశీలించి ప్రభుత్వ స్థాయిలో వీలైనంత మేరకు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.
ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్,రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు పాల్గొనగా, రాష్ట్ర ఆహార పౌర సరఫరాలు,వినియోగ దారుల వ్యవహారాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ వర్చువల్‌గా పాల్గొన్నారు.ఇంకా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు శశి భూషణ్ కుమార్,యంటి.కృష్ణబాబు,ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,కార్యదర్శులు వాడ్రేవు వినయ్ చంద్,వీరపాండ్యన్ తదితర అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా ఉద్యోగ సంఘాల తరపున ఎపి ఎన్జిజిఓ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్, ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి.రామకృష్ణ,ఎపి రెవెన్యూ సర్వీసెస్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు,ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.సూర్యనారాయణ,ఎస్టియు ఎపి అధ్యక్షులు సాయి శ్రీనివాస్,ఎపి యుటిఎఫ్ ఎన్. వెంకటేశ్వర్లు,ఎపి పిఆర్టియు ఎం.కృష్ణయ్య,ఎపిటిఎఫ్ జి.హృదయరాజు తదితరులు పాల్గొన్నారు.

# చర్చలకు కేంద్ర మంత్రులే రావాలి

>> చెప్పారు. కేంద్ర మంత్రి జెపి నడ్డా మీతో మాట్లాడాలనుకుంటున్నారని చెప్పి ఆయన నివాసానికి రమ్మని ఆహ్వానించినట్లు తెలిపారు. కానీ ఈ ఆహ్వానాన్ని తాము స్పష్టంగా తిరస్కరించినట్లు సౌరవ్ దాస్ వెల్లడించారు. మేము ఎవరి ఇంటికి, ఆఫీస్‌కు వెళ్లేదే లేదని కేంద్ర మంత్రులు, ప్రభుత్వం మాతో చర్చలు జరపాలంటే ఇకపై జంతర్ మంతర్ వద్దకు రావాల్సిందేనని స్పష్టం చేశారు. ఇక్కడ జనతా దర్బార్ జరుగుతోందని ప్రజల ముందుకు వచ్చి చర్చలు జరపాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సౌరవ్ దాస్ తాము చదువుకున్న వ్యక్తులమేనని తాము పట్టుదలకు పోయే వ్యక్తులం కాదని పేర్కొన్నారు. కేంద్ర మంత్రులు చర్చల కోసం జంతర్ మంతర్ వద్దకు వస్తే తమ భద్రతపై ఏదైనా ఆందోళన ఉంటే జంతర్ మంతర్ సమీపంలోని ఏదైనా తటస్థవేదికగా సమావేశమయ్యేందుకు మేము సిద్ధమేనన్నారు. ఈ విషయంలో కేంద్రం సమాధానం కోసం వేచి చూస్తున్నామని వెల్లడించారు. అలాగే మా డిమాండ్లను ఆమోదించే ఉద్దేశం ప్రభుత్వానికి ఉండాలని అర్థం లేని చర్చల కోసం మమ్మల్ని పిలవడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. మా సమయం చాలా విలువైనది. వేలాది మంది ప్రజలు ఇప్పటికీ ఈ నిరసనలో పాల్గొంటున్నారు, వారిని సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత కూడా మాపై ఉందని తెలిపారు. .ప్రభుత్వం నిజంగా మాతో చర్చలు జరిపే ఉద్దేశంతో ఉందో లేదో ముందుగా స్పష్టం చేయాలని సౌరవ్ దాస్ డిమాండ్ చేశారు.

# నీతి ఆయోగ్ కొత్త సిఇఓ అనురాగ్ జైన్

>> ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. పరిపాలనా సేవలో విస్తృతమైన అనుభవం ఉన్న అనురాగ్ జైన్ ప్రస్తుతం మధ్యప్రదేశ్ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్నారు. జైన్ పదవీ విరమణ ఆగస్టు 31, 2025న జరగాల్సి ఉంది. అయితే ఆయన అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం ఆయనకు ఒక సంవత్సరం పొడిగింపును మంజూరు చేసింది. ఈ పొడిగింపుతో ఆయన పదవీకాలం ఆగస్టు 31, 2026 వరకు కొనసాగుతుంది. నీతి ఆయోగ్ సిఇఓగా ఆయన నియామకాన్ని దేశ విధాన రూపకల్పన ప్రక్రియలో ఒక ముఖ్యమైన పరిపాలనా మార్పుగా పరిగణిస్తున్నారు.

# ఇదేం పాలన!

>> అసమర్థుడని రాహుల్ గాంధీ ఆరోపించారు. మన అతిపెద్ద ఆస్తి అయిన భారతదేశ విద్యా వ్యవస్థను విద్యాశాఖ మంత్రి నాశనం చేస్తున్నారని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇది న్యాయమైన డిమాండ్. ప్రధాన్ ఒక అవినీతిపరుడు, అసమర్థుడు. ఈ గందరగోళం మొత్తానికి ప్రతీక. ఆయనను తప్పక తొలగించాలని అన్నారు. మరోవైపు గత 10 ఏళ్లలో కనీసం 152 పేపర్ లీక్‌లు జరిగాయని, వాటిపై ఎటువంటి జవాబుదారీతనం లేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ లీక్‌లు కోట్లాది మంది విద్యార్థులపై ప్రభావం చూపాయి. గత పదేళ్లలో పేపర్ లీక్ కేసుల్లో ఎవరికీ శిక్ష పడలేదు. విద్యార్థులు దీనిని ప్రశ్నిస్తున్నారు అని అన్నారు. అయితే పేదలు, మధ్యతరగతి ప్రజలకు విద్యా వ్యవస్థ అందుబాటులో లేకుండా పోయిందని రాహుల్ అన్నారు. నీట్ కోచింగ్ కోసం దేశవ్యాప్తంగా అభ్యర్థులు ఏటా రూ. 1.32 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. దేశ వార్షిక విద్యా బడ్జెట్ అయిన రూ. 1.4 లక్షల కోట్లతో ఇది దాదాపు సమానమని గుర్తు చేశారు.

## వారం - వర్జ్యం

23-07-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, పుష్యమి కార్తె
నవమి ఉ.7.04, విశాఖ రా.1.43
వర్జ్యం : లేదు
దు.ఉ.10.04-ఉ.10.56,
2) మ.3.15-సా.4.07
శుభసమయం : ఉ.8.00-9.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** ఇంటాబయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృషభం:** ఉన్నతాధికారులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తలు పాటించడం వలన లాభపడతారు. వాహన సౌలభ్యం కలదు.

**మిథునం:** పంతాలు వివాదాలు అధికమవుతాయి. ఓర్పు కలిగి ఉండటం చెప్పదగిన సూచన. బంధువుల కలయిక.

**కర్కాటకం:** రెండు మూడు విధాలుగా ధనలాభం పొందుతారు. ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**సింహం:** తప్పుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అన్నారు. పెండింగ్ లోని కోర్టు వ్యవహారాలు చికాకు కలిగిస్తాయి.

**కన్య :** బంధువులకు సంబంధించిన వ్యవహారాలు పర్యవేక్షించవలసి వస్తుంది. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

**తుల:** మీరు ఏర్పరచుకున్న సౌకర్యాలను కలుషితం చేసే యత్నాలు జరుగుతాయి. జాగ్రత వహించండి. ఆరోగ్యం జాగ్రత్త.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి తో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి. వ్యాపారానుకూలత బాగుంటుంది.

**ధనుస్సు:** ఎంత ప్రయత్నించినా పనులు అనుకున్న విధంగా పూర్తికావు. ఆర్థిక సర్దుబాటులు ఎంతో నేర్పుగా చేస్తారు.

**మకరం:** నూతన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆస్తి వివాదాలు చికాకుకలిగిస్తాయి.

**కుంభం:** అనుకోకుండా కొన్ని అవకాశాలు లభిస్తాయి. అనాథ బాలలకు డబ్బు రూపేణా మీ వంతు సహాయాన్ని అందిస్తారు.

**మీనం:** అధిక శ్రమను పంచుకొనడానికి నమ్మకస్తులైన వారిని ఎన్నుకొని బాధ్యతలను అప్పగిస్తారు. శుభవార్తలు అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అమరావతి రైల్వే లైన్:
# భూములిచ్చే రైతులకు రాజధాని సమీపంలో ప్లాట్లు
## - మంత్రి నారాయణ

**విజయవాడ, జులై22, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రైల్వేలైన్‌కు భూములిచ్చే రైతులకు రాజధాని సమీపంలో ప్లాట్లు కేటాయిస్తామని మంత్రి నారాయణ అన్నారు. రైల్వే లైన్, అవుటర్ రింగ్ రోడ్, కొండవీటి వాగు విస్తరణకు భూములు సమీకరించేందుకు గుంటూరు జిల్లా తాడికొండలో గ్రామసభ నిర్వహించారు. 3 ప్రాజెక్టులకు కలిపి తాడికొండ గ్రామ పరిధిలో 4,000 ఎకరాలకుపైగా సమీకరించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనిపై రైతుల అభిప్రాయాలు, అభ్యంతరాలను మంత్రి నారాయణ తెలుసుకున్నారు. రాజధాని అమరావతి విషయంలో జగన్ చేస్తున్న వ్యాఖ్యలపై రైతులు సందేహాలు లేవనెత్తారు. భూసమీకరణతో పాటు భూసేకరణకు కూడా అవకాశం కల్పిస్తే తమ ఇష్టం వచ్చిన విధానాన్ని ఎంచుకుంటామని కొందరు రైతులు తెలిపారు. ఇద్దరు రైతులు గ్రామసభలోనే భూసమీకరణకు తమ అంగీకారాన్ని తెలియజేస్తూ పత్రాలు అందజేశారు. అమరావతి రైల్వేలైన్‌కు భూములిచ్చే రైతులకు రాజధాని సమీపంలో ప్లాట్లు కేటాయిస్తామని మంత్రి నారాయణ అన్నారు. రైతుల అభ్యంతరాలన్నింటినీ నోట్ చేసుకున్నామని మంత్రి నారాయణ ఈ సభలో స్పష్టం చేశారు.

# అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు కేసు తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

**విజయవాడ, జులై22, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో ప్రతిపాదిత సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. ఈ రహదారి నిర్మాణంపై గతంలో విధించిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరుతూ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ పూర్తయింది. ఇరుపక్షాల వాదనలను విన్న ధర్మాసనం, తుది తీర్పు వెలువడే వరకు వివాదాస్పద భూమి విషయంలో యథాతథ స్థితిని కొనసాగించాలని ఆదేశించింది.ఈ పిటిషన్‌పై జస్టిస్ రవీంద్రనాథ్ తిలకరి, జస్టిస్ చింతలపూడి పురుషోత్తం కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలువినిపిస్తూ.. కోర్టు విధించిన మధ్యంతర ఉత్తర్వుల వల్ల కీలకమైన రహదారి నిర్మాణపనులు నిలిచిపోయాయని, దీనివల్ల ప్రాజెక్టు ఆలస్యమవుతోందని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్టే ఉత్తర్వులను తొలగించాలని ఆయన కోరారు.

# దేశ వ్యతిరేక శక్తులకు మద్దతు ఇస్తున్న కాంగ్రెస్
## బిజెపి రాష్ట్ర చీఫ్ మాధవ్

**విజయవాడ, జులై 22, ప్రభాతవార్తప్రతినిధి:** నీట్ పరీక్ష అంశంపై ప్రారంభమైన ఢిల్లీ నిరసనలు దేశ సార్వభౌమత్వాన్ని ప్రశ్నించే స్థాయికి చేరుకున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ఆరోపించారు. దేశ వ్యతిరేక శక్తులకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇస్తోందని విమర్శించారు. విజయవాడలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఢిల్లీలో సోనమ్ వాంగ్చుక్ చేపట్టిన నిరసనల్లో అర్బన్ నక్సల్స్, దేశ విద్రోహ శక్తులు చొరబడ్డాయని మాధవ్ ఆరోపించారు. ఆర్టికల్-370 రద్దును వ్యతిరేకించడం, పార్లమెంట్ దాడి కేసు నిందితుడు అఫ్జల్ గురు ఉరితీతను ప్రశ్నించడం, దేశాన్ని ముక్కలు చేస్తామంటూ నినాదాలు చేసే శక్తులకు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు అండగా నిలవడం అత్యంత ప్రమాదకరమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నివాసంపై దాడి యత్నం దేశంపైనే జరిగిన దాడిగా భావిస్తున్నామని మాధవ్ పేర్కొన్నారు. దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యాలయాల ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చిందన్నారు. విజయవాడలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ కార్యకర్తలపై కాంగ్రెస్ శ్రేణులు గుడ్లతో, కర్రలతో దాడి చేయడం వారి హింసాత్మక రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.మన్మోహన్‌సింగ్ ప్రభుత్వ హయాంలో 150కు పైగా పేపర్ లీకులు జరిగిన విషయాన్ని కాంగ్రెస్ మరచిపోయిందని విమర్శించారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటన వెలుగులోకి రాగానే బాధ్యులపై మోదీ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని అరెస్టులు చేసిందన్నారు.

# 3 వేల మందికి శాశ్వత ఇళ్ల పట్టాలు

>> శాశ్వత ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

**భారీ మెజారిటీతోనే భారీ అభివృద్ధి**

ఈ ఎన్నికల్లో ప్రజలు తనకు 91 వేల ఓట్ల భారీ మెజారిటీ కట్టబెట్టారని, ఆ విజయమే తనకు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేసేందుకు కొండంత బలాన్ని ఇస్తోందని లోకేష్ అన్నారు. "మీరిచ్చిన ఈ అఖండ విజయం వల్లే నేను కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి నిధులు తీసుకురాగలుగుతున్నా. మంగళగిరి ప్రజలే నా కుటుంబం. ఇక్కడ నాకు సొంత అక్కాచెల్లెళ్లు లేకపోయినా, మీ అందరినీ చూస్తుంటే నా సొంతవారిని చూసినట్లే ఉంటుంది"అని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు.

**మోడల్ నియోజకవర్గమే లక్ష్యం**

మంగళగిరిని దేశంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు లోకేష్ తెలిపారు. నియోజకవర్గంలోని భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం రూ.1800 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కేంద్రం నుంచి ఛాలెంజ్ ఫండ్, రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ నిధులతో ఈ పనులు ప్రారంభిస్తున్నామని చెప్పారు. దీంతో పాటు వంద పడకల ఆసుపత్రి నిర్మాణం, పార్కులు, కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధి, మూసేసిన అన్నా క్యాంటీన్ల పునఃప్రారంభం, పైప్‌లైన్ గ్యాస్ వంటి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. నిడమర్రు స్కూలులో సీటు కోసం ఒక తల్లి తనతో వాదించడం ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన నాణ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.

**మలివిడతలో 2,634మందికి పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేష్..**

'మన ఇల్లు - మన లోకేష్' కార్యక్రమంలో భాగంగా వరుసగా రెండోరోజు కూడా మంత్రి లోకేష్ 6 గంటలపాటు నిలబడి పట్టాలు పంపిణీ చేశారు. రెండో రోజున ఉదయం 9.30గంటలనుంచి మధ్యాహ్నం 3.30గంటలవరకు 6గంటలపాటు సికె కన్వెన్షన్ వేదికపైనుంచి లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. తొలిరోజున 1331మందికి, రెండోరోజున 1303మందికి మొత్తంగా 2,634 మందికి నూతన పట్టాలు అందజేసారు.మలివిడతలో మంత్రి లోకేష్ అందజేసిన పట్టాల మార్కెట్ విలువ సుమారు రూ.1000 కోట్లుగా ఉంది. రెండోరోజు కూడా ఓపికగా నిలబడి పట్టాలు అందించిన లోకేష్... పలువురు దివ్యాంగ లబ్ధిదారులకు వేదిక కిందకు దిగి వెళ్లి పట్టాలను అందించారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి లబ్ధిదారు, వారి కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగారు. తొలివిడత గత ఏడాది ఏప్రిల్ నెలలో 3,003 మందికి పట్టాలు అందజేశారు. 2029లోగా నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భూముల్లో దీర్ఘకాలంగా నివాసముంటున్న ప్రతి లబ్ధిదారుడికి పట్టాలు అందజేస్తానని గత ఎన్నికల సమయంలో యువనేత లోకేష్ హామీ ఇచ్చారు. ఇరిగేషన్, రెవిన్యూ, అటవీ, దేవాదాయ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, రైల్వే తదితర శాఖలకు చెందిన భూముల్లో పేదలు దాదాపు మూడు దశాబ్దాలకు పైబడి ఇళ్లు నిర్మించుకొని జీవిస్తున్నారు. నాడు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు వివిధ శాఖలకు చెందిన రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ పలుమార్లు సంప్రదింపులు జరిపి, శాఖలవారీగా స్థలాల సమస్యను పరిష్కరించారు. కేంద్రప్రభుత్వంతో ముడిపడివున్న మరికొన్ని భూముల సమస్యను పరిష్కరించాల్సి ఉంది. వాటిపై కూడా కేంద్ర పెద్దలతో మంత్రి లోకేష్ సంప్రదింపులు జరుపుతున్నారు.

## పలువురు డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు, పోస్టింగ్స్

**విజయవాడ, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో పలువురు డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు, పోస్టింగ్స్‌లు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను అనుసరించి అనకాపల్లి జిల్లా అడ్డరోడ్డు ఆర్డీఓగా కె.వి.రామలక్ష్మి, ధర్మవరం ఆర్డీవోగా రామభూపాల్ రెడ్డి, అమలాపురం ఆర్డీవోగా డి.ధర్మరాజు, పీలేరు ఆర్డీవోగా కె.విజయలక్ష్మి, మడకశిర ఆర్డీవోగా నాగప్రసన్న లక్ష్మి, అనంతపురం ఆర్డీఓగా ప్రేమ్‌నాథ్ కుమార్ నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తక్షణమే సంబంధిత స్థానాల్లో విధుల్లో చేరాలని సిఎస్ సాయిప్రసాద్ సూచించారు.

## విదేశాల్లో ఉద్యోగాల పేరుతో భారీ మోసం


### ఫ్లయింగ్ బోర్డర్స్ కన్సల్టెన్సీ నిర్వాహకులు సౌజన్య, శ్రీనివాస్ దంపతుల అరెస్ట్

**విజయవాడ, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ పలువురు నిరుద్యోగులను నమ్మించి మోహం చాటేసిన ఫ్లయింగ్ బోర్డర్స్ కన్సల్టెన్సీ నిర్వాహకులు సౌజన్య, శ్రీనివాస్ దంపతులు విజయవాడ పోలీసులకు పట్టుబడ్డారు. దాదాపు 750 మంది నిరుద్యోగుల నుంచి రూ.11.46 కోట్లు వసూలు చేసినట్లు దంపతులపై ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్‌లో నిందిత దంపతులను విజయవాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఐరోపా దేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులకు సౌజన్య, శ్రీనివాస్ దంపతులు వలవేసారు. డబ్బులు తీసుకుని ఉద్యోగాలు చూపించకుండా మోసం చేసి అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. వారిపై బాధితుల ఫిర్యాదు మేరకు మాచవరం, సైబర్ క్రైమ్, సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. కొంతకాలంగా పరారీలో ఉన్న సౌజన్య, శ్రీనివాస్ దంపతులు ఎట్టకేలకు అత్యంత చాచక్యంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన సొమ్మును స్థిరాస్తి వ్యాపారంలో పెట్టుబడి పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. కంకిపాడు ప్రాంతంలో దంపతుల పేర్లతో పలు స్థలాల కొనుగోలు చేసారు. స్థలాల లావాదేవీల విలువ సుమారు రూ.1.42 కోట్లుగా గుర్తించిన పోలీసులు. మరిన్ని ఆస్తుల వివరాల కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పోలీసుల ఆరా తీస్తున్నారు. సంస్థ కార్యాలయంలో సోదాలు చేసారు. ల్యాప్‌టాప్‌లు, ఇతర పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. ఫ్లయింగ్ బోర్డర్స్ కన్సల్టెన్సీలో దంపతులిద్దరూ నిర్వాహకులుగా ఉన్నట్లు ఆధారాలు లభించాయి. నిందితుల ఆర్థిక లావాదేవీలు, విదేశీ ఉద్యోగాల నెట్‌వర్క్‌పై పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.

# భూ రికార్డుల శాశ్వత భద్రతకు బ్లాక్‌చెయిన్

- నేడు సిఎం చంద్రబాబు చేతుల మీదుగా 'మీ భూమి- బ్లాక్‌చెయిన్' పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం
- 7 జిల్లాల పరిధిలోని 7 మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ అమలు
- భూ రికార్డులకు 'సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్'గా 'మీ భూమి-బ్లాక్ చెయిన్' ప్రాజెక్ట్
- భూ మోసాలకు చెక్.. వేగవంతమైన, పారదర్శక సేవలే లక్ష్యం

**విజయవాడ, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** భూ రికార్డుల నిర్వహణలో సాంకేతిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల్లో విడివిడిగా ఉన్న భూ సమాచారాన్ని ఒకే వేదికపైకి తీసుకువస్తూ, రాష్ట్రంలోని భూ రికార్డులకు సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్‌గా నిలిచే ఖీమీభూమి-బ్లాక్ చెయిన్ఖీ వ్యవస్థను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయంలో ఈ కార్యక్రమం జరగనుంది. కర్నూలు, చిత్తూరు, బాపట్ల, కృష్ణా, తూర్పు గోదావరి, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల కలెక్టర్లు వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రస్తుతం వెబ్‌ల్యాండ్ ద్వారా భూ రికార్డులు డిజిటలైజ్ అయినప్పటికీ, రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల్లో సమాచారం వేర్వేరుగా ఉండటం వల్ల డేటా వ్యత్యాసాలు, రికార్డుల్లో మార్పులను గుర్తించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా మీ భూమి-బ్లాక్ చెయిన్ వ్యవస్థను రూపొందించారు. వి.ది ఆంధ్రప్రదేశ్, వి.ది బెంగళూరులోని




సెంటరాఫ్ ఎక్స్ లైన్స్ ఇన్ బ్లాక్ చెయిన్ టెక్నాలజీ సంస్థలు సంయుక్తంగా హైపర్ లెడ్జర్ ఫ్యాబ్రిక్ టెక్నాలజీతో ఈ వ్యవస్థను అభివృద్ధి చేశాయి. ఈ వ్యవస్థలో ప్రతి భూ పార్సెల్‌కు ప్రత్యేక బ్లాక్‌చెయిన్ గుర్తింపు కల్పిస్తారు. ప్రతి లావాదేవీ టాంపర్‌ప్రూఫ్, సెక్యూర్టీతో జరగనుంది. భూ రికార్డుల్లో ఎలాంటి మార్పు చేయాలన్నా ప్రభుత్వం నిర్దేశించిన ఆన్‌లైన్ సేవల ద్వారానే ఇకపై సాధ్యమవుతుంది. ఒక భూ పార్సెల్‌కు సంబంధించిన అన్ని రకాల లావాదేవీలు, వాటి ప్రతి వెర్షన్‌తో సహా శాశ్వతంగా నమోదయ్యేలా వ్యవస్థను తీర్చిదిద్దారు. ఇక ప్రతి లావాదేవీని ఏ అధికారి, ఎప్పుడు నిర్వహించారనే వివరాలు కూడా శాశ్వతంగా రికార్డుల్లో ఉంటాయి. రికార్డుల్లో ఏమైనా వ్యత్యాసం ఉంటే లావాదేవీ వెంటనే ఆగిపోయేలా వ్యవస్థను రూపొందించారు. రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలను ఒకే వేదికపైకి తీసుకువస్తున్న ఈ వ్యవస్థలో ప్రస్తుతం ఆటో మ్యూటేషన్, సబ్‌డివిజన్, ఎక్స్‌టెంట్ కరెక్షన్ సహా ఎనిమిది పౌర సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. వ్యవసాయం, మత్స్యశాఖ, గనులు, పరిశ్రమలు, విద్యుత్ శాఖ, సీఆర్‌డీఏ, ఆర్థిక సంస్థలు వంటి విభాగాలు కూడా అవసరమైన మేరకు ఈ సమాచారాన్ని వినియోగించుకునే అవకాశాన్ని కల్పించారు. మొదటి దశలో కర్నూలు, చిత్తూరు, బాపట్ల, కృష్ణా, తూర్పు గోదావరి, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల పరిధిలోని అస్పరి, పెనుమూరు, రేపల్లె, గన్నవరం, కడియం, గుమ్మలక్ష్మీ ‌ మ్రపురం, కొత్తవలస మండలాల్లో ఈ పైలట్ ప్రాజెక్టుగా అమలు కానుంది. ఈ పైలట్ ప్రాజెక్టులో 89 రీసర్వే గ్రామాలు, 1,37,763 ల్యాండ్ పార్సెల్ మ్యాప్‌లు కవర్



## తగ్గిన బొప్పాయి ధరలు... భగ్గుమన్న రైతులు

- కోతకు వెళ్లే లారీలను ఆపి రోడ్డుపై గడ్డి కాలుస్తూ నిరసన

**రైల్వేకోడూరు రూరల్, జులై 22 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలంలో బుధవారం బొప్పాయి ధరలు తగ్గడంతో ఒకసారిగా బొప్పాయి రైతులు రోడ్లు పైకి వచ్చి వరిగడ్డి కాలుస్తూ నిరసనను వ్యక్తం చేశారు. బుధవారం తెల్లవారుజామునే కోతకు వెళ్లే లారీలను ఆపి వరిగడ్డి తెచ్చి ప్రధాన రహదారిపై వేసి బొప్పాయి రైతులు ధరలను తగ్గిస్తే ఇదే నిరసనను కొనసాగిస్తామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలంగా బొప్పాయి ద్వారా కిలోకు రూ.18 లుండగా ఒక్కసారిగా దళారుల చేతుల్లో 14కు తగ్గిపోవడంతో ఉక్కిరిబిక్కిరి అయిన బొప్పాయి రైతులు పూర్తిగా పలుచోట్ల నిరసనలను వ్యక్తం చేశారు. అదేవిధంగా ధరలు తగ్గింపును వ్యతిరేకిస్తూ ప్యాకింగ్ కేంద్రాల వద్ద ఆందోళన ఉద్రిక్తం చేస్తామని రైతులు పేర్కొన్నారు. బొప్పాయి రైతులు తమ పొలాల్లో ఉన్న బొప్పాయి కోత (కట్టింగ్) చేపట్టవద్దని నిర్ణయించడంతో పలు గ్రామీణ ప్రాంతాల్లో బొప్పాయి లోడింగ్ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో లోడు చేయవలసిన లారీలు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ఒకసారిగా కోడూరు పట్టణంలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. సమాచారం తెలుసుకున్న రైల్వే కోడూరు సిఐ చంద్రశేఖర్, ఎస్ఐలు లక్ష్మీ ప్రసాద్ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి సంబంధిత వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో వేగవంతంగా తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ రైల్వేకోడూరు మండలంలో రైతులతో చర్చలు జరిపి, ఆందోళన విరమింపజేశారు.

# వైమానిక ప్రస్థానంలో సరికొత్త శకం!

- అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధమైన భోగాపురం ఎయిర్‌పోర్ట్



**విజయనగరం, జులై 22 ప్రభాతవార్త:** భారతీయ విమానయాన రంగంలో మరో అద్భుతమైన చరిత్రను ఆవిష్కరించేందుకు రంగం సిద్ధమైంది. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుస్తూ, భోగాపురం వద్ద అత్యాధునిక హంగులతో రూపుదిద్దుకున్న ఖిఅల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంఖి ఆగస్టు 1న జాతికి అంకితం కానుంది. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారు. ఈ విమానాశ్రయం కేవలం ఒక రవాణా కేంద్రం మాత్రమే కాదు ఇది ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థిక వృద్ధికి, పారిశ్రామికాభివృద్ధికి, ఉపాధి అవకాశాల సృష్టికి ఒక తిరుగులేని వారధిగా నిలవనుంది.

**అత్యుత్తమ మౌలిక వసతులు-ప్రత్యేకతలు:** ప్రముఖ విమానాశ్రయ సంస్థ జీఎంఆర్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకుంది. భారీ విమానాలు సైతం సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా 3,800 మీటర్ల పొడవు గల ఖికోడ్ 4ఈఖి రన్‌వేను ఏర్పాటు చేశారు. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణీకులకు సేవలందించే సామర్థ్యంతో ప్రారంభమవుతుండగా, భవిష్యత్తులో దశలవారీగా దీనిని 4 కోట్ల మందికి పైగా విస్తరించేలా ప్రణాళిక రూపొందించారు. ప్రత్యేక కార్గో సదుపాయాలు ఉండటం వల్ల స్థానిక ఎగుమతులకు ఎంతో ఊతం లభిస్తుంది.

**చట్టబద్ధమైన అనుమతులు పూర్తి:** ప్రారంభోత్సవం అనంతరమే కాకుండా, తక్షణమే వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా ఈ విమానాశ్రయం అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులను సాధించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి ఏరోడ్రోమ్ లైసెన్స్, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ ఆమోదాలు, ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్, కస్టమ్స్ నోటిఫికేషన్‌లు, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నుండి క్లియరెన్స్‌లు జారీ అయ్యాయి.

**ప్రాంతీయ అనుసంధానం ఆర్థిక విప్లవం:** భోగాపురం విమానాశ్రయం విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతో బాటు దక్షిణ ఒడిశా మరియు ఛత్తీస్‌గఢ్‌లోని సరిహద్దు జిల్లాల ప్రజలకు ప్రధాన విమానయాన మార్గంగా మారుతుంది.

**రహదారుల అనుసంధానం:** ప్రయాణీకులు సులభంగా విమానాశ్రయానికి చేరుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖపట్నం నుంచి ఇప్పటికే 7 అప్రోచ్ రోడ్లతో కూడిన అధునాతన హైవే కనెక్టివిటీని అందుబాటులోకి తెచ్చాయి. ఇతర జిల్లాలనుంచి కూడా అనుసంధానానికి ప్రణాళికలను రూపొందించారు.

ఇన్నాళ్ళూ వెనుకబడ్డ జిల్లాగా ముద్ర పడ్డ విజయనగరం జిల్లా ఆ ముద్రను తుడిచేసుకుని, రాష్ట్రానికి వెన్నుముక జిల్లాగా మారేందుకు భోగాపురం విమానాశ్రయం సరికొత్త బాటను వేస్తుందనడంలో సందేహం లేదు.



విద్యార్థులతో మాట్లాడుతున్న అమెరికన్ బృందం

## శాంతిపురంలో అటల్ ల్యాబ్‌ను సందర్శించిన అమెరికన్ విద్యార్థులు

**శాంతిపురం(చిత్తూరు), జులై 22 ప్రభాతవార్త:** స్థానిక శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో ఉన్న అటల్ ల్యాబ్‌ను అమెరికాలోని లిహై యూనివర్సిటీ విద్యార్థులు సందర్శించారు. ఈసందర్భంగా వారు అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థుల సృజనాత్మకత, ఆవిష్కరణ నైపుణ్యాలు పరిశీలించారు. ఇక్కడ అమలవుతున్న అభ్యసన విధానాలు, ల్యాబ్‌లో జరుగుతున్న కార్యకలాపాల గురించి తెలుసుకుని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆజాద్ హుసేన్, సైన్స్ ఉపాధ్యాయుడు నారాయణరెడ్డి, అక్షత, సంపత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గన్నవరం విమానాశ్రయంలో ప్రయాణికుడి బ్యాగులో బుల్లెట్

**గన్నవరం(కృష్ణా), జులై 22 ప్రభాతవార్త:** న్యూఢిల్లీ వెళ్ళేందుకు గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ప్రయాణికుడి బ్యాగులో డబుల్ బా ‌్యరెల్ గన్ బుల్లెట్ కనిపించటంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయి ప్రయాణికుడిని అదుపులోకి తీసుకుని గన్నవరం పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం న్యూఢిల్లీ వెళ్ళేందుకు నలుగురు ప్రయాణికులు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయ భద్రతా సిబ్బంది ప్రయాణికుల లగేజీని స్కానర్‌లో తనిఖీ చేయగా వీరిలో ఓ ప్రయాణికుడి బ్యాగులో బుల్లెట్ కనిపించింది. దీంతో భద్రతా సిబ్బంది ప్రయాణికుడిని అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ నిమిత్తం గన్నవరం పోలీసులకు అప్పగించారు. గన్నవరం సిఐ శివప్రసాద్ ప్రయాణికుడిని విచారించి అతని వివరాలు రాబట్టారు. బుల్లెట్‌తో వచ్చిన ప్రయాణికుడు ఉత్తరప్రదేశ్‌లోని వారణాసికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఆనందకుమార్‌గా నిర్ధారించారు.

ఆనందకుమార్ సోదరుడు అశీష్ యాదవ్‌కు, అమరావతిలోని విట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్వ్యూ నిమిత్తం వీరు అమరావతి వచ్చారు. అశీష్‌కు గురువారం ఉత్తరప్రదేశ్‌లో మరో ఇంటర్వ్యూకు హాజరుకావాల్సి ఉండగా వెళ్ళేందుకు వీరు విమానాశ్రయానికి వచ్చినట్లు తెలిపారు. కాగా ఆనందకుమార్ పెదనాన్న నందూజీసింగ్ యాదవ్ మిలటరీలో పనిచేసి రిటైర్ అయిన అనంతరం ఎస్‌బిఐలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. పెదనాన్న వద్ద బ్యాగు తీసుకురాగా అందులో బుల్లెట్ ఉందని, బ్యాగ్‌ను పూర్తిగా పరిశీలించకుండా దుస్తులు పెట్టుకుని రావటంతో ఇలా జరిగిందని ఆనంద్‌కుమార్ పోలీసులకు వివరించారు. పూర్తిస్థాయి విచారణం అనంతరం వాస్తవాలు వెల్లడిస్తామని సిఐ శివప్రసాద్ మీడియాకి తెలిపారు.

# దానయ్య కుటుంబానికి అండగా ప్రభుత్వం

- ఆర్థిక సాయమందించిన మంత్రి పార్థసారథి, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

**పలాస (శ్రీకాకుళం జిల్లా), జులై 22 ప్రభాతవార్త:** ఇటీవల రహదారి ప్రమాదంలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన దుబ్బ దానయ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం, కూటమి నాయకులు అన్నివిధాలా అండగా ఉంటారని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష స్పష్టం చేశారు. ఈ నెల 10వ తేదీన జరిగిన మోటారు బైక్ ప్రమాదంలో దుబ్బ దానయ్య మృతి చెందిన నేపథ్యంలో బుధవారం పలాసలోని మృతుడి నివాసానికి వెళ్లిన మంత్రి, ఇచ్ఛాపురం, పలాస శాసన సభ్యులు బాధితులను స్వయంగా పరామర్శించి తీవ్ర సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారిలో ధైర్యం నింపారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే పార్టీ స్పందించి ఆర్థిక పరిహారాన్ని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఆర్థిక సాయానికి అదనంగా, బాధిత కుటుంబాన్ని వ్యక్తిగతంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో తమ తండ్రి, మాజీ పార్లమెంట్ సభ్యులైన కొలుసు పెదరెడ్డయ్య యాదవ్ ఛారిటబుల్ ట్రస్ట్ నుండి రూ.2 లక్షలు, యాదవ సంఘం నుండి రూ.3 లక్షలు ఈ 5 లక్షలు పార్టీ తరపున ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే గౌతు శిరీష చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.

అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి విలేకరులతో మాట్లాడుతూ 'నేను కూడా ఒక గొర్రెల కాపరి కుటుంబం నుంచే వచ్చి, భగవంతుని, సమాజపు ఆశీస్సులతో ఈ స్థాయికి చేరుకున్నట్లు చెప్పారు. సోదరి గౌతు శిరీష వ్యక్తపరిచిన ఆవేదనను, బాధను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. ఒక సెంట్ భూమి కూడా లేకుండా, కూలీతో బతుకుతున్న ఒక నిరుపేద కుటుంబంలో ప్రమాదం వల్ల జరిగిన నష్టం పూడ్చలేనిదన్నారు. ఇక్కడికి వచ్చి, నిరుపేద కుటుంబం గురించి కనీస ప్రస్తావన చేయకుండా, ప్రమాదం చేసి మరణానికి కారణమైన 18 సంవత్సరాలు నిండిన మేజర్ యువకుడి గురించి మాట్లాడారంటే, ఆ పార్టీ



డిఎన్‌ఏ ఎటువంటిదో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి అని ఘాటుగా విమర్శించారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని, కానీ ఒక తండ్రిగా తన కొడుకుని తప్పించేందుకు వేరే వ్యక్తిని తెచ్చి నిలబెట్టడం చట్టానికి ఆమోదయోగ్యమా అని మంత్రి ప్రశ్నించారు. అటువంటి వ్యక్తులు రేపు అధికార స్థానాల్లోకి వస్తే పరిస్థితులు ఎంత ఘోరంగా ఉంటాయో ప్రజలు ఆలోచించాలని కోరారు. 'సెంట్ భూమి లేని గొర్రెల కాపరి కుటుంబానికి తప్పు జరిగింది, ఆదుకోవాలి' అని కనీసం ఒక్క మాటైనా అనకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ సహాయ చర్యలను వివరిస్తూ 'ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ కుటుంబాన్ని వదిలేయదని, వారికి ఇల్లు, భూమి లేకపోవడంతో, ఎమ్మెల్యే శిరీష స్థలం కేటాయించగానే గృహ నిర్మాణ శాఖ ద్వారా వెంటనే పక్కా ఇల్లు నిర్మిస్తామన్నారు. పిల్లల చదువుల పూర్తి బాధ్యతను మేమందరం చూసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బలహీన వర్గాల సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

అనంతరం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ దానయ్య చనిపోయింది ఒక కటిక నిరుపేద అని తెలిసి ప్రతి ఒక్కరూ సాయం చేసేందుకు ముందుకు వస్తున్నట్లు చెప్పారు. ఒక ప్రాణం తీసి, రోడ్డుపై అనాథ శవంలా పడేసి వెళ్లిపోయారన్నారు. ఇద్దరు కొడుకులను పోగొట్టుకున్న ముసలి తల్లి, భర్తను కోల్పోయి అనాథగా మారిన భార్య, తండ్రి పేరే తెలియని చిన్న పిల్లల బాధలు వారికి కనిపించడం లేదా? సరిగా ప్రింటింగ్ కూడా రాని కొన్ని పేపర్లు, యూట్యూబ్ ఛానళ్ల నిజాన్ని కప్పిపుచ్చి తప్పుడు ప్రచారాలు చేస్తున్నట్లు చెప్పారు. ఒక యూట్యూబ్ ఛానళ్లలో కూడా విలువలు లేకుండా కథనాలు రాయడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ, జన సైనికులు, యాదవ సంఘాలు స్వచ్ఛందంగా వచ్చి ఈ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్నాయని, స్వయంగా వచ్చి తన సొంత నిధుల నుంచి బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించిన మంత్రి పార్థసారథికి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో ఇచ్ఛాపురం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, ప్రజాప్రతినిధులు, వివిధ బీసీ, యాదవ సంఘాల ప్రతినిధులు, కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

**AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)**

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం IV (నిబంధన 8(1) చూడండి) స్వాధీనతా ప్రకటన**

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" ఏప్రిల్ 01, 2024 నుండి "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు, క్రింద ఇవ్వబడిన పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలి.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తనఖాదారు/హామీదారు పేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 23660001217804, సామంతపూడి శ్రీనివాసరావు (రుణగ్రహీత) సామంతపూడి రమాదేవి (సహ-రుణగ్రహీత) | 23-డిసెంబర్-25 రూ.5,60,734/-, అయిదు లక్షల అరవై వేల ఏడు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే 22-డిసెంబర్-25 నాటికి | 18-జూలై-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు ఆర్.డి. దర్శి సబ్-డివిజన్, ముండ్లమూరు మండలం, ముండ్లమూరు గ్రామ పంచాయతీ పరిధిలోని వేంపాడు గ్రామం, సర్వే నంబర్ 190 ప్రస్తుత వేంపాడు గ్రామం అసెస్‌మెంట్ నంబర్ 639-ఇంటి నంబర్ 1.30. ఇందులో 0-02½ సెంట్లు లేదా 121 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు దానిపై నిర్మించిన 360 చదరపు అడుగుల విస్తీర్ణం గల RCC భవనం అన్ని అమరికలు మరియు సౌలభ్యపు హక్కులతో సహా. దీని సరిహద్దులు: తూర్పున - బోడపాటి హనుమంతరావు గారి ఇల్లు; పడమరన - సిమెంట్ రోడ్డు; ఉత్తరాన - ఈ ఆస్తికి మరియు సామంతపూడి వారి ఇంటికి మధ్య ఉన్న ఉమ్మడి గోడ; దక్షిణాన - సామంతపూడి ప్రసాద్ గారి ఇల్లు. | | |
| (Loan A/C No.) 23630000062852, నూని బాబూరావు (రుణగ్రహీత) నూని చిన్నమ్మాయి (సహ-రుణగ్రహీత) | 19-జనవరి-26 రూ.6,35,549/-, ఆరు లక్షల ముప్పై అయిదు వేల అయిదు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే 14-జనవరి-26 నాటికి | 18-జూలై-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా ఒంగోలు రెవెన్యూ డివిజన్ దర్శి సబ్-డివిజన్ - ముండ్లమూరు మండలం - సుతెల్లపల్లి గ్రామ పంచాయతీ - సుతెల్లపల్లి గ్రామకంఠం, డోర్ నం. 140/5, విస్తీర్ణం 3 ఎకరాల 63 సెంట్లు - అసెస్‌మెంట్ నం. 503 - డోర్ నం. 1-64 గల ఇల్లు మరియు స్థలం. దీని సరిహద్దులు: ఈ సరిహద్దుల మధ్య 96.8 చదరపు గజాలు లేదా 80.92 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలం. అందులో అన్ని ఫిక్చర్లు కలిగిన 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC భవనం మరియు సౌలభ్యపు హక్కులు కలిగి ఉంది. సరిహద్దులు: తూర్పున - నూని సాయి బాబి ఇల్లు, పడమరన - పందిరి చిన్న వెంకటరావు ఇల్లు, ఉత్తరాన - పంచాయతీ బజార్, దక్షిణాన - రాకపోకలకు వీలుగా ఉండే బజార్. | | |
| (Loan A/C No.) 23660000766777, నంబూరి పిచ్చయ్య (రుణగ్రహీత) నంబూరి గురవమ్మ (సహ-రుణగ్రహీత) | 01-సెప్టెంబరు-25 రూ.6,61,010/-, ఆరు లక్షల అరవై ఒక్క వేల పది రూపాయలు మాత్రమే 01-సెప్టెంబరు-25 నాటికి | 18-జూలై-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, మార్కాపురం ఆర్.డి.దర్శి సబ్-డివిజన్, ముండ్లమూరు మండలం, ఉమామహేశ్వరపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉమామహేశ్వరపురం గ్రామం, సర్వే నంబర్ 341/1లో 121 చదరపు గజాల స్థలం లేదా 101.15 చదరపు మీటర్లు; ఇది అన్ని రకాల రాకపోకలు మరియు అనుబంధ వినియోగ హక్కులతో కూడి ఉంది. ఈ క్రింది సరిహద్దుల మధ్య ఉంది: తూర్పున - నంబూరి ప్రసాద్ అలియాస్ ప్రభుదాసు, పడమరన - రోడ్డు, ఉత్తరాన - నంబూరి యేసు, దక్షిణాన - వరగాని శాంసన్. | | |
| (Loan A/C No.) 24660002115647, కోణంకి రాంబాబు (రుణగ్రహీత) కోణంకి హెప్సీబా (సహ-రుణగ్రహీత) | 31-అక్టోబరు-25 రూ.6,23,354/-, ఆరు లక్షల ఇరవై మూడు వేల మూడు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే 31-అక్టోబరు-25 నాటికి | 18-జూలై-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా ఒంగోలు రెవెన్యూ డివిజన్ - దర్శి సబ్‌డివిజన్ - ముండ్లమూరు మండలం - వేములబండ గ్రామ పంచాయతీ పరిధి - వేములబండ గ్రామం, L.P. నం. 520, సర్వే నం. 61/2 - ప్రస్తుతం వేములబండ గ్రామం - నివాస స్థలం విస్తీర్ణం: 0-01.862 ఎకరాలు లేదా 90.120 చదరపు గజాలు -డి.నం. 2-74, అసెస్‌మెంట్ నం. 274 - RCC ఇల్లు మరియు స్థలం. ఈ సరిహద్దుల మధ్య 0-01.862 ఎకరాలు లేదా 90.120 చదరపు గజాల స్థలం ఉంది; ఇందులో అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన 300 చదరపు అడుగుల RCC ఇల్లు ఉంది. సరిహద్దులు: తూర్పున CC రోడ్డు, పడమరన కోణంకి ఐజాక్ ఇల్లు, ఉత్తరాన రోడ్డు, దక్షిణాన కోణంకి గురవయ్య ఇల్లు. | | |
| (Loan A/C No.) 22630000059220, గల్లెపోగు పీటర్ పాల్ (రుణగ్రహీత) గల్లెపోగు మనీషా (సహ-రుణగ్రహీత) | 24-అక్టోబర్-25 రూ.6,71,356/-, ఆరు లక్షల డెబ్బై ఒక్క వేల మూడు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే 23-అక్టోబర్-25 నాటికి | 18-జూలై-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, మార్కాపురం ఆర్.డి. దర్శి సబ్-డివిజన్, దర్శి మండలం, తూర్పు వీరాయపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని తూర్పు వీరాయపాలెం గ్రామం, ఇంటి నం. 175/13 గల ఆస్తి. దీని విస్తీర్ణం 0-02 ఎకరాల సెంట్లు లేదా 96.8 చదరపు గజాలు / 80.92 చదరపు మీటర్లు. ఈ ఆస్తి సరిహద్దులు: తూర్పున - గల్లెపోగు రవి ఆస్తి, పడమరన - పంచాయతీ రోడ్డు, ఉత్తరాన - గల్లెపోగు వెంకటేష్ ఆస్తి, దక్షిణాన - గల్లెపోగు ఇసాకు ఆస్తి. | | |
| (Loan A/C No.) 23660000381981 & 22660000247526 పసుమర్తి నెహెమియా (రుణగ్రహీత) పసుమర్తి వెస్లీ (సహ-రుణగ్రహీత) | 26-సెప్టెంబరు-25 రూ.3,23,768/-, మూడు లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే మరియు రూ.10,42,723/- పది లక్షల నలభై రెండు వేల ఏడు వందల ఇరవై మూడు మాత్రమే 25-సెప్టెంబరు-25 నాటికి | 18-జూలై-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తి వివరాలు: ప్రకాశం జిల్లా - ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా మార్టూరు సబ్-డివిజన్ జె. పంగులూరు మండలం - ముప్పవరం గ్రామ పంచాయతీ - ముప్పవరం గ్రామం, సర్వే నం. 3, డోర్ నం. 1-50/A ఇందులో 242 చదరపు గజాల స్థలం మరియు దానిపై ఉన్న 1125 చదరపు అడుగుల విస్తీర్ణం గల RCC భవనం అన్ని అమరికలు మరియు అనుబంధ హక్కులతో సహా ఉన్నాయి. సరిహద్దులు: తూర్పున - బండారు ప్రసాదు గారి ఇల్లు, పడమరన - రోడ్డు, ఉత్తరాన - రోడ్డు, దక్షిణాన - నంబెంగుల వెంకయ్య గారి ఇల్లు. | | |
| (Loan A/C No.) 22660000817104, మారెళ్ళ పోతులూరి (రుణగ్రహీత) మారెళ్ళ నాగేంద్రం (సహ-రుణగ్రహీత) | 28-జనవరి-26 రూ.8,04,513/-, ఎనిమిది లక్షల నాలుగు వేల అయిదు వందల పదమూడు రూపాయలు మాత్రమే 27-జనవరి-26 నాటికి | 18-జూలై-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తి వివరాలు: ప్రకాశం జిల్లా - ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా -దర్శి సబ్-డివిజన్ - ముండ్లమూరు మండలం - మారెళ్ళ గ్రామ పంచాయతీ పరిధి - మారెళ్ళ గ్రామం - సర్వే నం. 77/1, డోర్ నం. 1-6, అసెస్‌మెంట్ నం. 1081. ఇందులో RCC ఇల్లు మరియు ACC ఐరన్ రేకుల ఇల్లు మరియు స్థలం ఉన్నాయి. దీని విస్తీర్ణం 0.04 ఎకరాలు లేదా 193 చదరపు గజాలు, ఇందులో 414 చదరపు అడుగుల RCC ఇల్లు మరియు 111.6 చదరపు అడుగుల ACC ఐరన్ రేకుల ఇల్లు, అలాగే అన్ని అనుబంధ నిర్మాణాలు మరియు సౌలభ్యపు హక్కులు ఉన్నాయి. సరిహద్దులు: తూర్పున - వాపిలాల నరసింహ మూర్తి గారి ఇల్లు; పడమరన - గార్లపాటి కృష్ణారావు గారి ఖాళీ స్థలం; ఉత్తరాన - రోడ్డు; దక్షిణాన - గార్లపాటి కృష్ణారావు గారి ఖాళీ స్థలం. | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు (చట్టం 2002) నిబంధన 8తో చదవబడే అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8(6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు".

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు చేయరాదని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏదైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది: 22/07/2026
ప్రదేశం : ప్రకాశం, ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి,
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

23-7pg4_23-7pg4.qxd 22/Jul/26 10:50 PM Page 1



వార్త

అంతులేని కోరికలుండడమే పెద్ద దోషం. ఇతరుల గురించి చెడుగా చెప్పడమే పెద్ద పాపం. సత్యంగా ప్రవర్తించడమే నిజమైన తపస్సు.

న- గురజాడ

# దేనికోసమీ పంతం?

పార్లమెంట్ వర్షాకాలపు సమావేశాల తరుణంలో కేంద్ర ప్రభుత్వానికి ఒక తలనొప్పి కాదు, పలు నిరసనలు ముప్పేట దాడి చేస్తున్నాయి. 'నీట్' ప్రశ్నపత్రాల లీక్‌కు బాధ్యత వహించాల్సిన వారెవరూ ధైర్యంగా నైతిక బాధ్యత తీసుకునేందుకు సిద్ధంగా లేరు. కొత్తగా వెలుగులోకి వచ్చిన 'కాక్రోచ్ జనతా పార్టీ' ఇదే అంశాన్ని చేపట్టి జంతర్ మంతర్‌లో అగ్గి పుట్టిస్తోంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అన్న ఒకే ఒక డిమాండ్‌తో 'కాక్రోచ్' పార్టీ గల నెల మొదటి వారంలో ఢిల్లీలో నిరసనలు చేపట్టింది. ఆనాటి నుంచి ఈనాటివరకు 'నీట్' బాధిత విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, కేంద్ర ప్రభుత్వ నిర్వాకాన్ని వ్యతిరేకించేవారు, పేపర్ లీక్‌పై విరుచుకుపడినా హస్తినలో ఏలినవారు, 'కాక్రోచ్'లదేముందిలే అని ఆ అంశాన్ని ఎటూ తేల్చకుండా నాన్చారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఆయా శాఖల వ్యవహారాలు చూసే మంత్రులు తమ శాఖ పరిధిలోకి వచ్చే అంశాల విషయంలో విమర్శలు వెల్లువెత్తినప్పుడు, అవకతవకలు బయటపడినప్పుడు నైతిక బాధ్యత వహిస్తూ ఎంతో హుందాగా రాజీనామాలు చేసేవారు. ఇప్పుడలాంటిదేమీ లేదు సరి కదా! వర్షాకాల పార్లమెంటు సమావేశాల ప్రారంభం నాడు ఢిల్లీలో విపక్షాల నేతృత్వంలో కాక్రోచ్ జనతాపార్టీ కార్యకర్తల ఆందోళన చేపట్టేవరకు పట్టించుకోలేదు. కొత్తవిద్యార్థి ఉద్యమం ఊపందుకుంటున్నా ప్రభుత్వ పెద్దలకు చీమ కుట్టినట్లనిపించడం లేదు. నీట్ పేపర్ లీక్ మహాపాపమని ప్రధాని నరేంద్రమోడీ కూడా అంటున్నారు. కానీ ఆ శాఖ మంత్రి మీద ఈగవాలనివ్వడం లేదు. 'కాక్రోచ్' ఉద్యమానికి మద్దతు బాగా పెరుగుతోంది. వర్షాకాలపు పార్లమెంటు సమావేశాల సందర్భంగా 'కాక్రోచ్' ఉద్యమకారులు పార్లమెంటు ఎదుట ధర్నా నిర్వహిస్తూ కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోసం పట్టుబట్టారు. కానీ విద్యార్థుల ఉద్యమం సిజెపి ర్యాలీపై లాఠీచార్జి, కొందరు విద్యార్థులకు గాయాలు తగలడంతో ఉద్యమం మరింత తీవ్ర రూపం దాల్చింది. ఈ వ్యవహారం రాజధానిని కుదిపేసింది. కాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో మిత్రపక్షాలు వెంటరాగా గురువారం సాయంత్రం లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసాన్ని ముట్టడించారు. దాంతో కేంద్ర మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్న డిమాండ్ కాస్తా ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలనే డిమాండ్‌గా మారిపోయింది. ఈ ఆకస్మిక పరిణామానికి హస్తినలో రాజకీయ పక్షాల వారు ఆశ్చర్యం చెందారు. ఇదే సందర్భంలో కాక్రోచ్‌జనతా పార్టీ, కాంగ్రెస్ తదితర మిత్రపక్షాల లక్ష్యాలు మారిపోవడం చర్చించదగినది. సిజెపి తమను రాజకీయ రొచ్చులోకి లాగొద్దని రాజకీయ పక్షాలను కోరుతోంది. సిజెపి విద్యార్థుల నిరసనకు మద్దతుగా 24రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్ చుక్ ఇంకా వైద్యసేవల్లోనే ఉన్నారు. అయినా సిజెపి తన పట్టు వీడడం లేదు. అలాగే ప్రధాని కూడా 'నీట్'విషయంలో అలా జరిగి ఉండకూడదని అంటూనే బాధ్యుల్ని నిర్ణయించడంలో కప్పదాటు వైఖరి అవలంబిస్తున్నారనే అపప్రధ పొందారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి ఉన్నట్లయితే సిజెపి ఆగ్రహం మొదట్లోనే చల్లారిపోయి ఉండేది. వారు జంతర్ మంతర్ వరకు వచ్చే అవకాశమే ఉండేది కాదు. ఈ ఉద్యమంలో కాంగ్రెస్ మిత్రపక్షాలు నిర్వహించే ఉద్యమం మరింత ముందుకు పోకుండా అక్కడే నిలబడి పోయి ఉండేది. కానీ పార్లమెంట్‌లో రచ్చరచ్చవుతోంది. లోక్‌సభ రాజ్యసభలో మూడో రోజు బుధవారం కూడాకాంగ్రెస్ తదితర విపక్షాల సభ్యులంతా నల్లదుస్తులు ధరించి వచ్చారు. ఇంతక్రితం మంగళవారం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతోబిజెపి మంత్రి జితేంద్ర సింగ్ భేటీ అయ్యారు. విషయాన్ని సంయమనంతో పరిశీలించాలని అనుకున్నారో ఏమో! కర్ర విరగకుండా, పాము చావకుండా సమస్యను ఒకొలిక్కి తీసుకురావాలన్న ప్రయత్నం జరిగింది. మరోపక్క కేంద్ర ప్రభుత్వంతో చర్చలకు సిజెపి అంగీకరించింది. ఈ చర్చల్లో ఎవరున్నా 'నీట్' గురించి ఏదైనా అడగండి, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తప్ప అనే ధోరణిలో ఉంటే సిజెపి ఉద్యమాన్ని ఆపలేరు. విద్యార్థులు,నిరుద్యోగులేఅత్యధిక మంది ఉన్న సిజెపి నిరసనలను ఆపకపోతే ఆ ఉద్యమం కేంద్ర ప్రభుత్వపాలనపై ప్రభావం చూపిస్తుంది. గతంలో ఉన్న అంశాలకు తోడు తాజాగా విద్యార్థులపైపోలీసుల లాఠీచార్జి కొత్తగా వచ్చి చేరింది. ఎన్నో దేశాల్లో 'జెన్‌జీ' ఉద్యమాలు పెరిగిపోతున్న పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోతే మరింత ఇరకాటంలో చిక్కుకుంటుంది. రాహుల్, జితేంద్ర సింగ్‌ల మధ్య భేటీలో'నీట్' పరీక్షల వైఫల్యాలపై సభలో చర్చించేందుకు అంగీకారం కుదిరినా కాంగ్రెస్ ఆ మాటకు కట్టుబడి ఉండలేదని బిజెపి ఆరోపిస్తోంది. ఇంతకూ ఎవరి పంతాలు వారివన్నట్లు ఉన్న ఈ వ్యవహారంలో సమస్యల ముడి వీడితేనే తప్ప పరిష్కారం దొరకదు. ప్రశ్నపత్రాల లీకేజీలు నివారించడంజాతీయ బాధ్యత అని చెబుతున్న ప్రధాని నిరసనలు చేపడుతున్న యువత డిమాండ్‌లపట్ల సానుకూల స్పందన వ్యక్తం చేయలేకపోయారు. పైగా పిల్లల్ని రెచ్చగొట్టవద్దని యువతను సరైన మార్గంలో నడిపించే అంశంలో సమాజం బాధ్యతాయుతంగా వ్యవహరించాలంటూ కాంగ్రెస్,తదితర పక్షాలకు హితవు చెప్పారు. అంతేతప్ప సిజెపి సమస్యను పరిష్కరించే బాధ్యత,అవకాశం తనకే ఉందన్న విషయాన్నిపక్కన పెట్టినట్లుంది. రాహుల్ గాంధీ అరెస్టు కాంగ్రెస్ శ్రేణుల్లో ఆగ్రహావేశాలు నింపింది. దేశవ్యాప్తంగా బిజెపి, కాంగ్రెస్ శ్రేణుల మధ్య దాడులు మొదలయ్యాయి. 'నీట్' పేపర్‌లీక్‌జీ అంశంపై విద్యార్థిల్లో గూడుకట్టుకున్న అసంతృప్తి నుంచి బయటవేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం చేతిలోనేఉంది. తక్షణమే ఈ సమస్య పరిష్కార దిశగా అడుగులు వేయాలి.



చేయక తప్పని పనిలో కూడా జాప్యం చేస్తే కాలం ఆపనిని నిస్సారంగా మార్చి వేస్తుంది.

- జె.ముర్రే



దేవుడు మనకు రెండు చెవులు, రెండు కళ్లు, ఒక నాలుక ఇచ్చింది ఎక్కువ చూడమని, వినమని, తక్కువగా మాట్లాడమని.

- జి. ఇలియెట్

## ప్రజావాక్కు



### జ్యోతిష్కులకు సవాల్..

జాతకాలు జ్యోతిష్యం చెప్తామనేవారిని నమ్మవద్దు. మోసం, అబద్దం, బూటకం. జ్యోతిష్యం చెప్పడం మా తాత ముత్తాతలనుండి వారసత్వంగా వస్తుంది. మేము కొండ జాతివారము, మీజీవితాలను మారుస్తాము, మీ వివాహ సమస్యలు, ఆర్థిక సమస్యలు, కోర్టుసమస్యలు ఇట్టే తీరుస్తాము, దిష్టి నర దిష్టి లేకుండా చేస్తాము, దుష్టగ్రహ శక్తులనుండి రక్షి స్తాం, ఈ నంబరుకు ఫోన్ చేయండి, ముందుగా ఇంత డబ్బులు పంపండి, పని జరగక పోతే మీ డబ్బు వాపసు అంటూ టీవీలలో తెగ ప్రకటనలు వస్తున్నాయి. వీటిని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉన్నది. కానీ అవి ఆ పని చెయ్యటం లేదు. పైగా అరికట్టవలసిన వారేదొంగబాబాల చుట్టూ తిరుగుతున్నా రు. మూఢ నమ్మకాలను పెంచీ పోషిస్తున్నారు. జ్యోతి ష్యం అబద్దం. మోసం, దగా, ప్రపంచంలో జ్యోతిష్యం నిజ మని ఇంతవరకు ఋజువు కాలేదు. జ్యోతిష్యం నిజమని నిరూపిస్తే కోట్ల రూపాయలు బహుమతిగా ఇస్తామని హేతువాదులు ప్రపంచమంతా సవాళ్లు చేస్తున్నారు. ఒక జ్యోతిష్కుడి వలన 2001లో నేపాల్ రాజ కుటుంబం మొత్తం హత్యగావింపబడ్డారు.

- నార్నెవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### ఎక్కడవేసిన గొంగళి అక్కడే..

కొన్ని గ్రామాల్లో పాలకవర్గం కొలువుదీరి ఏడు నెలలైనా ఎక్కడిగొంగడి అక్కడే వేసినట్లే ఉంది గ్రామాల్లో పరిస్థితి. ఎన్నికలప్పుడు పెద్ద పెద్ద హామీలిచ్చిన్న లీడర్లు అమలు చేయకుండా అటకెక్కించారు. వీళ్ల మీదా వాళ్ళు వాళ్ళ మీద వీళ్ళు మాయమాటలు చెప్పి అభివృద్ధి చేయకుండా అధోగతి పాలు చేస్తున్నారు. వీళ్లను ఎక్కడిక్కడ లెక్క లెక్కఅడిగి నిలదీస్తేనే అభివృద్ధి జరుగుతుంది. లేదంటే వీళ్ళునాటకాలు ఆడుతూనే ఉంటారు పదవీకాలం అంత.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఏపిలోని అన్ని జిల్లాల కేంద్రాల్లో ప్రజల ఫిర్యాదులు వివిధ శాఖలకుసంబంధించి ప్రత్యక్షంగా జిల్లా మేజిస్ట్రేట్ ,కలెక్టర్ వారు స్వీకరణ చేస్తూ వారికి రసీదు ఇవ్వడం ఎంతో తృప్తికరం. వారు సమస్య స్థితిని వ్యక్తంచేయడం కూడా కొంత ఉపశమనం ఉంటుంది. ఐతే ఫిర్యాదుల సంఖ్యశాఖలవారీ ప్రకటనతోపాటు, దీర్ఘకాల సమస్యలకు పరిష్కారానికి హెచ్చు ప్రాధాన్యత ఉంటుంది.

### పని లేని పథకం

వీబీజీరామ్‌జీలో ఎక్కువ పని దినాలు తప్ప కూలీలకు పని లేదు అని, కాంట్రాక్టర్స్ లూటీ ఉంటుందని ఒక విమర్శ ఉంది. దానికి ప్రభుత్వం చెప్పే సమాధానం ఏమిటి అంటే స్థిరమైన ఆస్తుల సృష్టి చేయడమే లక్ష్యం అని ప్రభుత్వం చెపుతుంది. ప్రభుత్వం పెంచిన 125 రోజుల లక్ష్యం చేరుకో గ లమా అనేది కొంత మంది అభివృద్ధి ఆధారిత ఆర్థిక వేత్తల మాట. వాళ్లవాదన నిజమే. ఎందుకుఅంటే సగటు కూలీలకు పని దినాలు కల్పించడంలో చాలా రాష్ట్రాలు 40 నుండి 50 మధ్యనే కొట్టుమిట్టడుతూ ఉన్నాయి. పైపెచ్చు తెలంగాణ లాంటి రాష్ట్రాలలో వనమహోత్సవం పేరుతో చెట్లను పెంచే బృహత్తార కార్యక్రమాలుపెడుతున్న నేపథ్యంలో గ్రామపంచాయితీలు తమ లక్ష్యాలు చేరుకోవడంలో మునుగా లాంటివి ఇతోధికంగా పనిచేస్తాయి. 60శాతం కూలికి 40శాతం గ్రామ పంచాయితీకి ఆదాయం సమాకోరుతుంది. అంటే మునుగా పెట్టె రైతు ఏడాది పొడుగునా తానుమాత్రమే లబ్ది పొందడం కాదు గ్రామపంచాయితీకి లబ్ది చేకూరుస్తున్నాడు అన్నమాట.

- భారత అవినాష్, జనగామ

### అలవాట్లు మార్చుకోవాలి

ఆధునిక సమాజం ఎంతో పురోగమిస్తున్నకొద్దీ రోగాలు కూడా ముసురుకుంటున్నాయి. సామాన్యుడి నుండి కోటీ శ్వరుడి వరకు జీవనశైలి వ్యాధుల బారిన పడుతున్నారు. పాతకాలం రోజులే బాగుండే అని తాత ముత్తాతలను గుర్తుచేసుకొంటున్నారు. కానీమారిన జీవన శైలిని మార్చుకొనేందుకు ఇష్టపడట్లేదు. మనం తినేఆహారం, తాగే పానీయాలు, శారీరక శ్రమ తగ్గడం, వాతావరణ కాలుష్యం, నీటి కాలుష్యం,ప్లాస్టిక్ భూతం, మద్యపానం ధూమపానం లాంటి వ్యసనాలు ఆరోగ్యాన్ని కాటేస్తున్నాయి. ఇలాంటి వ్యసనాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి.

- టి. మురళీ మోహన్, హైద్రాబాద్

### సాంకేతిక లోపం

మీసేవ మొబైల్ యాప్‌లోని టెంపుల్ ఆన్‌లైన్ సర్వీసెస్ విభాగంలో ఆన్‌లైన్ సేవలు ఓపెన్ కావడం లేదు. తరుచూ సాంకేతిక లోపాలు ఎదురవుతున్నాయి. ఈ ట్యాబ్ ద్వారా దేవాలయాలకు సంబంధించిన పూజావివరాలు, సేవల సమాచారం ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉంది. కానీ ప్రస్తుతం ఈలోపం కారణంగా అనేకమంది భక్తులు, వినియోగదారులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి | ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# వర్సిటీల చుట్టూ వివాదాలెందుకు?

**ప్రజా సంస్థలకు సంబంధించిన నిర్ణయాలు తక్షణ అవసరాల దృష్టితో మాత్రమే కాకుండా, దీర్ఘకాల సామాజిక ప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకొని తీసుకోవాలి. నాంపల్లి ప్రాంగ ణాన్ని దాని విద్యా, పరిశోధనా, సాంస్కృతిక స్వరూపంతో పరి రక్షి ంచడం. బాచుపల్లిని భవిష్యత్ విస్తరణకు, ప్రపంచ స్థాయి తెలుగు సాంస్కృతిక సముదాయంగా అభివృద్ధి చేయడం, పురావస్తు సంపదకు అత్యాధునిక సంరక్షణ, ప్రదర్శన వేదికలను కల్పించడం, అంకిత భావంతో కృషి చేస్తే ఈ మూడు లక్ష్యాలు ఒకేసారి సాధ్యమే. నిజానికి సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం విషయం లో తెలంగాణ ప్రభుత్వం ముందున్నది సమస్య కాదు. భవిష్యత్ తరాలను నిర్మించడానికి సమస్య రూపంలో ఎదురైన, సంస్కృతి, భాష, విద్యారంగాల పరిరక్షణకోసం ప్రణాళిక బద్ధంగా విధానపరమైన నిర్ణయం తీసుకుని మంచి పేరు తెచ్చుకునే చక్కటి అవకాశం.**



మల్లాది వేంకట గోపాలకృష్ణ

సమాజం తన భవిష్యత్తును నిర్మించుకోవడానికి రహదారులు, పరిశ్రమలేకాదు సాంకేతికత కూడా అవసరమే. అదే సమాజం తన అస్తిత్వాన్ని నిలబెట్టుకోవాలంటే జ్ఞానాన్ని, సంస్కృతిని, చరిత్రను తరతరాలకు అందించే బలమైన విద్యాసంస్థలు కూడా చాలా అవసరం. అందుకే ప్రపంచవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు కేవలం విద్యను బోధించే కేంద్రాలే కాదు అవి సమాజపు మేధో సంపదను, సాంస్కృతిక స్మృతిని, పరిశోధనా సంప్రదాయాలను సంరక్షి ంచే సంస్థలుగా భావిస్తారు. సుర వరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఒక సాధారణ విశ్వవిద్యాలయం కాదు. తెలుగు భాష, సాహిత్యం, సంగీ తం, నృత్యం, జానపద సంప్రదాయాలు, శాసనాలు, ప్రాచీ న గ్రంథాలు, భాషా పరిశోధన వంటి అనేక అంశాలను, రంగాలను ఒకే విద్యా వేదికపై సమన్వయం చేసిన అరు దైన సంస్థ. అందువల్ల నాంపల్లి ప్రాంగణంపై జరుగుతున్న చర్చను కేవలం 'స్థల వినియోగం' అనే కోణంలో చూడడం సరిపోదు. ఇది ఒక సాంస్కృతిక నిర్ణయం. అంతకంటే ముఖ్యంగా, భవిష్యత్ తరాల పట్ల మన బాధ్యతను నిర్వ చించే నిర్ణయం. భాషలు కేవలం జన బాహుళ్యంలో ప్రచా రంలో ఉండడం వల్ల మాత్రమే జీవించవు. వాటిని పరిశో ధించే విశ్వవిద్యాలయాలు, ప్రచురించే ప్రచురణా కేంద్రాలు, భద్రపరిచే గ్రంథాలయాలు, అభ్యసించే విద్యార్థులు, బోధించే అధ్యాపకులు, ప్రోత్సహించే ప్రభుత్వాలు అన్నీ కలిసి విస్తృత స్థాయిలో కృషి చేసినప్పుడే ఒక భాష సజీవంగా ఉంటుంది. తెలుగు విశ్వవిద్యాలయం అలాంటి బాధ్యతను భుజంపై వేసుకుని సజావుగా, సక్రమంగా నిర్వహిస్తున్న సంస్థ. తెలుగు భాషకు సంబంధించిన జ్ఞానాన్ని సృష్టిస్తారు. సాహిత్యాన్ని విశ్లేషిస్తారు. కళలను సంరక్షి స్తారు. అంతరించిపోతున్న జానపద సంప్రదాయాలను నమోదు చేస్తారు. పరిశోధకులను తీర్చిదిద్దుతారు. భవిష్యత్ తరాలకు ఒక సాంస్కృతిక నిరంతరత్వాన్ని అందిస్తారు. అందుకే ఇటువంటి విశ్వవిద్యాలయాల గురించి తీసుకునే ప్రతి నిర్ణ యం తక్షణ అవసరాలను మాత్రమే దృష్టిలో పెట్టుకుని కాకుండా, కనీసం మరో నూరు సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తీసుకోవాలి. కొన్ని ప్రదేశాలు కేవలం భౌగోళికపరమైన గుర్తింపులు కావు. అవి కొన్ని ఆలోచనలకు ప్రతీకలు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి ప్రాంగణం కూడా అలాంటి ప్రదేశమే. 1975లో జరిగిన తొలి ప్రపంచ తెలుగు మహాసభలు తెలుగు భాషకు ఒక శాశ్వత విద్యా, సాంస్కృతిక కేంద్రం అవసరమనే ఆలోచనకు బీజం వేశాయి.ఆ ఆలోచనకు రూపం దాల్చినప్రాంగణమే నాంపల్లి. తెలుగు భాష, సాహిత్యం,కళలు, సంస్కృతికి ఒక విశిష్ట విశ్వవిద్యాలయం ఉండాలన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు దూరదృష్టికి ఇది ప్రతిరూపం. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు తమ చరిత్రను కేవలం పుస్తకాలలోనే కాదు, తమ ప్రాంగణాల్లో కూడా సంరక్షి ంచుకుంటాయి. ఎందుకంటే సంస్థాగత నిరం తరత్వం కూడా విద్యా నాణ్యతలో ఒక భాగమే. నాంపల్లి ప్రాంగణం విషయంలో కూడా ఇదే దృక్పథం చాలా అవస రం. ఉన్నత విద్యాసంస్థలను బలోపేతం చేయడం కూడా ప్రభుత్వ బాధ్యతే. ఈ రెండు లక్ష్యాలు పరస్పర విరుద్ధాలు కావు. ఆ రెండింటినీ సమన్వయం చేసే మార్గాన్ని అన్వేషిం చడం కూడా అదే దూరదృష్టిని ప్రదర్శించే అవకాశం ఉంది. ప్రజా జీవితంలో ప్రతి సమస్యకు రెండు రకాల పరిష్కారా లు ఉంటాయి. ఒకటి తక్షణ అవసరాన్ని తీర్చేది. మరొకటి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని తీసుకునేది.



మంచి పాలన రెండో మార్గాన్ని ఎంచుకుంటుంది. నాంపల్లి ప్రాంగణానికి సంబంధించిన అంశంలో కూడా అలాంటి దూరదృష్టి అవసరం. ఒకవైపు చారిత్రక పురావస్తువులు మరోవైపు తెలుగు భాషా, సాంస్కృతిక అధ్యయనానికి అంకితమైన విశ్వవిద్యాలయం. ఈ రెండూ తెలంగాణ గర్వించదగ్గ సంపదలే. ఒకదానిని కాపాడాలంటే మరొకటి బలహీనపడాల్సిన అవసరం లేదు. ప్రజాసంస్థల నిర్వహణలో ఇదే ప్రాథమిక సూత్రం. పురావస్తువులు చరిత్రను భద్రపరుస్తాయి. విశ్వవిద్యాలయాలు ఆ చరిత్రకు అర్థం చెప్పే పరిశోధకులను తయారు చేస్తాయి. మ్యూజియంలు వారసత్వాన్ని ప్రదర్శిస్తాయి. విశ్వవిద్యాలయాలు ఆ వారసత్వాన్ని అధ్యయనం చేస్తాయి, కొత్త తరాలకు పరిచయం చేస్తాయి. అందువల్ల ఈ రెండింటి మధ్య సంఘర్షణ కాదు, సమన్వయం ఉండాలి. నిత్యం వేలాదిమంది విద్యార్థులు సమున్నతమైన విద్యను ఆర్జించే విద్యాలయాన్ని పురాతన వస్తువులను భద్రపరచే జీవం లేని సౌధంగా మార్చాలనుకోవడం పూర్తిగా పొరపాటు నిర్ణయమే అవుతుంది. అటువంటి నిర్ణయానికి తగిన మూల్యాన్ని ఏ ప్రభుత్వమైనా దీర్ఘకాలంలో చెల్లించుకుని తీరక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. బాచుపల్లి ప్రాంగణం గురించి ఇప్పటివరకు ప్రధానంగా విశ్వవిద్యాలయ విస్తరణ కోణంలోనే చర్చ జరిగింది. కానీ తెలంగాణ ప్రభుత్వం మనసు పెట్టి చూస్తే దాన్ని తెలంగాణ సాంస్కృతిక భవిష్యత్తుకు ఒక విశాలమైన అవకాశంగా తోస్తుంది. తెలంగాణ ప్రభుత్వం తలచుకుంటే బాచుపల్లిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఒక సమగ్ర తెలుగు సాంస్కృతిక ప్రాంగణాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉంది. ఆధునిక మ్యూజియం, డిజిటల్ హెరిటేజ్ ఆర్కైవ్, పురావస్తు పరిరక్షణ కేంద్రం, జానపద కళల గ్రామం, కళాకారుల శిక్షణా కేంద్రాలు, పరిశోధనా ప్రయోగశాలలు, విద్యార్థులు, పరిశోధకుల కోసం ఆధునిక అధ్యయన వేదికలు మొదలైన వాటన్నింటినీ ప్రభుత్వం పూనుకుని బాచుపల్లి ప్రాంగణంలో ఓ చక్కటి ప్రణాళికతో అభివృద్ధి చేస్తే, అది కేవలం తెలంగాణకే కాదు, దేశవ్యాప్తంగా ఒక ఆదర్శ సాంస్కృతిక నమూనాగా నిలిచే అవకాశం ఉంది. అలా చేస్తే నాంపల్లి తన చారిత్రక, విద్యా పాత్రను కొనసాగిస్తుంది. బాచుపల్లి భవిష్యత్ విస్తరణకు కేంద్రంగా ఎదుగుతుంది. రెండు ప్రాంగణాలూ పరస్పరం ఒకదానిని మరొకటి బలపరుస్తాయి. నాంపల్లి ప్రాంగణానికి సంబంధించిన నిర్ణయం ఈ తరం అవసరాలకే పరిమితం కాదు. ఇది రాబోయే దశాబ్దాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తీసుకోవాల్సిన నిర్ణయం. తెలుగు భాషపై పరిశోధన మరింత విస్తరిస్తుంది. డిజిటల్‌ఆర్కైవింగ్కు కొత్త అవకాశాలు వస్తాయి. జానపద విజ్ఞానాన్ని భద్రపరచాల్సిన అవసరం పెరుగుతుంది. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు అధ్యయనాలపై ఆసక్తి మరింత పెరగవచ్చు. ఈ అవసరాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుంటే, ఇప్పటికే ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన ఒక చారిత్రక విద్యా ప్రాంగణాన్ని మరింత బలోపేతం చేయడమే దీర్ఘకాల ప్రజా ప్రయోజనానికి అనుకూలమైన నిర్ణయం. ఒక భాషకు, ఒక సంస్కృతికి, ఒక సమాజానికి నిరంతరత్వాన్ని అందించగల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంపై జరిగే చర్చను ఒక స్థల వివాదంగా కుదించలేం. అది తెలంగాణ తన భాషా సాంస్కృతిక సంస్థల వల్ల ఎంత బాధ్యతతో వ్యవహరిస్తుందనే విషయానికి ఒక ప్రమాణంగా మిగిలిపోతుంది. నేటి నిర్ణయం ఏదైనా కళారూపాలను సంరక్షించే కళాకారులపై ప్రభావం చూపుతుంది. భాషా అధ్యయనాన్ని ఎంచుకునే భావితరాలపై ప్రభావం చూపుతుంది. అందుకే ప్రజా సంస్థలకు సంబంధించిన నిర్ణయాలు తక్షణ అవసరాల దృష్టితో మాత్రమే కాకుండా, దీర్ఘకాల సామాజిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తీసుకోవాలి. నాంపల్లి ప్రాంగణాన్ని దాని విద్యా, పరిశోధనా, సాంస్కృతిక స్వరూపంతో పరి రక్షి ంచడం. బాచుపల్లిని భవిష్యత్ విస్తరణకు, ప్రపంచ స్థాయి తెలుగు సాంస్కృతిక సముదాయంగా అభివృద్ధి చేయడం, పురావస్తు సంపదకు అత్యాధునిక సంరక్షణ, ప్రదర్శన వేదికలను కల్పించడం, అంకిత భావంతో కృషి చేస్తే ఈ మూడు లక్ష్యాలు ఒకేసారి సాధ్యమే. నిజానికి సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం విషయం లో తెలంగాణ ప్రభుత్వం ముందున్నది సమస్య కాదు. భవిష్యత్ తరాలను

# తగ్గుతున్న జననాలతో మారుతున్న జనాభా చిత్రం

సి.హెచ్. ప్రతాప్

భారత్ జనాభా నిర్మాణంలో నిశ్శబ్దంగా ఒక కీలక మార్పు చోటు చేసుకుంటోంది. ఒకవైపు మొత్తం సంతానోత్పత్తి రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేట్ - టీఎఫ్ఆర్) తగ్గుతుండగా, మరోవైపు వృద్ధుల జనాభా క్రమంగా పెరుగుతోంది. ఈ రెండు పరిణామాలు భవిష్యత్ ఆర్థికవ్యవస్థ, ఆరోగ్యరంగం, సామాజిక భద్రతపై గణనీయ ప్రభావం చూపనున్నాయి. జనాభా పెరుగుదల మాత్రమే కాదు, జనాభా నాణ్యత, వయో నిర్మాణం కూడా అభివృద్ధికి కీలకమనే విషయాన్ని విధాన నిర్ణేతలు గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. ఒక మహిళ తన జీవితకాలంలో సగటున ఎంతమంది పిల్లలకు జన్మనిస్తుందో తెలిపే సూచికనే మొత్తం సంతానోత్పత్తి రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేట్ - టీఎఫ్ఆర్) అంటారు. సాధారణంగా 2.1ను ప్రత్యామ్నాయ జననాల రేటు (రిప్లేస్‌మెంట్ లెవెల్ ఫెర్టిలిటీ)గా పరిగణిస్తారు. ఈ స్థాయిలో జననాలు కొనసాగితే జనాభా దీర్ఘకాలంలో స్థిరంగా ఉంటుంది. అంతకంటే తక్కువగా ఉంటే భవిష్యత్‌లో యువజనాభా తగ్గేఅవకాశం ఉంటుంది. ఇటీవలి గణాంకాల ప్రకారం, భారత్‌లో 2019-21 నుంచి 2023-24 వరకు మొత్తం సంతానోత్పత్తి రేటు 2.0 వద్దే స్థిరంగా కొనసాగింది. ఇది ప్రత్యామ్నాయ స్థాయి కంటే తక్కువ. దాదాపు ప్రతి రాష్ట్రంలో టీఎఫ్ఆర్ తగ్గడం లేదా స్థిరంగా ఉండడం గమనార్హం. అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, నాగాలాండ్ రాష్ట్రాల్లో మాత్రం స్వల్ప పెరుగుదల నమోదైంది. మరోవైపు బీహార్‌లో దేశంలోనే అత్యధిక టీఎఫ్ఆర్ 2.7గా ఉన్నప్పటికీ, గతంలో నమోదైన 3.0తో పోలిస్తే తగ్గుముఖం పట్టడం విశేషం. సంతానోత్పత్తి రేటు తగ్గడం అంటే కుటుంబ నియంత్రణ విజయవంతమైందనిమాత్రమే అర్థం కాదు. విద్యావకాశాల పెరుగుదల, మహిళలఉపాధి, పట్టణీకరణ, వివాహాల ఆలస్యం, జీవన వ్యయంపెరగడం వంటి అనేక సామాజిక ఆర్థిక అంశాలు దీనికి కారణమవుతున్నాయి. అయితే దీర్ఘకాలంలో యువ జనాభా తగ్గిపోవడం వల్ల శ్రామిక శక్తి క్షీ ణించే ప్రమాదం కూడా ఉంది. అదే సమయంలో భారత్‌లో వృద్ధుల జనాభా వేగంగా పెరుగుతోంది. అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలు,తూర్పు ఆసియా దేశాలు అధిక ఆదాయ స్థాయికి చేరుకున్న తర్వా త వృద్ధాప్య సమాజాలుగా మారాయి. కానీ భారత్‌మాత్రం దిగువమధ్య ఆదాయ దేశంగానే కొనసాగుతూనే వృద్ధాప్య సమాజం వైపు అడుగులు వేస్తోంది. ఇది దేశానికి కొత్తసవా లుగా మారనుంది. ప్రస్తుతం గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వృద్ధులకు అవసరమైన బహుళ వ్యాధులచికిత్సకు పూర్తిస్థాయిలో సిద్ధంగా లేవు. గుండె జబ్బులు, మధుమేహం, రక్తపోటు, కీళ్ల వ్యాధులు, మతిమరుపు వంటిసమస్యలు ఒకేసారి ఎదుర్కొనే వృద్ధులకు ప్రత్యేక జెరియాట్రిక్ కేర్ అవసరం. అధికశాతం వృద్ధులు ఇప్పటికీ స్వల్పమొత్తంలోని ప్రభుత్వ పింఛన్లపైనే ఆధారపడుతున్నారు. ఇదివారి ఆర్థిక భద్రతకు సరిపోదు. ఈ పరిస్థితులను దృష్టిలోఉంచుకుని ప్రభుత్వం సమగ్ర జనాభా విధానం రూపొందించాలి. ప్రతిజిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక జెరియాట్రిక్ వార్డులు ఏర్పాటు చేయడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వృద్ధులకుఅనుకూల సేవలు విస్తరించడం, లాంగ్‌టర్మ్ కేర్ వ్యవస్థను అభివృద్ధి చేయడం అవసరం. సామాజిక భద్రతా పింఛన్లను పెంచడంతోపాటు, హెల్త్ ఇన్సూరెన్స్ పరిధిని విస్తరించాలి. యువతకు నైపుణ్యాభివృద్ధి, మహిళల ఉపాధి, కుటుంబాలకు శిశు సంరక్షణ సౌకర్యాలు కల్పించడం ద్వారా సమతుల్య జనాభా నిర్మాణాన్ని ప్రోత్సహించాలి. జనాభా మార్పులను కేవలం గణాంకాలుగా కాకుండా భవిష్యత్

# ఇక కొత్త సంస్కరణలతో 'ఒసిఐ' కార్డులు!



యేచన్ చంద్ర శేఖర్

భారతదేశం 2005ఆగస్టులోపౌరసత్వ చట్టం 1955 సవరణ ద్వారా ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసిఐ) పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమాన్ని 2006 జనవరిలో హైదరాబాద్‌లో జరిగిన ప్రవాస భారతీయ దివస్ సదస్సులో లాంఛనంగా ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయుల నుండి 'ద్వంద్వ పౌరసత్వం'కోసం వస్తున్న నిరంతర డిమాండ్లను నెరవేర్చడానికి ఈ కార్డును ప్రవేశపెట్టారు. భారత రాజ్యాంగం ద్వంద్వ పౌరసత్వాన్ని ఖచ్చితంగా నిషేధించినందున, ఒక వారధిగా ఓసిఐని సృష్టించారు. ఇది భారతీయ సంతతికి చెందిన విదేశీయులకు (పిఐఐ పర్సన్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్) భారతదేశంలో నిరవధికంగా నివసించేందుకు, ఉపాధి పొందేందుకు హక్కును, జీవితకాల వీసాను అందిస్తుంది. కానీ అసలు భారతీయ పౌరసత్వం లేదా ఓటింగ్ హక్కులను మంజూరు చేయదు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 53లక్షల మంది నమోదిత ఓసిఐ కార్డుదారులున్నారు. వీరిలో అత్యధికులు భారతీయులు అధికంగా నివసించే అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా కెనడాలలో ఉన్నారు. దరఖాస్తుదారు గతంలో భారత పౌరసత్వం కలిగి ఉన్నా, 1950 జనవరి 26 నాటికి భారతదేశ పౌరుడు లేదా పౌరురాలిగా మారడానికి అర్హత కలిగి ఉన్నా, లేదా అటువంటి అర్హత కలిగిన వ్యక్తి సంతానం, మనవలు లేదా మునిమనవలు అయి ఉన్నా, సాధారణంగా అటువంటి వ్యక్తులు ఓసిఐ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అయితే, పాకిస్థాన్,బంగ్లాదేశ్ పౌరులు మాత్రం దీనికి అర్హులు కారు. ఓసిఐ కార్డుదారులకుప్రామాణిక వీసా అవసరం లేకుండా భారతదేశంలో పర్యటించడానికి నివసించడానికి బహుళప్రవేశ, జీవితకాల ప్రాప్యతను అందిస్తుంది. భారతదేశంలో ఎంత కాలం బస చేసినా ఫారిన్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వద్ద నమోదు చేసుకోవలసిన అవసరం నుండి వీసాదారునికి మినహాయింపు లభిస్తుంది. దేశీయ విమాన ఛార్జీలుజాతీయ స్మారక చిహ్నాలలో సమాన ప్రవేశ రుసుములతో సహా, ప్రవాస భారతీయుల (ఎన్నారైల)తో సమానమైన ఆర్థిక, ద్రవ్య,విద్యా ప్రయోజనాలను ఓసిఐ కార్డుదారులకు అందిస్తుంది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫేమా)ప్రకారం, ఓసిఐ కార్డుదారులు భారతదేశంలో వ్యవసాయ భూములు,తోటభూములు లేదా ఫామ్‌హౌస్‌లను చట్టబద్ధంగా కొనుగోలు చేయలేరు. అయితే, వీరు ఈ ఆస్తులను వారసత్వం ద్వారా లేదా భారతదేశంలో నివసిస్తున్న బంధువు నుండి బహుమతిగా పొందవచ్చు. అయితే, వాటిని మరొక ఓసిఐ కార్డుదారుకు గానీ లేదా విదేశీ జాతీయునికి గానీ అమ్మకూడదు. భారతదేశం ద్వంద్వ పౌరసత్వాన్ని అనుమతించదు కనుక ఓసిఐ కార్డు ద్వంద్వ పౌరసత్వ అనుమతి పత్రం కాదు.




ఓసిఐ కార్డుదారులు విదేశీ జాతీయులుగానే పరిగణించబడుతారు కనుక వారు భారత దేశ సందర్శనకు విధిగా తమ విదేశీ పాస్‌పోర్ట్‌ను ఉపయోగించాలి. భారత పౌరులకు రాజ్యాంగబద్ధంగా సంక్రమించే ఓటు హక్కు వీరికి ఉండదు. అంతేకాదు, వీరు ఎలాంటి ప్రభుత్వ పదవులు లేదా రాజ్యాంగ పదవులను (ఉదా., రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి లేదా న్యాయమూర్తి) చేపట్టలేరు. మిషనరీ, జర్నలిస్టిక్ లేదా పర్వతారోహణ కార్యకలాపాలు చేపట్టడానికి లేదా నోటిఫైడ్ పరిమిత/రక్షి త ప్రాంతాలను సందర్శించడానికి వీరు తప్పనిసరిగా అధికారిక ముందస్తు అనుమతి పొందాలి. ఈ కార్డు, అర్హులైన విదేశీ పౌరులు తమ ఓసిఐ వివరాలను తమ మొబైల్ ఫోన్లలో సురక్షి తంగా నిల్వ చేసుకోవడానికి, ఇమ్మిగ్రేషన్ చెక్‌పాయింట్ల వద్ద తమ పాస్‌పోర్ట్‌తో పాటు వాటిని సమర్పించడానికి అనుమ తిస్తుంది. ఈ వ్యవస్థ, కొత్త దరఖాస్తుదారులు ఇప్పటికే ఓసీఐ కార్డు పొందిన వారు ఇద్దరూ తమ డిజిటల్ కార్డు లను ఆన్‌లైన్ ఓసీఐ సర్వీసెస్ పోర్టల్, ఇండియన్ వీసానుమొబైల్ యాప్ ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకోవడానికి డౌన్‌లోడ్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఇఓసిఐ పొందిన తర్వాత కూడా ఇప్పటికే ఉన్న భౌతిక ఓసీఐ కార్డులు చెల్లు బాటులో ఉంటాయి. అయితే, ఇఓసిఐ కార్డు పొందినప్ప టికీ, విదేశీ విమానయాన సంస్థల సిబ్బందికి ఈ నూతన ప్రక్రియ పట్ల పూర్తి అవగాహన ఏర్పడే వరకు భారతదేశ పర్యటన సందర్భంగా ప్రతిసారి కూడా ఫిజికల్ బుక్‌లెట్‌ను తమతో ఉంచుకోవాలి. 20ఏళ్ల పైబడిన కార్డుదారులు ఓసిఐ పోర్టల్‌లో తమ కొత్త పాస్‌పోర్ట్ వివరాలను మాత్రమే నమోదు చేయవలసి ఉంటుంది. భౌతిక ఓసిఐ కార్డు జారీ సమయంతో పోలిస్తే ఇఓసిఐ కార్డు జారీసమయానికి చాలా తక్కువ సమయం పడుతుంది. సాధారణంగా భౌతిక ఓసిఐ కార్డు జారీకి 6 నుండి 8 వారాలు పట్టేదానితో పోలిస్తే, ఇఓసిఐ కార్డు 15 పనిదినాలలోనే వేగవంతంగా జారీ చేయ బడుతుంది. ఇఓసిఐకి భౌతిక కార్డుతోపోలిస్తే, తక్కువ పత్రా లు అవసరమవుతాయి. అంతేకాదు, మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకునే వెసులుబాటు ఉండడంతో దీనిని ఎప్పుడైనా, ఎక్కడైనా అవసరమైనప్పుడు సంబంధిత అధికారులకు చూపించేందుకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. భౌతిక ఓసిఐ కార్డును ఏ విధంగా పాడవకుండా సురక్షి తంగా భద్రపర్చు కోవలసి ఉంటుంది. కానీ ఇఓసిఐ కార్డుతో ఇక అటువంటి బెంగ ఉండదు. ఆన్‌లైన్‌లో ఉండడంతో అది పూర్తిగా సురక్షి తం. ఇఓసిఐ కార్డుతో భారతీయ విమానాశ్రయాలలో ఇమ్మి గ్రేషన్ ధృవీకరణ వేగవంతంగా పూర్తవుతుంది. భారత దేశ పౌరసత్వ (సవరణ) నిబంధనలు, 2026, ఓసిఐ దరఖాస్తు ప్రక్రియను డిజిటలైజ్ చేయడం ద్వారా దరఖాస్తులనుడూప్లి కేట్‌లో (రెండుప్రతులు) సమర్పించాలనే మునుపటి నిబంధ నను తొలగించింది. ఎవరైనా ఓసిఐకార్డు కలిగిన వ్యక్తి స్వచ్ఛందంగా తమ కార్డును రద్దు చేసుకోవాలనుకుంటే ప్రత్యేక ఓసిఐ పోర్టల్‌లో ఫారం ట్రిపుల్ ఎక్స్‌ని పూరించడం ద్వారా ఆన్‌లైన్‌లో సులభంగా రద్దు చేసుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న భౌతిక ఓసిఐ కార్డులన్నీ చెల్లుబాటులోనే ఉంటాయి. కాబట్టి, తమ కార్డును ఇఓసిఐగా మార్చుకోవా ల్సిన అవసరంలేదు.

## క్రాప్ లైఫ్ ఇండియా ఎరువుల రహిత సేద్యంపై అవగాహన అభినందనీయం: కలెక్టర్



**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

వ్యవసాయంలో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ సాగు విధానాలను ప్రోత్సహిస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్న క్రాప్ లైఫ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. ఢిల్లీకి చెందిన సంస్థ ప్రతినిధులు వరుణ్ వశిష్ట్, ఆశిష్ తివారీ ఇటీవల వలేటివారిపాలెం మండలం సమీరపాలెం గ్రామంలో నిర్వహించిన ఖిపల్లెనిద్రఖి కార్యక్రమంలో కలెక్టర్‌ను కలిసి సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. వ్యవసాయ శాఖ సహకారంతో జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ ఎరువుల రహిత సేద్యం, సమతుల్య పోషకాల వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, సహజ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విచక్షణారహితంగా రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్ల నేల సారం తగ్గిపోవడంతో పాటు ఆహార పదార్థాల్లో హానికర అవశేషాలు మిగిలి ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. రైతులు శాస్త్రీయ పద్ధతులు, సేంద్రియ మరియు సహజ వ్యవసాయ విధానాలను అనుసరించడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు భూమి సారాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ఈ దిశగా రైతుల్లో చైతన్యం తీసుకొస్తున్న క్రాప్ లైఫ్ ఇండియా కార్యక్రమాలు అభినందనీయమని చెప్పారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాల వల్ల రైతులు పర్యావరణహిత వ్యవసాయంపై మరింత ఆసక్తి చూపే అవకాశం ఉందన్నారు.రబీ సీజన్‌లో కూడా జిల్లావ్యాప్తంగా మరోసారి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎక్కువ మంది రైతులకు శిక్షణ అందిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ గ్రామస్థాయిలో రైతు సమావేశాలు, క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు చెప్పారు. రైతుల ఆదాయం పెరగడంతో పాటు నాణ్యమైన ఆహార ఉత్పత్తుల లక్ష్య సాధనకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

## బాలకృష్ణ త్వరగా కోలుకోవాలి: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సినిమా షూటింగ్ సందర్భంగా గాయపడిన విషయం బాధాకరమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. కాకినాడలో దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్న చిత్రం షూటింగ్ సమయంలో బాలకృష్ణ మోకాలికి గాయమైనట్లు తెలిసిందని, ఆయన త్వరగా కోలుకుని మళ్లీ యథావిధిగా సినీ, రాజకీయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.బాలకృష్ణ త్వరితగతిన కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. గాయం విషయం తెలిసిన వెంటనే ఆయనకు వ్యక్తిగతంగా సందేశం పంపి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించినట్లు చెప్పారు. గాయం తీవ్రత ఎక్కువగా లేకుండా ఆయన త్వరలోనే కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల అభిమానంతో పాటు దైవానుగ్రహం కూడా బాలకృష్ణకు ఎల్లప్పుడూ ఉంటుందని, త్వరలోనే మునుపటిలాగే ఉత్సాహంగా ప్రజల మధ్య కనిపిస్తారని ఎమ్మెల్యే ఆశించారు. సినీ, రాజకీయ రంగాల్లో ఆయన సేవలు నిరంతరం కొనసాగాలని కోరుకుంటూ మరోసారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఆశయం వృద్ధాశ్రమానికి నిత్యావసర వస్తువుల పంపిణీ



**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఒంగోలు నగరంలోని కమ్మపాలెం వద్ద ఉన్న ఆశయం వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులు, వితంతువులు, అనాథలకు సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ, చైర్‌పర్సన్ షహనాజ్ మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమానికి ప్రవాస భారతీయుడు పిన్నిక శ్రీనివాసరావు ఆర్థిక సహకారం అందించారు. సుమారు రూ.10 వేల విలువైన బియ్యం, కందిపప్పు, మినపప్పు, గోధుమపిండి, గోధుమరవ్వ, ఉప్మా రవ్వ, వంటనూనె, సబ్బులు తదితర నిత్యావసర వస్తువులను ఆశ్రమంలోని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యదర్శి సర్దార్ భాష మాట్లాడుతూ ఆశ్రమంలో సుమారు 30 మంది వృద్ధులు నివసిస్తున్నారని, వారి అవసరాలను గుర్తించి ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అవసరంలో ఉన్న వారికి చేయూత అందించడం ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు మాట్లాడుతూ వృద్ధులు, అనాథల సంక్షేమానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేవ శ్రీనివాసరావు, ఆశయం వృద్ధాశ్రమం నిర్వాహకురాలు గోను లీలారాణి, ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## నవోదయంలో రీజినల్ బాక్సింగ్ పోటీలు ప్రారంభం



**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఒంగోలులోని జవహర్ నవోదయ విద్యాలయంలో రీజినల్ స్థాయి బాక్సింగ్ పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటరావు ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక వికాసంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాల పెంపొందింపులో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యాలయం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎ. రఘు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గత ఐదేళ్లుగా ఈ విద్యాలయంలో రీజినల్ స్థాయి బాక్సింగ్ పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి కూడా పోటీల నిర్వహణకు అవకాశం కల్పించిన నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ రీజియన్ డిప్యూటీ కమిషనర్ బి. చక్రపాణి, క్లస్టర్ అసిస్టెంట్ కమిషనర్ హేమలతకు కృతజ్ఞతలు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, అండమాన్‌నికోబార్ దీవులు, పుదుచ్చేరి ప్రాంతాలకు చెందిన జవహర్ నవోదయ విద్యాలయాల విద్యార్థులు పాల్గొంటున్నారు. అండర్14, అండర్17, అండర్19 విభాగాల్లో బాలురు, బాలికలు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు తాతయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆర్. కిషోర్ కుమార్, వివిధ నవోదయ విద్యాలయాల ఎస్కార్ట్ ఉపాధ్యాయులు, క్రీడా అధికారులు, విద్యార్థులు, విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 27 నుంచి రెండేళ్ల పాలన ఇంటింటి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి: ఎమ్మెల్యే దామచర్ల



**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఒంగోలు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఒంగోలు నియోజక వర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత బలోపేతం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అన్ని స్థానాల్లో విజయాన్ని సాధించేందుకు చేపట్టాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ఇంటింటికీ తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ నెల 27వ తేదీ నుంచి 45 రోజుల పాటు నిర్వహించనున్న రెండేళ్ల పాలన ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామాలు, వార్డులు, బూత్‌ల వారీగా బాధ్యతలను ఖరారు చేసి కార్యాచరణ రూపొందించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని తెలిపారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు శివప్రసాద్, క్లస్టర్ ఇన్‌చార్జులు, నగర, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రకాశం వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

## ఘనంగా దామా జన్మదిన వేడుకలు





**అద్దంకి, జులై 22, ప్రభాతవార్త**

వైసిపి అభిమాని స్థానిక దామావారిపాలెంకు చెందిన దామా హనుమంతరావు పుట్టిన రోజు సందర్భంగా బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఈ వేడుకలలో పాల్గొన్ని దామాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వైసిపి కేడర్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి చదువుకు భరోసా..

- *తల్లికి వందనం నిధుల జమ ప్రారంభం*
- *ప్రకాశంలో 2.07 లక్షలు..*
  *మార్కాపురంలో 1.67 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి*
- *ఒక్కో విద్యార్థికి రూ.13వేల చొప్పున తల్లుల ఖాతాల్లో జమ*

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలు చేస్తున్న ఖితల్లికి వందనంఖి పథకం కింద ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సాయాన్ని బుధవారం నుంచి అర్హులైన తల్లుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా డీబీటీ విధానంలో జమ చేయడం ప్రారంభించింది. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నా ప్రతి విద్యార్థికి ఈ పథకం వర్తించనుండగా, ఒక్కో విద్యార్థికి రూ.15 వేల చొప్పున మంజూరు చేస్తారు. ఇందులో రూ.13 వేలు తల్లుల ఖాతాల్లో జమ చేయగా, మిగిలిన రూ.2 వేలను ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ల ఖాతాలకు బదిలీ చేస్తారు. జిల్లాలో రెండో తరగతి నుంచి పదో తరగతి వరకు, అలాగే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల వివరాలను యూడైస్ పోర్టల్ ద్వారా సేకరించి అర్హుల జాబితాను సిద్ధం చేశారు. ప్రకాశం జిల్లాలోని 530, మార్కాపురం జిల్లాలోని 373 స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాలకు జాబితాలు పంపగా, సంక్షేమ సహాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులకు సమాచారం అందిస్తున్నారు.సామాజిక తనిఖీ కోసం జాబితాలను గ్రామ,వార్డు సచివాలయాల నోటీసు బోర్డుల్లో ప్రదర్శించారు. అనర్హుల జాబితాలో పేర్లు ఉన్న వారు తగిన ఆధారాలతో వచ్చే నెల 3వ తేదీ వరకు అభ్యంతరాలు నమోదు చేసుకోవచ్చు. అనంతరం ఆగస్టు 4 నుంచి 10వ తేదీ వరకు అభ్యంతరాలను పరిశీలించి తుది అర్హుల జాబితాను ప్రకటిస్తారు. ఆగస్టు 30న ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సంబంధించిన లబ్ధిని కూడా ఇదే విధంగా అందించనున్నారు. అర్హుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ గ్రామ, వార్డు స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు.గ్రామీణ ప్రాంతాల్లో



నెలవారీ కుటుంబ ఆదాయం రూ.10 వేలు, పట్టణాల్లో రూ.12 వేలకు మించకూడదు. బియ్యం కార్డు తప్పనిసరిగా ఉండాలి. మూడు ఎకరాలకు మించి మాగాణి లేదా 10 ఎకరాలకు మించి మెట్ట భూమి, నాలుగు చక్రాల వాహనం (ట్యాక్సీ, ట్రాక్టర్, ఆటోలకు మినహాయింపు), నెలకు 300 యూనిట్లకు మించిన విద్యుత్ వినియోగం, పట్టణాల్లో వెయ్యి చదరపు అడుగులకు మించిన స్థలం, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయపు పన్ను చెల్లించే వారు ఈ పథకానికి అనర్హులు. అయితే పారిశుద్ధ్య కార్మికులు, నిర్దేశిత ఆదాయ పరిమితిలో ఉన్న కొన్ని ప్రత్యేక వర్గాలకు ప్రభుత్వం మినహాయింపు కల్పించింది.ఈ ఏడాది ప్రకాశం జిల్లాలో 2,07,944 మంది విద్యార్థులకు సంబంధించి 1,31,572 మంది తల్లులు, మార్కాపురం జిల్లాలో 1,67,380 మంది విద్యార్థులకు సంబంధించి 1,01,944 మంది తల్లులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. విద్యార్థుల చదువుకు అవసరమైన పుస్తకాలు, యూనిఫాంలు, ఫీజులు, ఇతర విద్యా అవసరాలకు ఈ ఆర్థిక సాయం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై విద్యా ఖర్చుల భారం తగ్గించి ప్రతి చిన్నారికి నిరంతర విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్య మధ్యలో ఆర్థిక కారణాలతో ఒక్క విద్యార్థి కూడా చదువు మానేయకుండా చూడడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం ద్వారా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడనున్నాయని అధికారులు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో డీబీటీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ పథకం అమలుతో ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో లక్షలాది మంది విద్యార్థుల కుటుంబాల్లో ఆనందం నెలకొంది.

## కరువు రహిత ప్రాంతంగా దొనకొండను తీర్చిదిద్దడమే నా లక్ష్యం

**- గొట్టిపాటి లక్ష్మీ -నీటి కష్టాలు తొలగించేందుకు కృషి: కలెక్టర్ రాజాబాబు**



**దర్శి, జులై 22, ప్రభాతవార్త**

దొనకొండ మండలంలో జలధార–జలహారతి కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుతో కలిసి దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, డ్వామా ప్రాజెక్టు డైరక్టర్ గంగవరపు జోసఫ్ కుమార్ సుడిగాలి పర్యటన చేశారు. రుద్ర సముద్రంతో పాటు పలు గ్రామాల్లోని చెరువులను సందర్శించారు. రుద్ర సముద్రం చెరువు పూడిక తీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ కరువు విముక్తి నుండి దొనకొండను కాపాడి అభివృద్ధి దొనకొండ చూడాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్నామన్నారు. అందులో భాగంగానే నీటి వసతి కల్పించి పరిశ్రమలకు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్నాయి. జిల్లా కలెక్టర్ కృషితో దొనకొండలో శాశ్వతంగా తాగు, సాగునీటి కష్టాలు తీరే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ దొనకొండలో ఉన్న 40 చెరువులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ లిఫ్టు ఇరిగేషన్ ద్వారా దొనకొండ సస్యశ్యామలమవుతుందన్నారు. తద్వారా ఇక్కడ డీఆర్‌డీఏ పరిశ్రమను నీటిలో వసతి కల్పించడం జరుగుతుందన్నారు. రైతులు స్వచ్ఛందంగా చెరువుల్లో మట్టి పూడికలు తీసుకుని తద్వారా మట్టిని పొలాల్లో పోసుకుని పంట దిగుబడి కూడా దోహదపడుతుందన్నారు. జల ధార– జలహారతి కార్యక్రమంలో నారాయ చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు స్థానిక టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ విన్నపం మేరకు దొనకొండలో నీటి సమస్యను తొలగించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు లిఫ్టు ఇరిగేషన్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, దొనకొండ మండల టీడీపీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, గ్రామ పార్టీ అధ్యక్షులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభినవ సుబ్బిశెట్టిగా ప్రేక్షకులను ఆలరిస్తున్న ఆలకుంట

**- ఇప్పటికి 6,467 స్టేజి ప్రదర్శనలు, సుబ్బిశెట్టిగా 5,467 ప్రదర్శనలు,**

**- అత్యధిక స్టేజి ప్రదర్శనలే ఆయన లక్ష్యం**



**అద్దంకి, జులై 22, ప్రభాతవార్త :**

అభినవ సుబ్బిశెట్టిగా దక్షిణాది రాష్ట్రాలలో పేరు గడించిన ఆలకుంట శ్రీనివాసరావు ఇప్పటికి 6,467 స్టేజి ప్రదర్శనలు ఇచ్చారు. బల్లికురవ మండలం, కొత్తూరు గ్రామంలో సుబ్బారావు, ఆదిలక్ష్మమ్మలకు 5వ సంతానంగా జన్మించి, ఆలకుంట మెట్రిక్‌లేషన్ వరకు చదువుకు న్నారు. విద్యా అనంతరం వ్యాపార నిమిత్తం ఆయన అద్దంకిలో స్థిర పడ్డారు. నాడు బండారు రామారావు, మాణిక్యాలరావుల డ్రామా, స్టేజి ప్రదర్శనల పట్ల



ఆకర్షితులు అయిన ఆలకుంట శ్రీనివాసరావు, 1984లో డ్రామ ఆరిస్టుగా నక్షత్రుకుని పాత్ర లో నటించిడం ప్రారంభించారు.ఇప్పటి వరకు 6,467 స్టేజి డ్రామాలలో వివిధ పాత్రలను పోషించారు. అయితే సుబ్బిశెట్టి పాత్రలో 5,467 ప్రదర్శనలను ఇచ్చారు. 2000 సంవత్సరంలో ప్రత్యేకంగా డ్రామా ప్రదర్శనల కొరకు ఒక ట్రూప్ ను ఏర్పాటు చేసుకున్నారు. అప్పటినుండి ఇప్పటి వరకు 4 వేల ప్రదర్శనలను ఇచ్చారు. ప్రధానంగా కర్నాటక రాష్ట్రంలో బళ్ళారి, బెంగుళూరు, గోవా, చెన్నై, భిలాయ్‌తోపాటు ఉమ్మడి ఎపిలో కడప, కర్నూల్, ఆనంతపురం, గుంటూరు, మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాలో అత్య ధిక స్టేజి ప్రదర్శనలు నిర్వహించారు. నాటక రంగంలో అత్యధిక స్టేజి ప్రదర్శ నలే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. అద్దంకి ప్రాంతంలో సుబ్బిశెట్టిగా పేరుగాంచిన ఆలకుంట శ్రీనివాసరావు రాయలసీమ ప్రాంతంలో అద్దంకి శ్రీనివాసరావుగా గుర్తింపు పొందారు. ఇది ఇలా వుండగా, బాపట్ల జిల్లా వైసిపి సాంస్కృతిక విభాగ అధ్యక్షులుగా ఆలకుంట శ్రీనివాసరావు పదవీలో కొనసాగుతున్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పండ్ల మొక్కల పంపిణీ



**వేటపాలెం, జులై 22, ప్రభాతవార్త**

వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా 3150వ గవర్నర్ ఆదేశాల మేరకు బీబీహెచ్ జూనియర్ కాలేజీ వేటపాలెం నందు జామ మొక్కలు నాటే కార్యక్రమం మరియు పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం నందు రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెం ప్రెసిడెంట్ ఉగ్గిరాల మార్కండేయులు, సెక్రటరీ పోలకం చంద్రశేఖర్ ట్రెజరర్ అందే మురళి వరప్రసాద్ పాస్ట్ ప్రెసిడెంట్స్ కొత్త శ్రీనివాసరావు, కారంచేటి శివరామకృష్ణ పత్తి వెంకట సుబ్బారావు, ఏవి సురేష్ బాబు, బిబిహెచ్ జూనియర్ కాలేజ్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చల్లా వాసుదేవరావురావు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మొలకల గంగాధర్ రావు, ఉపాధ్యాయ సిబ్బంది రోటరీ సభ్యులు పాల్గొన్నారు

## అందుబాటులో పశువుల వ్యాధి నివారణ టీకాలు



**వేటపాలెం, జులై 22, ప్రభాతవార్త**

పందిళ్ళపల్లి పశువైద్యశాల ముందు నీలి నాలుక వ్యాధి నివారణకు సంబంధించిన టీకాలు హెచ్ ఎస్ వ్యాధి నివారణ టీకాలు అందుబాటులో ఉన్నాయని మరియు ఆడ దూడలు పుట్టే వీర్యం అందుబాటులో ఉందని పందిళ్ళపల్లి పశువుల వైద్యాధికారిణి శోభ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. జూన్, జూలై మాసముల నందు వర్షపాతం తక్కువగా ఉన్నందువలన గడ్డి సంరక్షణకు సంబంధించి పాడి రైతులకు పశు వైద్యులు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. పుల్లరి పాలెం పందిళ్ళపల్లి పరిధిలోగల వ్యవసాయదారులు ఈ అవకాశాలు వినియోగించుకోవలసినదిగా వైద్యాధికారిని తెలియజేశారు.

## వేగం పుంజుకున్న పల్నాడు- ప్రకాశం జలజీవన్ మిషన్ పనులు

- *40 శాతానికి పైగా పూర్తయిన ఇన్‌టేక్ వెల్స్- 200కి.మీ పైపులైన్ నిర్మాణం పూర్తి*
- *తాగునీటి ఎద్దడి ఎదుర్కొనే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి*
- *పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలిస్తామన్న పవన్ కళ్యాణ్*
- *జలజీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష*

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా అధిక ప్రాంతాలు తాగునీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొనే అవకాశం ఉందని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే పల్నాడు– ప్రకాశం లాంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. జలజీవన్ మిషన్, అమరజీవి జలధార పథకంలో భాగంగా పల్నాడు– ప్రకాశం ప్రాంతాల్లో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాల పనులు నిర్ణీత గడువులోపు పూర్తి కావాలని ఆదేశించారు. బుధవారం పల్నాడు– ప్రకాశం మెగా వాటర్ గ్రిడ్ పథకాల పనుల పురోగతిపై గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వివరించారు. రెండు మెగా ప్రాజెక్టుల అంచనా వ్యయం దాదాపు రూ.2,500 కోట్లు కాగా, అందుట రూ.1,290 కోట్ల ఆంచనా వ్యయంతో ప్రకాశం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో 593 ఆవాసాలకు తాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించిన ప్రకాశం మెగా వాటర్ గ్రిడ్ పథకానికి సంబంధించి ఇంటేక్ వెల్ నిర్మాణం పనులు 40 శాతానికి పైగా పూర్తయ్యాయి. 119 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి ప్లాంట్ పనులు, సంపులు, గ్రౌండ్ లెవల్ బ్యాలెన్స్ రిజర్వాయర్ పనులు పురోగతిలో ఉన్నాయి. ప్రకాశం వాటర్ గ్రిడ్ పథకం కింద ఇప్పటి వరకు 53 కిలోమీటర్ల మేర పైపులైన్ల నిర్మాణం పూర్తి చేసినట్టు వివరించారు. రూ.1,200 కోట్లతో చేపట్టిన పల్నాడు వాటర్ గ్రిడ్ పథకాన్ని 235 ఆవాసాలకు తాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించగా, ఇప్పటికే 152 కిలోమీటర్ల మేర పైపులైన్ నెట్వర్క్ పూర్తయింది. ఇన్‌టెక్ వెల్స్, రిజర్వాయర్‌లు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం పనులు కూడా పురోగతిలో ఉన్నట్టు తెలిపారు. ఇప్పటికే రూ.95 కోట్లు విలువ చేసే పనులు పూర్తి చేసినట్టు తాగునీటి సరఫరా విభాగం అధికారులు



వివరించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తాగునీటి సమస్యతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న పల్నాడు, ప్రకాశం ప్రాంతాల ప్రజలకు ఈ ప్రాజెక్టులు జీవనాధారంగా మారనున్నాయి. ఈ రెండు ప్రాంతాల్లో జల జీవన్ మిషన్ కింద చేపట్టిన అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు చాలా కీలకమైనవి. వీటి నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. నిర్ణీత గడువులోపు ఈ రెండు ప్రాజెక్టులను పూర్తి చేసి, లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలి. గ్రామాల మధ్య పైపు లైన్ల నిర్మాణం, అటవీ అనుమతులు లాంటి సమస్యలు ఉంటే తక్షణం పరిష్కరించుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయండి. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా నిర్మాణ కార్యకలాపాలను సాధ్యమైనంత వేగంగా ముందుకు తీసుకెళ్లాలి. భుజం శస్త్ర చికిత్స నుంచి పూర్తిగా కోలుకున్న



తర్వాత పనుల పురోగతిని పరిశీలించేందుకు క్షేత్ర స్థాయి పర్యటనలు చేపడతాను. స్వయంగా పనుల నాణ్యతను పరిశీలిస్తా. జల జీవన్ మిషన్ పనుల్లో అలసత్వానికి తావివ్వొద్దు. పల్నాడు, ప్రకాశం మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు పూర్తయితే ఈ రెండు ప్రాంతాల పరిధిలోని సుమారు 10 నియోజకవర్గాల పరిధిలో 16 లక్షల మందికి పైగా ప్రజలకు శాశ్వత తాగునీటి భద్రత ఏర్పడుతుందన్నారు.





6:6.qxd 7/22/2026 11:30 PM Page 1



## వైఎస్సార్‌సీపీ నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి



**గుడ్లూరు, జులై 22, ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కాలంలో ప్రభుత్వ రంగం ఆధ్వర్యంలో నిర్మించిన రామాయపట్నం పోర్టును కూటమి ప్రభుత్వం అత్యంత చౌకగా ప్రైవేటు పరం చేస్తుంటే కందుకూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో పాల్గొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ డిమాండ్ చేశారు. రామాయపట్నం పోర్టు భూములు ఇచ్చిన రైతులు ఆశలను తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వం రైతులకు మద్దతుగా నిలిచిన వైఎస్సార్ నేతలపై కేసులు పెట్టడం అత్యంత బాధాకరమైన విషయం అని అన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడలేని కూటమి భ్రుత్వం కేసులు పెట్టడం తప్ప ఇంకేమి చేయలేదని విమర్శించారు. స్థానిక యువకులకు 70 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ పోర్టు ఆందోళనలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బుర్రా మధుసూదన్‌యాదవ్, రామిరెడ్డి, ప్రతాప్‌కుమార్‌రెడ్డితో పాటుగా మరో ఐదుగురుపై వైఎస్సార్‌సీపీ నేతలపై ఆ రోజు కేసు నమోదు చేయడం జరిగింది. అయితే కూటమి నేతల ఒత్తిడి వలన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను కేసులు పెట్టి బెదిరించే ధోరణితో మరి కొంత మందిని టార్గెట్ చేస్తూ కేసులు నమోదు చేశారు.ఈ రోజుమరి కొంత మంది వైఎస్సార్ పార్టీ నాయకులను పిలిపించి కేసులో చేర్చడం జరిగింది.ఈ రోజు హాజరైన వారిలో కాపులూరి కృష్ణ, అనుములు లక్ష్మీ నరసింహం,గణేశం గంగిరెడ్డి, షేక్ రఫీ, గొర్ల రమేష్, వెలిచెర్ల ధన కోటేశ్వరరావు, బిల్లారమణయ్య,కాపులూరి మధుసూదన్, దామా రమేష్, నల్లమోతుచంద్రమౌళి,అప్పనబోయిన రాజేష్, చేపల బాలాజీ, కానాల శివ ప్రసాద్, షేక్ నయుమ్, మల్లిఖార్జునరెడ్డి, షేక్ కరీం తదితరులు ఉన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసిన ట్రస్టు అధ్యక్షులు హనుమంతరావు



**గుడ్లూరు, జులై 22, ప్రభాతవార్త**
గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామ బస్టాండ్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ పంచముఖ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం ట్రస్టు అధ్యక్షులు ఆలూరి వెంకట హనుమంతరావు మంగళవారం దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని నెల్లూరులో ఆయన నివాసంలో కలిశారు. పంచముఖ ఆంజనేయస్వామి వారి ఆలయ నిర్మాణం కోసం టీటీడీ నుంచి నిధులు మంజూరు చేయాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ట్రస్టు అధ్యక్షులు హనుమంతరావు కోరారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఇచ్చిన లెటర్‌ను స్వయంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి మంగళవారం ఆయన నివాసంలో కలిసి అందజేశారు. శ్రీ రామనామ శాలువాతో మంత్రి ఆనంను ట్రస్టు అధ్యక్షులు హనుమంతరావు సత్కరించారు. అనంతరం పంచముఖ ఆంజనేయస్వామి వారి క్యాలెండర్‌ను మంత్రికి అందజేశారు. ఆలయ నిర్మాణ విశేషాలను అడిగి తెలుసుకున్న రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రకాశం జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్‌కు తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఆలయాల నిర్మాణాలకు తగిన ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా మంత్రి ఆనం తెలిపారు. చెమిడిదపాడు శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వారి ఆలయం నిర్మాణం కోసం అవసరమైన పూర్తి నిధులను నిబంధనల మేరకు టీడీపీ నుంచి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. 80 శాతం నిధులు టీడీపీ నుంచి మంజూరు అయితే 20 శాతం ఆలయ నిర్వాహక కమిటీ భరించాలని తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షులు హనుమంతరావు మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకొనుటకు ప్రకృతి వ్యవసాయ విధానాలు చేపట్టాలి



**హనుమంతునిపాడు, జులై 22, ప్రభాతవార్త**
ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా ఖరీఫ్ సీజన్లో సాగు చేయు రైతులు వరి పంటకు ఆగష్టు 15వ తేదీ లోపు కంది, సజ్జ, మినుము, అలాగే ఎండు మిరప రైతులు జులై 31వ తేదీ లోపు స్వయంగా లేదా కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా పంటల భీమా కొరకు తప్పక నమోదు చేయించుకోవాలని బుధవారం కూటగుండ్ల, ముప్పాళ్ళపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయాధికారి రవికుమార్ తెలియజేశారు. ఎల్‌నినో అనేది సముద్ర ఉపరిత ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి మించి పెరగడం వల్ల ఏర్పడే వాతావరణ పరిస్థితి అని, దీని ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు ఏర్పడి సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదు అని వ్యవసాయ దిగుబడులపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు అన్నారు. అందువలన తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవడం, సూక్ష్మనీటి సాగు పద్ధతులను పాటించడం, వర్షపు నీటిని నిల్వ చేసేలా ఫారంపాండ్ లను ఏర్పాటు చేసుకోవడంతో పాటు ప్రకృతి వ్యవసాయం విధానాలను అనుసరించినట్లయితే ఎక్కువ కాలం నేలలో తేమను నిల్వ ఉంచుకోవచ్చున్నారు. పచ్చిరొట్ట ఎరువుల వినియోగం, పలు రకాల కషాయాల తయారీ, ఉపయోగాలు రైతులకు తెలిపారు. అవసరమైతేనే సూచించిన మోతాదులో రసాయన ఎరువులు, పురుగు మందులు మెలుకువతో వినియోగించాలన్నారు. అలాగే మార్కెట్లో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలు, కందులు, మినుములు, అలసందలు సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రసూల్, వీఏఏ కాశి, శ్రీనివాస్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## పొగాకు కొనుగోలుకు వెయ్యి కోట్లు కేటాయించాలని 22న బైక్ ర్యాలీ

**నాగులుప్పలపాడు, జులై 22, ప్రభాతవార్త**
పొగాకు కొనుగోలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెయ్యి కోట్లు కేటాయించాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ గురువారం నుండి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జే.జయంతిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగష్టు నెల వస్తున్నప్పటికి రైతుల వద్ద ఉన్న వర్జీనియ పొగాకు అమ్ముడు పోక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎగుమతులు లేక వ్యాపారస్తులు నోబిడ్ పేరుతో వెనక్కి పంపుతూ కొనుగోలు చేయకపోవడంతో పాటు ధరలు కూడా తగ్గించారన్నారు. దాంతో పొగాకు రైతులు బ్యారన్‌కి 3 నుంచి రూ.5లక్ష లవరకు నష్టపోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వమే వెయ్యి కోట్లు కేటాయించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చేపట్టిన బైక్‌ర్యాలీ 23వ తేదీన ఒంగోలు మండలం కరవదిలో ఉదయం 7 గంటలకు ప్రారంభమై నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామం 8.30గంటలకు చేరకుంటుందన్నారు. 9 గంటలకు చీర్వానుప్పలపాడు, 11గంటలకు నాగులుప్పలపాడు మీదుగా నిడమానూరు చేరుకొని అక్కడ భోజన విరామం తర్వాత మద్దిపాడు మండలం బూరేపల్లి, గుండ్లాపల్లి, తెల్లపాడు మీదుగా రాత్రికి దొడ్డవరంకు చేరుకుంటుందని తెలిపారు. పొగాకు కొనుగోలు చేసే వరకు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమం ఆగదన్నారు. అందుకు వెయ్యి కోట్లు కేటాయించాలని కోరుతూ చేపట్టిన బైక్ ర్యాలీలో పొగాకు రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రాపర్లలో పర్యటించి జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి



**నాగులుప్పలపాడు, జులై 22, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలంలోని రాపర్ల గ్రామంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి బుధవారం పర్యటించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. మద్దిరాల, ముప్పాళ్ళ, రాపర్ల సచివాలయాలను సందర్శించారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, సబ్ డివిజన్స్, సర్వే నంబర్ల లోపాల సవరణ తదితర అంశాలపై ఆరా తీశారు. స్థానిక రైతులతో ఆమె మాట్లాడారు. అదే విధంగా ఎం.ముప్పాళ్ళ గ్రామసచివాలయాన్ని పరిశీలించారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, సర్వే శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఫ్యాక్టరీ యజమానులు భద్రతా నియమాలు పాటించాలి



**మార్టూరు, జులై 22, ప్రభాతవార్త**
గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు భద్రతా నియమాలను పాటించాలని డీఎస్పీ చంద్రమౌళి సూచించారు. బుధవారం మార్టూరులోని చుట్టు పక్కల పరిసరాల్లో నిర్వహించబడుతున్న గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులతో స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఫ్యాక్టరీల్లో పని చేసే వివిధ రాష్ట్రాలకు సంబంధించిన వర్కర్స్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఫ్యాక్టరీలో పని చేసే కార్మికులు ఐడెంటిటీ, వారి యొక్క ఆరోగ్య భద్రత, వారికి జీవన ప్రమాణాలు మెరుగుపరచటం, పని చేసే సమయంలో వారికి ప్రమాదవశాత్తు ఎలాంటి ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, జాగ్రత్తలు పాటించని యజమానులపై తీసుకోవాల్సిన చర్యలపై సూచించారు.

## మిషన్ హరితోదయతో పచ్చదనానికి శ్రీకారం శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో అవగాహన ర్యాలీ

**మార్కాపురం, జూలై 22, ప్రభాతవార్త**
మార్కాపురంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో బుధవారం మిషన్ హరితోదయ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం ఎంఈఓ2 శర్వాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మొక్కలు నాటించి పచ్చదన పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ,చెట్ల ప్రాధాన్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఆదినారాయణ మాట్లాడుతూ చెట్లు మన జీవనాధారమని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. ఎంఈఓ శర్వాణి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా చెట్ల ఆవశ్యకతను తెలియజేస్తూ విద్యార్థులు పట్టణంలో భారీఅవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆదినారాయణ, ఏజీఎం అంజయ్య, ఆర్ఐ సురేంద్ర, కోఆర్డినేటర్ వీరాంజనేయులు, డీన్ ఆదినారాయణ రెడ్డి, ఏఓ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## యానాదుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన యానాదుల యూత్ ఫెడరేషన్

**చీరాల, జులై 22, ప్రభాతవార్త**
యానాదుల(గిరిజన) సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతూ యానాదుల యూత్ ఫెడరేషన్ నాయకులు బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు యందేటి వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం కలెక్టరేట్‌కు చేరుకున్న నాయకులు, చేపల వేటను ప్రధాన జీవనోపాధిగా కొనసాగిస్తున్న యానాదులకు మత్స్యకార గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. అలాగే వారికి ప్రత్యేక మత్స్యకార సహకార సంఘాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యకార యానాదులకు ప్రమాద బీమా వర్తింపచేసి ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని, మత్స్యకార మరణానంతర ప్రయోజనాలు యానాదులకు కూడా వర్తింపచేయాలని కోరారు.అదే విధంగా ప్రతి గ్రామంలోని కాలువలు, చెరువులు, గుంటల్లో చేపలవేట చేసుకునేందుకు అనుమతులు కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించి యానాదులకు ప్రత్యేక మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేయడం, గుర్తింపు కార్డులు జారీ చేయడం వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఫెడరేషన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా చైర్మన్ కొమరగిరి వెంకట ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గందళ్ల నరేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఇండ్ల సుధాకర్, పల్నాడు జిల్లా చైర్మన్ కందుకూరి శేషయ్య, పల్నాడు జిల్లా అధ్యక్షుడు పొట్లూరి శివయ్య, గుంటూరు జిల్లా కోశాధికారి పొట్లూరి అశోక్, ఉపాధ్యక్షుడు తలపల తిరుపతిరావు, కర్లపాలెం మండల నాయకులు ఇండ్ల కొండలు,చలంచర్ల కొండలు,యాకసిరి కోటయ్య, సాయిబాబు,పొట్లూరి శ్రీను తదితరులో పాల్గొన్నారు.





## జగన్‌ను కలిసిన వైసీపీ ఇన్‌చార్జ్ బుర్రా

### - కందుకూరు పరిస్థితులుపై వివరణ



**కందుకూరు జూలై 22, ప్రభాతవార్త**
కందుకూరు వైసీపీ ఇన్‌చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ బుధవారం తాడేపల్లిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను కలిశారు.నియోజకవర్గంలో నెలకొన్న పొగాకు రైతు సమస్య,రామాయపట్నం ప్రైవేటీకరణ సమస్యలపై జరుగుతున్న ఉద్యమాలను ఆయనకు వివరించారు.చలో రామాయపట్నం కార్యక్రమంలో వైసీపీ నాయకులపై నిర్బంధం ప్రయోగించారని వివరించారు.దానిని సైతం ఎదుర్కొన్న వైసీపీ శ్రేణులు వేలాదిగా పోర్టు ముట్టడి కార్యక్రమానికి హాజరైనారన్నారు. ఈ నేపథ్యంలో 20 మందిపై పోలీసులు వీఆర్వో ద్వారా తప్పుడు రిపోర్టు తీసుకొని కేసులు కట్టారని జగన్‌కు వివరించారు.ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలను నిత్యం ఆరా తీస్తున్నట్లు తెలిపారు.పార్టీ కార్యక్రమాలుతో పాటు పొగాకు రైతుకు గిట్టుబాటు ధర పోరాటంలో గాని,రామాయపట్నం పోర్టు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో గాని క్రియాశీలకంగా వ్యవహరిస్తుండడం గమనిస్తున్నట్లు వివరించినట్లు సమాచారం. ఈ విషయంలో అవసరమైతే పార్టీ సెంట్రల్ ఆఫీస్ నుంచి కార్యాచరణ ప్రకటిస్తామని భరోసా ఇచ్చినట్లు సమాచారం.ప్రభుత్వం దిగి రాకపోతే కందుకూరు ప్రాంతానికి వచ్చి రామాయపట్నం పోర్టు రైతులు, యువకులకు న్యాయం జరిగే వరకూ పోరాడుదామని,పొగాకు రైతుల సమస్యపై కందుకూరు కూడా వస్తానన్నట్లు సమాచారం.

## గవినివారిపాలెం, వాడరేవు గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**చీరాల, జులై 22, ప్రభాతవార్త**
గవినివారిపాలెం, వాడరేవు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి పి.నిర్మలాదేవి మాట్లాడుతూ ప్రతి నాన్ వన్ బి ఉన్న రైతులు తమ డాక్యుమెంట్లను గ్రామ వ్యవసాయ సహాయునికి అందజేసినట్లయితే ఏపీఏఐఎంఎస్ యాప్‌లో ఎంటర్ చేసి యూరియా, డీఏపీ లను అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం వందనం మాట్లాడుతూ ప్రతి రైతు రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ పదార్థాలను ఉపయోగించి వ్యవసాయం చేయాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అధిక ఉష్ణోగ్రతలను తట్టుకోవడానికి ఆవు, పేడ మూత్రం ఇంగువ ద్రావణం తయారు చేసి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో కవిత, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన వార్డులు, గ్రామాలే లక్ష్యం

### - చీరాల మున్సిపాలిటీ నందు 2 పారిశుధ్య ట్రాక్టర్ల ప్రారంభం



**చీరాల, జులై 22, ప్రభాతవార్త**
చీరాల మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య పనుల కోసం కేటాయించిన నూతన 2 ట్రాక్టర్లను ప్రారంభించిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పట్టణంలో పారిశుధ్య వ్యవస్థను బలోపేతం చేయడం, చెత్త రహిత వార్డులు/ గ్రామాలు తీర్చిదిద్దడమే మన ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. ఈ ట్రాక్టర్ల ద్వారా ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి, వార్డులు/ గ్రామాలను ఆరోగ్యవంతంగా ఉంచేందుకు వీలవుతుందని, మన ఊరు– మన ఆరోగ్యం అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మున్సిపల్ కమీషనర్ జోసెఫ్ డేనియల్, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మాజీ మున్సిపల్ చైరక్మన్ మీంచాల సాంబశివరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, చీరాల పట్టణ తెలుగుదేవ: పార్టీ అధ్యక్షుడు దోగుబత్తి వెంకట సురేష్, ఏఎంసీ వీసీ ఎంఆర్ఎఫ్ రమేష్, సిద్ది బుజ్జేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

## పర్చూరులో నాలుగు వెటర్నరీ కేంద్రాలకు సొంత భవనాలు



**పర్చూరు, జులై 22, ప్రభాతవార్త**
పర్చూరు నియోజకవర్గంలోని 4 పశువైద్య కేంద్రాలకు రూ.1.25 కోట్లతో నూతన భవనాలు మంజూరయ్యాయి. పర్చూరు వెటర్నరీ ఆసుపత్రికి రూ.35 లక్షలు, కోనంకి, పునూరు, కారంచేడు వెటర్నరీ డిస్పెన్సరీలకు రూ.30లక్షలు కేటాయించారు. ఈ భవనాల నిర్మాణంతో పాడి రైతులు, పశు పోషకులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో పాడిరైతులు, పశుపోషకులకు పశు వైద్య కేంద్రాలు ఎంతో కీలకమైనవని, పశువుల ఆరోగ్యం మెరుగుపడితే పాల ఉత్పత్తి పెరగడంతో పాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలి



**పర్చూరు, జులై 22, ప్రభాతవార్త**
కారంచేడులో ఎస్సై ఖాదర్ భాషా డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల నివారణపై ప్రజలకు బుధవారం అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. నేటి యువత మాదక ద్రవ్యాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని పేర్కొన్నారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండి అనుమానస్పద వ్యక్తులు, మాదక ద్రవ్యాల విక్రయాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

## అర్ధవీడు ఎంఈవోల సస్పెన్షన్ వెంటనే రద్దు చేయాలి

### - రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఎర్రయ్య



**మార్కాపురం, జూలై 22, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లా అర్ధవీడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సంఘటన నేపథ్యంలో మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు) ఇద్దరిపై విధించిన సస్పెన్షన్‌ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఎర్రయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపకుండానే అధికారులను సస్పెండ్ చేయడం సరైన చర్య కాదన్నారు. వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని బాధ్యులపై మాత్రమే చర్యలు తీసుకోవాలని, నిర్దోషులైన అధికారులను బలిపశువులుగా చేయడం సరికాదని పేర్కొన్నారు. విద్యాశాఖలో విధులు నిర్వర్తిస్తున్న అధికారుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా తీసుకునే నిర్ణయాలు విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. సహజ న్యాయ సూత్రాలను పాటిస్తూ సమగ్ర విచారణ అనంతరం మాత్రమే చర్యలు ఉండాలని సూచించారు. అర్ధవీడు ఎంఈఓల సస్పెన్షన్ ఉత్తర్వులను ప్రభుత్వం తక్షణమే రద్దు చేసి, వారికి న్యాయం చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం తరఫున ఆయన విజ్ఞప్తి చేశారు.

## కర్ర మోద్దుల ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

### - ఇద్దరు మహిళలకు గాయాలు.. రిమ్స్‌కు తరలింపు





**సింగరాయకొండ, జూలై 22, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని బాలయోగినగర్ సర్కిల్‌లో ఆర్టీసీ బస్సు,కర్ర మోద్దుల ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడిన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. గాయపడిన వారిని స్థానికులు, 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే సింగరాయకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఒంగోలు నుంచి కందుకూరు వెళ్తున్న ఏపీ 27 టీవై 7028 నంబరు గల ఆర్టీసీ బస్సు, కందుకూరు నుంచి సింగరాయకొండ వైపు కర్ర మోద్దులతో వెళ్తున్న ఏపీ 40 జేయూ 4927 నంబరు గల ట్రాక్టర్‌ను బాలయోగినగర్ సర్కిల్ మలుపు వద్ద ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న కందుకూరు శ్రీనగర్ కాలనీకి చెందిన దార్ల సునంద (42) తలకు తీవ్ర గాయమైంది. మాల్యాద్రినగర్‌కు చెందిన కోటేటి అంజని కుమారికి స్వల్ప గాయాలయ్యాయి. మరికొందరు ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరిలో స్వల్ప గాయాలైన వారిని 108 సహాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం నిమిత్తం రిమ్స్ హాస్పటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న సింగరాయకొండ ఎస్సై సుధీర్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆయన ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ లింగం, పోలీసు సిబ్బంది ట్రాఫిక్‌ను సక్రమంగా పునరుద్ధరించారు. ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి

### - 14 మంది అరెస్టు - రూ.1.02 లక్షలు స్వాదీనం



**కందుకూరు జూలై 22,ప్రభాతవార్త**
మండలంలోని పలుకూరు గ్రామశివార్లలో జరుగుతున్న పేకాట శిబిరంపై బుధవారం పోలీసులు దాడిచేశారు.కందుకూరు డీఎస్పీ సిహెచ్ వి.బాలసుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో సీఐ అన్వర్ బాషా నేతృత్వంలో రూరల్ పోలీసులు సంఘటనా స్థలంపై దాడి చేశారు.కోతముక్క ఆడుతున్నటువంటి 14 మందిని అదుపులోకి తీసుకున్నారు.రూ.1,02లక్షల నగదు,14 మొబైల్ ఫోన్స్‌తోపాటు 10 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకొన్నారు. నిందితులును కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పేకాట,కోడి పందెములు తదితర అసాంఘిక చర్యలు పాల్పడితే కఠిన చర్యలుంటాయన్నారు.

## ఆయా పోస్టులకు ధరఖాస్తు చేయండి

**కందుకూరు జూలై 22 ప్రభాతవార్త**
కందుకూరు ఐసీడీఎస్ పరిధిలోని దివివారిపాలెం,మోపాడు–1,వలేటివారిపాలెం మండలంలోని రామచంద్రాపురం, పోకూరు–1 సెంటర్‌లలో జనరల్ కేటగిరీల్లో ఖాళీగా ఉన్న 4 ఆయా పోస్టులకు ఆగస్టు 1వ తేదీలోపు అర్హత,ఆసక్తిగల అభ్యర్థులు ధరఖాస్తుచేయాలని సీడీపీవో కె.ఉషారాణి తెలిపారు.
స్థానిక వివాహితులై 21నుంచి 35ఏళ్లలోపు వయస్సు కలిగిన మహిళలై ఉండాలన్నారు. 10వ తరగతి పాసై ఉండాలని తెలిపారు.తగిన విద్యార్హతలేనిపక్షంలో 9వ తరగతి అభ్యర్థులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు.ప్రభుత్వ నిబంధనలమేరకు ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.7వేలు గౌరవవేతనం చెల్లించనున్నట్లు ఉషారాణి తెలిపారు.

## రోడ్డుప్రమాదంలో కందుకూరు ఆర్‌పీ



**కందుకూరు జూలై 22, ప్రభాతవార్త**
శింగరాయకొండ టౌన్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డుప్రమాదంలో కందుకూరు పట్టణానికి చెందిన పొదుపు మహిళలు ఆర్‌పీలు గాయపడ్డారు. పొదుపు సంఘాల ఆడిట్ పనినిమిత్తం తగిన రికార్డులతో డీసీవో కార్యాలయంలో సమర్పించు నిమిత్తం కందుకూరు మెప్మాకుచెందిన పలువురు ఆర్‌పీలు ఒంగోలు పోయి తిరిగి బస్సులో వస్తుండగా మార్గమద్యంలో శింగరాయకొండ వద్ద ట్రాక్టర్‌తో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కందుకూరు శ్రీనగర్‌కి చెందిన సుమ అనే ఆర్‌పీ తలకు బలమైన గాయాలైనాయి.ఈమెను మెరుగైన వైద్యచికిత్సనిమిత్తం ఒంగోలు రిమ్స్‌కి తరలించారు.మిగిలిన వారికి స్వల్పగాయాలైనట్లు సమాచారం.ఈ సంఘటనను సీఎంఎం ఫణికుమారితోపాటు పలువురు మహిళా నేతలు పరామర్శించారు. తమ ఆవేదనను వ్యక్తంచేశారు. గత 4నెలలుగా ఆర్‌పీలకు జీతాలు చెల్లించలేదు. అయినా అప్పో సప్పో చేసికుటుంబాలు గడుపుతున్నారు. ఈ నేపద్యంలో ఈ ప్రమాదం చోటుచేసుకోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురువుతున్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు. క్షతగాత్రులకు దాతలు ఆర్థిక భరోసా కల్పించాల్సిన ఆవశ్యకతలను పలువురు గుర్తుచేస్తున్నారు.

## వార్త విలేకరికి పితృ వియోగం



**గిద్దలూరు, జూలై 22 ,ప్రభాతవార్త**
గిద్దలూరు మండల వార్త విలేకరి రమేష్‌కు పితృ వియోగం కలిగింది. ఆయన తండ్రి కొండయ్య (61) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో మృతి చెందారు. కొండయ్య మృతి పట్ల పలువురు పాత్రికేయులు, స్నేహితులు, స్థానిక ప్రముఖులు సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

7:7.qxd 7/22/2026 11:33 PM Page 1



# డిప్యూటీ విద్యాశాఖ అధికారిగా ప్రగడ శ్రీనివాసులు



మార్కాపురం, జూలై 22, ప్రభాతవార్త
పెద్దారవీడు మండల విద్యాశాఖ అధికారిగా (ఎంఈఓ) సమర్థవంతంగా సేవలందిస్తున్న ప్రగడ శ్రీనివాసులు మార్కాపురం డివిజన్ డిప్యూటీ విద్యాశాఖ అధికారిగా (డిప్యూటీ ఈఈఓ) నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ సుబ్బారావు తెలిపారు. పెద్దారవీడు మండలంలో విద్యారంగ అభివృద్ధికి ప్రగడ శ్రీనివాసులు విశేషంగా కృషి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యత పెంపు, విద్యార్థుల హాజరు శాతం మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, బోధనఅభ్యసన ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే ఉపాధ్యాయులతో సమన్వయం కొనసాగిస్తూ ప్రభుత్వ విద్యా కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎం. సుధాకర్, తుంబేటీ శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, మునగాల చంద్ర శేఖర్ రెడ్డి, వీరారెడ్డి తదితరులు ప్రగడ శ్రీనివాసులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నూతన బాధ్యతల్లో మరిన్ని విజయాలు సాధించి మార్కాపురం డివిజన్ విద్యారంగ అభివృద్ధికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# నర్సిరెడ్డిపల్లిలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై శిక్షణ



కంభం, జూలై 22, ప్రభాతవార్త
మండలంలోని నర్సిరెడ్డిపల్లె గ్రామంలోని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారి దేవేంద్రగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో డి దేవేంద్ర గౌడ్ మాట్లాడుతూ పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా నూనె గింజలు, పప్పుధాన్యాలు, చిరు ధాన్యాలు వంటి పంటలను ఎంచుకోవాలని, తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. పొగాకు పంట సాగు వల్ల రైతులకి, భూమికి, పర్యావరణానికి అనేక నష్టాలు ఉన్నాయని, అధిక ఖర్చులు, భూసారం తగ్గిపోవడం, మార్కెట్ అనిశ్చితి వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. కంది, మినుము, పెసర వంటి పప్పుధాన్యాల పంటలను ప్రభుత్వం స్వయంగా మద్దతు ధరలతో కొనుగోలు చేస్తుందన్నారు. కావున రైతులు పప్పుధాన్యాలు, చిరుధాన్యాల సాగు వైపు మొగ్గుచూపాలని సూచించారు. నూనె గింజల పంటలు సాగు చేయడం వల్ల మానవ ఆరోగ్యానికి, వ్యవసాయ రంగానికి అత్యంత ఉపయోగకరమన్నారు. పంట మార్పిడి పద్ధతిలో సాగు చేయడం వల్ల నేల సారం పెరిగి, వీటి వేర్లు భూమిలోని నత్రజనిని స్థిరీకరించి, తదుపరి పంటలకు బలస్థాయిని, నూనె తీయగా మిగిలిన పిప్పి భూమిలో వేసినట్లయితే మొక్కలకు అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏ సాయి, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

**- వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా**



రాచర్ల, జూలై 22 ,ప్రభాతవార్త
మండలంలోని రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహబూబ్ బాష అన్నారు. మండలంలోని చోళవీడు, చిన్నగానిపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన రైతులతో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులు పంటల సాగు, నష్టపరిహారంపై అవగాహన కల్పించాలన్నారు. ఆరుతడి పంటలు వేసుకోవాలని, ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని, బోర్లలో ఉన్న కొద్దిపాటి నీటిని డ్రిప్ పద్ధతి ద్వారా పంటకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు తాము వేసిన పంట నష్టపోకుండా పరిహారం పొందేందుకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఆయన సూచించారు. పురుగుల నివారణకు 50 శాతం సబ్సిడీపై మందులు అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో ఏఏలు నవీన్, మహమ్మద్ నూర్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా విద్యాలయాన్ని తనిఖీ చేసిన విద్యాశాఖ డైరెక్టర్ చెన్నకేశవులు



రాచర్ల, జూలై 22, ప్రభాతవార్త
రాచర్లలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ గోన చెన్నకేశవులు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పరిసరాలను, తరగతి గదులను పరిశీలించారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ పాఠశాల లో చదివే బాలికలను సొంత బిడ్డల్లా చూసుకోవాలని సూచించారు. బాలికలకు అందుతున్న వసతుల గురించి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం మెనూ పరిశీలించి బాలికలతో కలిసి భోజనం చేశారు. రికార్డులు పరిశీలించి పక్కగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు.

# లోకోస్ యాప్ అమలుపై జిల్లా స్థాయి శిక్షణ

**- సభ్యులు, సంఘాల డేటా నమోదును వేగవంతం చేయాలి**

**- పిడి బి శివన్నారాయణ**



మార్కాపురం, జూలై 22, ప్రభాతవార్త
మార్కాపురం జిల్లా స్థాయిలో ఎన్ఆర్ఎల్యం (వెలుగు–డీఆర్డీఏ) ఆధ్వర్యంలో లోకోస్ (లోకోస్ ) యాప్‌పై మండల సమాఖ్య వీఓఏలకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వెలుగు–డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బి. శివన్నారాయణ మాట్లాడుతూ ప్రతి మండల సమాఖ్యలోని వీఓఏలు సభ్యులు, గ్రామ సంఘాలకు సంబంధించిన సమాచారాన్ని లోకోస్ యాప్‌లో పూర్తిస్థాయిలో నమోదు చేయాలని సూచించారు. డేటా నమోదు ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి, సంఘాల కార్యకలాపాలను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అడిషనల్ పీడీ సి. నీలకంఠారెడ్డి మాట్లాడుతూ 2026 మార్చి 31 నాటికి ఉన్న గ్రామ సంఘాల లావాదేవీలను కట్‌ఆఫ్ డేటాగా తీసుకుని లోకోస్ వీఓ యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. డిపిఎం కె లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ సంఘాల లావాదేవీలను 2026 జూన్ నెల వరకు కట్‌ఆఫ్ డేటాగా తీసుకుని యాప్‌లో నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ రెండు రోజుల శిక్షణకు ఎల్‌సీలు ఎం వెంకిరెడ్డి, షేక్ జిలానీ, కే రంగనాయకులు శిక్షకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో మార్కాపురం ఏపీఎం డి పిచ్చయ్య, జిల్లాలోని 21 మండలాల ఏపీఎంలు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారుల సూచనలు






కనిగిరి, జులై 22, ప్రభాతవార్త
కనిగిరి మండలంలోని పోలవరం, చిన్న ఇర్లపాడు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల వద్ద వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్, మండల ఉద్యాన అధికారి పి. విష్ణుప్రియ, గ్రామ వ్యవసాయ సహాయకుడు డి. రామిరెడ్డి, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు రైతులు సాగు చేసిన సజ్జ పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పంట యాజమాన్యంపై పలు సూచనలు చేశారు. మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ మాట్లాడుతూ సజ్జ పంటలో కలుపు నివారణకు విత్తిన 24 నుంచి 48 గంటల్లోపు ఎకరానికి 400 నుంచి 600 గ్రాములు అట్రాజిన్ పొడి మందును వినియోగించాలని సూచించారు. అలాగే పంట 20 నుంచి 25 రోజుల దశలో ఎకరానికి 400 గ్రాముల 2-4 డి సోడియం సాల్ట్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే కలుపు మొక్కలను సమర్థవంతంగా నివారించవచ్చని వివరించారు. వ్యవసాయశాఖ అభివృద్ధి చేసిన ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా డీఏపీ, యూరియా ఎరువుల పంపిణీ పారదర్శకంగా జరుగుతోందని తెలిపారు. రైతులు తమ స్మార్ట్‌ఫోన్‌లోనే తమ సాగు విస్తీర్ణానికి ఎన్ని బస్తాల ఎరువులు మంజూరయ్యాయో తెలుసుకోవడంతో పాటు ఎరువుల బుకింగ్, సేకరణ ప్రక్రియను కూడా సులభంగా నిర్వహించుకోవచ్చని చెప్పారు. ఎరువుల కొరత, అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో ఈ యాప్ కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మండల ఉద్యాన అధికారి పి. విష్ణు ప్రియ మాట్లాడుతూ ఉద్యాన శాఖ అమలు చేస్తున్న బిందు సేద్యం, మల్చింగ్, ఉద్యాన పంటల అభివృద్ధి, సబ్సిడీ పథకాలు తదితర ప్రభుత్వ ప్రోత్సాహక కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. అర్హులైన రైతులు ఉద్యాన శాఖ కార్యాలయాన్ని సంప్రదించి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.

# మార్కాపురం వార్త



## 25న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

**- పీఏసీఎస్ చైర్మన్ అద్దంకి రంగబాబు**



కనిగిరి, జులై 22, ప్రభాతవార్త
కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 25న కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్ లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల శిబిరం నిర్వహించ నున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ అద్దంకి రంగబాబు తెలిపారు. జనసేన చారిటబుల్ ట్రస్టు, కిమ్స్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించే ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా రక్తపోటు, మధుమేహ పరీక్షలతో పాటు మహిళలకు పాప్ స్మియర్, మామోగ్రఫీ పరీక్షలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందించడమే ఈ శిబిరం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కనిగిరి పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని రంగబాబు కోరారు. ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో హాజరై క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## అమెరికా వాణిజ్య ఒప్పందాల రద్దు కోరుతూ రైతుల ధర్నా



పర్చూరు, జులై 22, ప్రభాతవార్త
అమెరికాతో కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం కారంచేడు ఎమ్మార్వో కార్యాలయం వద్ద రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. కేంద్రప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. రైతుల ప్రయోజనాలకు విరుద్ధమైన వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ రంగాన్ని రక్షించే విధానాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. విదేశీ దిగుమతుల కారణంగా దేశీయ వ్యవసాయఉత్పత్తులకు ధరలు పడిపోకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వ్యాపారస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

మార్టూరు, జులై 22, ప్రభాతవార్త
వ్యాపారస్తులు తమ దుకాణాలు, హోటళ్ళు, రెస్టారెంట్లు, దాబాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మార్టూరు ఎస్సై యార్లగడ్డ శ్రీనివాసరావు సూచించారు. బుధవారం మార్టూరు పరిధిలోని రెస్టారెంట్లు, దాబాలు, హోటల్స్, చిన్న చిన్న దుకాణాల వ్యాపాస్తులతో ఎస్సై సమావేశం నిర్వహించి మాట్లాడారు. జాతీయ రహదారిపై ఎలాంటి వాహనాలు ఆపకుండా ట్రాఫిక్‌కు ఎలాంటి అవరోధం కలగజేయకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజురాత్రి 11 గంటలకు షాపులు మూసి వేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు వీలుగాచర్యలు తీసుకోవాలని, లేని పక్షంలోవారిదుకాణాల వల్లఏమైనా అవాంఛనీయ సంఘటన జరిగినట్లయితే వారిపైచర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# వసతి గృహాల్లో నాణ్యమైన విద్యే లక్ష్యం

**- అడ్మిషన్లు, ఉత్తీర్ణత శాతం పెంచాలి - కలెక్టర్ విజయ సునీత**



మార్కాపురం, జూలై 22, ప్రభాతవార్త
జిల్లాలోని అన్ని సంక్షేమ శాఖల వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో అడ్మిషన్లు, ఉత్తీర్ణత శాతం పెంపుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె సంక్షేమ శాఖల వసతి గృహాల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల మెనూ, ఆహార నాణ్యతపై ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. హాస్టల్ సిబ్బంది విద్యార్థుల ప్రవర్తనపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించి వారిని క్రమశిక్షణతో తీర్చిదిద్దాలని చెప్పారు. వసతి గృహాల్లో పారిశుద్ధం, తాగునీటి వసతి, ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఏఎస్ డబ్ల్యూఓలు క్రమం తప్పకుండా హాస్టళ్లను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా లీప్ యాప్ డౌన్‌లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ఏడాదికంటే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం పెరిగేలా అధికారులు కృషి చేయాలని, ఐవీఆర్ఎస్ సర్వేలో ప్రజల సంతృప్తి స్థాయి తగ్గిందని, దానిని మెరుగుపరచాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, విద్యార్థుల పట్ల అశ్రద్ధ ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, డీఈఓ సుబ్బారావు, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మా నాయక్, బీసీ సంక్షేమశాఖ అధికారి నిర్మల జ్యోతి, గిరిజన సంక్షేమశాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 27 నుంచి ఇంటింటి ప్రచారానికి సిద్ధం కావాలి

**- కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



మార్కాపురం, జూలై 22, ప్రభాతవార్త
మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మార్కాపురం పట్టణంలో మార్కాపురం పట్టణ, మార్కాపురం మండల, తర్లుపాడు మండలాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 27వ తేదీ నుంచి నిర్వహించనున్న కూటమి ప్రభుత్వ రెండేళ్ల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా నాయకులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ప్రజలకు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగావివరించి, సమన్వయంతో ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రచార కార్యక్రమంలో ప్రతి నాయకుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజలకు ప్రభుత్వ పనితీరును చేరవేయాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మార్కాపురం పట్టణం, మార్కాపురం మండలం, తర్లుపాడు మండలాలకు చెందిన కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కస్టమర్ కేర్, ట్రాయ్ అధికారుల మంటూ ఫోన్లు

**- ఫోన్ ఫార్వర్డింగ్ స్కాంపై బి అలర్ట్ కొత్త తరహా సైబర్ మోసాలపై ప్రజలకు, పోలీసులకు హెచ్చరిక**




పెద్దదోర్నాల, జులై 22, ప్రభాతవార్త
కస్టమర్ కేర్ ప్రతినిధులు, ట్రాయ్(టీఆర్ఏఐ) అధికారులు లేదా టెలికాం సంస్థల అధికారులమంటూ కొత్త తరహా ఫోన్ ఫార్వార్డింగ్ స్కాంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. స్కామర్లు మీ సొమ్ము త్వరలో బ్లాక్ అవుతుంది. నీ మొబైల్ నెంబర్‌పై ఫిర్యాదు ఉంది. నెట్‌వర్క్ సమస్యను పరిష్కరించాలంటే ఈ కోడ్ డయల్ చేయండి అంటూ నమ్మించి 21 వంటి ఫార్వర్డ్ కోడ్‌లను డయల్ చేయిస్తారు. దీంతో బాధితుడి ఫోన్ కాల్స్ మోసగాళ్ళ నంబర్‌కు ఫార్వర్డ్ అయ్యే అవకాశం ఉంది. ఆ తరువాత ఓటీపీలు, బ్యాంకింగ్ సంబంధిత సమాచారం దుర్వినియోగం చేసి ఆర్థిక మోసాలకు పాలకులు అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. పరిచయం లేని వ్యక్తులు చెప్పినట్టు ఎలాంటి కోడ్‌లు, ఓటీపీలు బ్యాంక్ వివరాలు వ్యక్తిగత సమాచారం ఎవరికి చెప్పొద్దని పోలీసులు వివరించారు. అనుమానస్పద కాల్స్ వచ్చిన వెంటనే కాల్‌ను నిలిపివేసి సంబంధిత టెలికాం సంస్థ అధికారిక కస్టమర్ కేర్‌ను సంప్రదించాలని, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్‌కు ఫిర్యాదు చేయాలని లేదా సమీప పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు సూచించారు. ఇలాంటి కొత్త మోసాలకు పాల్పడుతున్న వారిపై దృష్టి సారించి అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు పోలీసు శాఖ వాల్ పోస్టర్ల ద్వారా ప్రజలను చైతన్యం పరుస్తున్నారు.

# ప్రజా సమస్యలపై ఉగ్ర ఫోకస్..

**- ప్రతి కార్యకర్త ప్రజల్లోనే ఉండాలి**

**- ప్రజల గడప నుంచే అభివృద్ధి జరగాలి**

**- టీడీపీ శ్రేణులకు ఉగ్ర పిలుపు**



కనిగిరి, జులై 22, ప్రభాతవార్త
ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వం, పార్టీ ప్రధాన లక్ష్యమని, ప్రతి టీడీపీ నాయకుడు, కార్యకర్త ప్రజల్లోనే ఉండి వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని కనిగిరి శాసనసభ్యుడు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. కనిగిరిలో నిర్వహించిన టీడీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమావేశానికి మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యకు వేగంగా పరిష్కారం చూపడమే లక్ష్యంగా సీవీఏపీ(సిటిజన్ వాయిస్ యాక్షన్ ప్లాట్‌ఫాం)ను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రజల ఫిర్యాదులు, వినతులను నమోదు చేసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ, నిర్ణీత గడువులో సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అదే విధంగా ప్రజా నాయకుడు- అర్జీల పరిష్కారం కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేస్తూ, ప్రతి గ్రామంలో గ్రామ సమస్యల పరిష్కార పుస్తకం ను నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను అందులో నమోదు చేసి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా కార్యచరణ రూపొందించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తి స్థాయిలో చేరేలా ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించిన ఆయన, ప్రజల గడప నుంచే అభివృద్ధి ప్రారంభం కావాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం, విద్యా సంస్కరణలు, విద్యార్థుల అభివృద్ధి కోసం మంత్రి నారా లోకేష్ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. అలాగే రెండేళ్ల నమ్మకం- పాలన, అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కనిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని బాధ్యతగా స్వీకరించి, సీవీఏపీ ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపాలని, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమపథకాల ప్రచారం అనే మూడు అంశాలపై ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేస్తే ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు.

## నలమల పాలంకేశ్వరుడి తిరునాళ్లకు ఫారెస్టు వారి ఆంక్షలు







యర్రగొండపాలెం, జులై 22, ప్రభాతవార్త
యర్రగొండపాలెం మండలం గంజివారిపల్లె రేంజ్ పాలుట్ల గ్రామ పంచాయతీ పరిధి నలమల నట్టడివిలోని పాలకం వీరభద్రస్వామి తిరునాళ్లకు గంజివారిపల్లె రేంజ్ ప్రాజెక్టు టైగర్ మార్కాపురం ఫారెస్టు అధికారుల ఆంక్షలతో కూడిన అనుమతులను ఇచ్చారు. అడవిలోకి జులై 24,25 రెండు రోజులు మాత్రమే అనుమతులు ఇచ్చినట్లు చెబుతున్నారు. దేవుని దర్శనానికి అడవిలోకి వెళ్లే భక్తులు అటవీ శాఖ వారు విధించిన నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కోరుతున్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వస్తువులు, మద్యం వినియోగం పూర్తిగా నిషేధించినట్లు వారు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. అడవిలోకి ఉదయం 6గంటలు మొదలు సాయంత్రం 5గంటల వరకు మాత్రమే ప్రవేశానికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అటవీ మార్గంలో వాహనాలు ఎక్కడంటే అక్కడ నిలుపుదల నిషేధంగా చెబుతున్నారు. అడవిలో సంచరించే వన్యప్రాణులను ఇబ్బంది పెట్టిన, వాటికి దగ్గర వెళ్లి ఆహారం అందించిన నేరంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. అటవీలో ప్రవేశించిన తరువాత పెద్ద పెద్ద శబ్దాలు చేసిన లౌడ్ స్పీకర్ల ద్వారా పాటలు పెట్టి గోలలు చేయడం నిషేధంగా పేర్కొంటున్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం దూమపానం చేయడం ఆ చెత్తకు నిప్పు పెట్టడం లాంటి చర్యలకు పాల్పడరాదని కోరారు. అటవీఆస్తులు, అటవీలోని చెట్లు ప్రకృతిని కాపాడుతూ ఆస్వాధించాలి తప్ప ప్రకృతి, ప్రకృతి సంపదను పాడు చేస్తే నేరంగా భావించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా అడవిలో అటవీశాఖ వారు నిర్ధేశించిన మార్గంలో మాత్రమే ప్రయణించాలని దిశానిర్ధేశం చేశారు.

## జులై 27 నుంచి డోర్ టూ డోర్ కార్యక్రమంపై సుదీర్ఘ చర్చ



యర్రగొండపాలెం, జులై 22, ప్రభాతవార్త
యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం యర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్‌చార్జి గుడూరి ఎరిక్షన్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నాల్గవ బుధవారంలో భాగంగా ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జులై 27వ తేదీ నుండి ప్రారంభం కానున్న డోర్ టూ డోర్ కార్యక్రమంపై సుదీర్ఘంగా చర్చించారు. మండల స్థాయి నాయకుల అభిప్రాయం తీసుకున్నారు. గ్రామాల్లో ఎవరికి వారు నాయకత్వం వహించి పార్టీ రెండేళ్ళ కాలంలో ప్రజలకు చేసిన మంచిని, సంక్షేమ ఫలాలుఅందించిన తీరును వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యాలయంలో కరెంటు స్టవ్‌లు, స్టీల్ గిన్నెలు పంపిణీ



యర్రగొండపాలెం, జులై 22, ప్రభాతవార్త
యర్రగొండపాలెం పట్టణంలోని అంగన్‌వాడీ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎలక్ట్రికల్ ఇండక్షన్ స్టవ్, పాత్రల పంపిణీ కార్యక్రమం జరిగింది. యర్రగొండపాలెం పట్టణంలోని సీడీపీవో కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని అంగన్‌వాడీ కార్యకర్తలకు కరెంటు స్టవ్‌లు, స్టీల్ గిన్నెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డిలతో పాటు సీడీపీవో, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## డ్వామా పిడిని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నేత మాకం అబ్రహం



మార్కాపురం టౌన్, జులై 22, ప్రభాతవార్త
మార్కాపురం జిల్లా కు మొట్టమొదటిగా మహిళ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డ్వామా పిడి సువార్తను మార్కాపురం మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి మాకం అబ్రహం బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కాపురం మండలంలో ఉపాధి హామీ పనులను మెరుగుపరచాలని, మండల ప్రజలకు ఉపాధిని కల్పించి వారి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. పిడి సువార్త స్పందిస్తూ తప్పకుండా మార్కాపురం జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రజల మన్ననలు పొందే విధంగా సిబ్బందికి దిశ నిర్దేశం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

ong-8_ong-8.qxd 7/23/2026 12:06 AM Page 1



## క్యాన్సర్ చికిత్స కోసం బాధితునికి రూ.2,03,398 ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే విజయ్ కుమార్

**సంతనూతలపాడు, జూలై 22, ప్రభాతవార్త**



ఒంగోలులో మంగమూరు రోడ్డులోని సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో సంతనూతలపాడు మండలం ఎం.వేములపాడు గ్రామానికి చెందిన వేములపాటి చిన్న మస్తానయ్యకు క్యాన్సర్ చికిత్స నిమిత్తం రూ.2,03,398 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్ఓసీ)ను బుధవారం నాడు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ తమ సిఫార్సు ద్వారా మంజూరు చేయించి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరు వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలకు అవసరమైన వైద్య సహాయాన్ని వేగంగా అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్మన్ మండవ జయంతిబాబు, సంతనూతలపాడు మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆబ్బూరి శ్రీనివాసరావు, మండల టీడీపీ ఉపాధ్యక్షులు మల్లవరపు రామకృష్ణారెడ్డి, గుమ్మలంపాడు సొసైటీ అధ్యక్షులు బోయల్ల రంగనాయకులు, టీడీపీ నాయకులు వలేటి తిరుపతి స్వామి, మార్నెళ్ల రామారావు, పాతూరి రాంబాబు, దాసరి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై అజయ్‌బాబు

**సంతనూతలపాడు, జూలై 22, ప్రభాతవార్త**



మహిళలు ముఖ్యంగా సైబర్ నేరాలకు గురి కాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సంతనూతలపాడు ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు పేర్కొన్నారు. సంతనూతలపాడులోని వెలుగు కార్యాలయంలో బుధవారం జరిగిన మహిళా చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మండల వెలుగు ఏపీఎం బి.బాబురావు అధ్యక్షత వహించారు. మహిళా చట్టాల పట్ల క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని ఎస్సై అజయ్‌బాబు తెలిపారు. సెల్‌ఫోన్ పట్ల తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాలు, గంజాయి నివారణ, రోడ్డు సేఫ్టీ తదితర వాటిపై ఎస్సై అజయ్‌బాబు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. నేరాలపై తమకు ఫిర్యాదు చేస్తే తగు న్యాయం చేస్తామన్నారు. కిశోర్ బాలికలు, మహిళలు అన్ని చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై పేర్కొన్నారు. ఈ సదస్సులో మహిళా చట్టాలు తదితర వాటిపై వెలుగు ఏపీఎం బాబూరావు తదితరులు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి.రవికుమార్, మండల వెలుగు ఏపీవో వాసంతి, ఏఎస్ఐ ప్రసాద్, పీఏఎలు, కిశోర్ బాలికలు, డ్వాక్రా మహిళలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - ఎమ్మెల్యే విజయ్ కుమార్

**సంతనూతలపాడు, జూలై 22, ప్రభాతవార్త**



ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసి ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఈనెల 24వ తేదీతో ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా(సర్) కార్యక్రమం ముగియనున్న నేపథ్యంలో ఇప్పటికే ఓటర్ నమోదు, నేమ్స్ మార్పులు, సవరణలు, చిరునామా మార్పులు, తదితర ప్రక్రియను అర్హులైన వారు వెంటనేసర్వేను పూర్తి చేయించుకోవాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు మన్నెం నాగమల్లేశ్వరరావు, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వర ప్రసాద్, రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమైక్య అధ్యక్షులు మండవ జయంతిబాబు, రాష్ట్రటీడీపీ కార్యదర్శి ఆదాల స్వాములు, మద్దిపాడు మండలాల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గొట్టిపాటి రాఘవరావు, ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, తెల్ల మనోజ్‌కుమార్, వివిధ కమిటీ నేతలు పాల్గొన్నారు.

## మూడవ రోజుకు చేరిన స్టాంప్ రైటర్ల పెన్‌డౌన్ కార్యక్రమం

**అద్దంకి, జూలై 22, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం స్థిరాస్థి కొనుగోలు, అమ్మకం దార్ల విషయంలో 396 జీ.ఒ.ను విడుదల చేయనున్న నేపథ్యంలో స్టాంప్ రైటర్లు అందుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా పెన్‌డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన మూడవ రోజుకు చేరింది. అద్దంకిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట స్టాంప్ రైటర్లు, వెండర్లు, డిటిపి ఆపరేటర్లు, గుమాస్తాలు, మూడు రోజులుగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటు కంపెనీలకు పిపిపి పద్ధతి ద్వారా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను తీసుకురావాలని, 396 జీ.ఒ.ను రాష్ట్ర ప్రభుత్వం తేనున్నదని, దీని వలన ప్రజల స్థిరాస్తులకు రక్షణ కోల్పోయి ప్రమాదం వుందని, నిరసన పాల్గొన్న వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది దస్తావేజు లేఖర్లు, కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి ప్రమాదం వుందని, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈజీఒను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు, నెడమర్తి వెంకట సుబ్బారావు, ధర్మవరపు శ్రీనివాసరావు, కోటే సురేంద్ర, కోటి, చిన్ని వీరయ్య, కొండలు, ఏలూరి పవన్ కుమార్, పుట్లూరాజు ప్రసాద్, మల్లికార్జునరావు, బి.సురేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## భద్రారెడ్డిని కలిసిన వైసిపి నేతలు

**అద్దంకి, జూలై 22, ప్రభాతవార్త :**



వైసిపి సీనియర్ నాయకులు, అద్దంకి ఎఎంసి మాజీ చైర్మన్ వైవి భద్రారెడ్డి ఇటీవల అమెరికా పర్యటన ముగించుకొని ఒంగోలుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు మార్యద పూర్వకంగా కలుస్తున్నారు. అందులో భాగంగా బుధవారం అద్దంకి పట్టణానికి చెందిన సింగరకొండ దేవస్థానం మాజీ చైర్మన్ చిన్ని శ్రీమన్నారాయణ, వైసిపి సాంస్కృతిక విభాగ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఆలకుంట శ్రీనివాసరావు, వైసిపి ఎస్‌సి సెల్ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు జడా విజయ్, సింగరకొండ దేవస్థాన మాజీ డైరెక్టర్ పమిడిగంటం చంద్రశేఖర్, వైవి భద్రారెడ్డిని కలిసి బోకే అందజేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.

## పుట్టినరోజు వేడుకలలో చింతలపూడి దంపతులు

**అద్దంకి, జూలై 22, ప్రభాతవార్త :**



అద్దంకి మండలం,చక్రాయపాలెం గ్రామ మాజీ సర్పంచ్ గోగులమూడి నగేష్ కుమారుని జన్మదిన వేడుకల్లో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ దంపతులు పాల్గొని చిన్నారి కిషన్ ని ఆశీర్వదించి, శుబాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం

**అద్దంకి, జూలై 22, ప్రభాతవార్త :**



ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది అని మండల ఉద్యాన అధికారిణి ఎస్ దీప్తి తెలిపారు. మైలవరం, ఉప్పలపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగం గా ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు కు మొక్కలు ఉచితంగా అందిస్తామని, హెక్టర్ కి 5250 రూపాయలు నిర్వహణ కొరకు మరో 5250 రూపాయలు అంతరపంట సాగుకు నాలుగు సంవత్సరాలు పాటు అందిస్తామని తెలిపారు. డ్రిప్ కోసం 10 ఎకరాల లోపు రైతులకు 90 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణ మాట్లాడుతూ పంట సాగు చేసిన రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు పంటల బీమా పథకం నమోదు బ్యాంకు ద్వారా లేదా మీ సేవ ద్వారా చేసుకోవాలని సూచించారు కార్యక్రమం సిరి సీడ్స్ ప్రతినిధి వెంకటేశ్వరరావు ఆయిల్ ఫామ్ గురించి తెలియజేశారు కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు,ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు పాల్గొన్నారు.

## చూసేందుకు వచ్చాడు.. బంగారం కాజేశాడు..

### - ఎత్తుగడ వికటించి కటకటాల పాలయ్యాడు పేరుకే ఉన్నత విద్యావంతుడు..

**బల్లికుర జూలై 22(ప్రభాతవార్త)**



ఆశయం ఘనం, దానిని ఆచరణలో పెట్టేందుకు తన స్థాయిని మరిచి దొంగతనానికి పాల్పడి చివరకు కటకటాల పాలైన విద్యావంతుడైన ఓ యువకుని ఉదంతం ఇది. దర్శి డిఎస్పి బాలమురళీ కృష్ణ కథనం మేరకు మండలంలోని కొమ్మినేని వారి పాలెం గ్రామానికి చెందిన లావు వంశీకృష్ణ 2019 నుండి 2023 వరకు ఆంధ్ర యూనివర్సిటీలో అత్యున్నత విద్యను అభ్యసించారు. 2023లో లండన్ వెళ్లి అక్కడ ఎంఎస్సీ కంప్యూటర్స్ పూర్తి చేశాడు. ఆ తర్వాత న్యూజిలాండ్ వెళ్లాలని ఆశయంతో ఇండియాకు వచ్చాడు. అందుకోసం రూ 10.50లక్షల రూపాయలు, అవసరం కావడంతో, ఆ డబ్బు సమకూర్చుకునే క్రమంలో తనకు వరుసకు చిన్న అమ్మమ్మ ఆయన అద్దంకి పట్టణానికి చెందిన బొడ్డపాటి రామతీర్థం ఇంట్లో ఒంటరిగా ఉంటుందని సమాచారాన్ని సేకరించి, ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు చోరీ చేసేందుకు నిర్ణయించుకున్నాడు. చుట్టపు చూపు చూసేందుకు వారి ఇంటికి వెళ్లి, కర్చీఫ్ తో ఆమె గొంతు బిగించి స్పృహ కోల్పోయేలా చేశాడు. ఆ తరువాత ఆమె ఒంటిపై ఉన్న గొలుసు నాలుగు బంగారు గాజులు దొంగిలించకపోయాడు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో రంగంలోకి దిగిన సిఐ సుబ్బరాజు టీం వంశీకృష్ణ అదుపులోకి తీసుకొని చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం అరెస్టు చేసి అద్దంకి కోర్టుకు హాజరు పరిచారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందికి సీఐ సుబ్బరాజు ప్రత్యేక నగదు బహుమతి అందజేశారు.

## పలుచోరీలలో ఇరువురు ముద్దాయిల అరెస్టు

**సంతమాగులూరు, జూలై 22, ప్రభాతవార్త**



నివాస గృహాల్లో చోరీలకు పాల్పడుతూ, మహిళల మెడలలోని బంగారు ఆభరణాలే లక్ష్యంగా దొంగతనాలు చేస్తున్న ఇరువురు ముద్దాయిలను బుధవారం సంతమాగులూరు, బల్లికురవ రహదారిలో అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకెళితే సంతమాగులూరు సిఐ శేషగిరిరావు ఆధ్వర్యంలో ఎస్సై వి నాగమల్లేశ్వరరావు, మెలిక నాగరాజు, పాలపర్తి రాజేష్ అనే ముద్దాయిలను తీసుకున్నారు. డి.ఎస్.పి బాల మురళీకృష్ణ కథనం మేరకు దుర్వ్యసనాలకు బానిసలు అయిన వీరు ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడేందుకు దొంగతనాలే లక్ష్యంగా ఎంచుకున్నారు. ఏప్రిల్ ఐదున సంతమాగులూరు గ్రామంలో బాలాజీ స్కూల్ సమీపంలోని ఇంటిలో జరిగిన చోరీ కేసులో బంగారు ఆభరణాలను అపరించారు. అనంతరం ఏప్రిల్ 30 జే పంగులూరు మండలం ముప్పవరం గ్రామంలో ఈనెల 13న మార్టూరు మండలం ద్రోణాల గ్రామంలో ఓ ఇంటిలో దొంగతనం చేసేందుకు ప్రయత్నించారు. అదేవిధంగా ఈనెల 16వ తేదీన మార్టూరు మండలం ఇసుక దర్శి,వలపర్ల గ్రామాల మధ్య పొలాలలోని మూడు బోర్లను దొంగిలించినట్లు నేరాన్ని అంగీకరించారు. వీరి నుండి చోరీ సొత్తు రికవరీ చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు డి.ఎస్.పి బాల మురళీకృష్ణ, సిఐ శేషగిరిరావు, ఎస్ఐ నాగమల్లేశ్వరరావు తెలియజేశారు.

## బోరు దొంగలపై బల్లికురవ పోలీస్ పంజా

### - ఐదుగురు దొంగలు అరెస్ట్ - రెండు కేజీల గంజాయి స్వాధీనం

**బల్లికురవ జూలై 22(ప్రభాతవార్త)**



సీఐ శేషగిరిరావు సారధ్యంలో, బల్లికురవ ఎస్ఐ యామినేని నాగ రాజు బృందం బుధవారం గంగమ్మ గుడి ఆర్చి వద్ద ఉదయం 11 గంటలకు, బోరు బావుల దొంగలు, గంజాయి విక్రయించే ముఠా సభ్యులైన ఐదుగురిని అరెస్టు చేశారు. వద్ద నుండి 53 మంది రైతులకు చెందిన 100 బోరు బావులలో చోరీ చేసిన రాగి వైర్లు కరిగించిన, రెండున్నర కేజీ రాగి ముద్దలను, రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో దర్శి డి.ఎస్.పి బాలమురళీకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడారు బల్లికురవ పోలీస్ స్టేషన్ కు సంబంధించి నాలుగు కేసుల్లోనూ, కొరిసపాడు పోలీస్ స్టేషన్ కు సంబంధించి ఒక కేసులోనూ, సంతమాగులూరు పోలీస్ స్టేషన్ కు సంబంధించి రెండు కేసుల్లోనూ, పొట్లూరి శ్రీనివాసరావు, పొన్నూరు వెంకటేష్, రావూరి దుర్గాప్రసాద్ ,రావూరి సుబ్బారావు, కోమరగిరి చెల్లయ్యలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరంతా పలనాడు, చీరాల, గుంటూరు జిల్లాలకు చెందిన వారన్నారు. బావుల్లోని రాగి వైర్లను చోరీ చేయటం, వాటిని కరిగించి అమ్ముకోవటం, పనిలో పనిగా గంజాయి వ్యాపారం కూడా చేస్తూ, అదనపు లాభాలను అర్జించటం ఈ ముఠా ప్రాముఖ్యత అన్నారు. అలాంటి దొంగల ఆట కట్టించటంలో బల్లికురవ ఎస్ ఐ నాగరాజు ఆధ్వర్యంలోని బృందం చూపిన ధైర్య సాహసాలను డి.ఎస్.పి బాలమురళీకృష్ణ అభినందించారు. అనంతరం ముద్దాయిల వేటలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన సిబ్బందికి సిఐ శేషగిరిరావు ఎస్సై నాగరాజులు ప్రత్యేక నగదు బహుమతి అందజేశారు. బహుమతి అందుకున్న వారిలో హెడ్ కానిస్టేబుల్ ఏడుకొండలు, కానిస్టేబుళ్ల వీరాంజనేయులు, సునీల్, నాగరాజులు ఉన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన యువ న్యాయవాది చంద్ర

**బల్లికురవ జూలై 22( ప్రభాతవార్త)**



బల్లికురవకు చెందిన యువ న్యాయవాది చంద్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. తాడేపల్లి లోని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్ర ఒంగోలులో ప్రముఖ న్యాయవాదిగా ఉన్నారు.

## అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల: సిడిపిఓ సుధ

**సంతమాగులూరు, జూలై 22, ప్రభాతవార్త**



సంతమాగులూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఏడు అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ కార్యకర్త ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సంతమాగులూరు సెక్టార్ సీడీపీఓ సుధా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంతమాగులూరు సెక్టార్ పరిధి లోని మండల కేంద్రమైన సంతమాగులూరు గ్రామం బీసీ కేంద్రం, సంతమాగులూరు బీఎన్ స్పాండ్ కేంద్రం, అడవిపాలెం మెయిన్ కేంద్రం, కందుకూరు ఎస్సీ కేంద్రం, బల్లికురవ మండలంలోని మల్లాయపాలెం మెయిన్1 కేంద్రం, కొణిదెన ఎస్సీ కేంద్రం, కొత్తజమ్ములమడక ఎస్సీ1 కేంద్రాల్లో ఖాళీల భర్తీకి జూలై 22 నుంచి ఆగస్టు 1 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే మహిళా అభ్యర్థులు సంబంధిత గ్రామ పంచాయతీ పరిధిలో నివాసం కలిగి ఉండటంతో పాటు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని ఆమె పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 2026 జూలై 1 నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలలోపు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుందని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు ఏడు వేల గౌరవ వేతనం చెల్లిస్తారని తెలిపారు. దరఖాస్తులతో పాటు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువపత్రాలు, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం తదితర పత్రాలను జతపరచాలని సూచించారు. పూర్తి వివరాలకు సంతమాగులూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని సంప్రదించాలని సీడీపీఓ సుధా కోరారు.

## మహిళా దొంగను అరెస్టు చేసిన పోలీసులు

### - 16లక్షలు విలువైన 128 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం: డీఎస్పీ వెల్లడి

**దర్శి, జులై 22, ప్రభాతవార్త**



పాత పెండింగ్ దొంగతనం కేసులను చేధించే క్రమంలో మరో కేసును విజయవంతంగా చేధించి మహిళా నిందితురాలిని అరెస్టు చేసి సుమారు 128 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు డీఎస్పీ బాలమురళీకృష్ణ విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బాధితురాలు చెన్నంశెట్టి సుమలత పుట్టబజారు దర్శిటౌన్. గత సంవత్సరం 3-10-2025న దర్శికి చెందిన చెన్నంశెట్టి సుమలత అనే ఆమె తన పుట్టింటి నుండిత్రిపురాంతకం మీదుగా బస్సులో దర్శికి తన అత్తగారింటికి వస్తున్న సమయంలో తనతోపాటు తన కుమార్తె, లగేజి బ్యాగులను తీసుకువచ్చింది. బంగారు ఆభరణాలు ఉన్న హ్యాండ్ పర్సు ను బట్టల బ్యాగులో ఉంచుకుని ప్రయాణించి, దర్శిలో బస్సు దిగి ఇంటికి వెళ్లిన అనంతరం బ్యాగును పరిశీలించగా, అందులో ఉండాల్సి న హ్యాండ్ పర్సు కనిపించలేదు. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు తన బంగారు ఆభరణాలు ఉన్న పర్సు ను అపహరించినట్లు దర్శి టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయబడింది. తదుపరి ఈ కేసు దర్యాప్తును దర్శి సీఐ రామారావు చేపట్టి బుధవారం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అద్దంకి రోడ్డులోని సంస్కృతి స్కూల్ సమీపంలో సాతుపాటి కుమారి భర్త బ్రహ్మయ్య సాయినగర్, దర్శిటౌన్‌కు చెందిన మహిళను అదుపులోకి తీసుకున్నారు. విచారించగా తానే ఈ దొంగతనం చేసినట్లు అంగీకరించినట్లు ఆమె వద్ద నుండి ఈ కేసులో అపహరించిన మొత్తం 128 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితురాలు సాతుపాటి కుమారిపై గతంలో కూడా పలు దొంగతనం చేశారు. నిందితురాలిని దర్శి న్యాయస్థానం ముందు హాజరుపరుస్తున్నట్లు డీఎస్పీ పి.బాలమురళీకృష్ణ తెలిపారు. ఈ కేసును చేధించడంలో విశేష కృషి చేసిన సీసీఎస్ సీఐ కమలాకర్, దర్శి సీఐ వై.రామారావు, దర్శి ఎస్సై ఏడుకొండలు, కేసుదర్యాప్తులో పాల్గొన్న ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## పాఠశాల అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఉలవపాడు, జూలై 22, ప్రభాతవార్త**



కరేడు పంచాయతీలోని అలగాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతలు ఇచ్చిన నగదుతో నిర్మించిన అదనపు తరగతి గదులన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించాడు. అలగాయ పాలెం వద్ద ఏర్పాటుచేసిన రొయ్యల హేచరీల యజమానులు ఈ గదులకు పది లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ విరాళాలతో నిర్మించిన తరగతి గదులను బుధవారం ఎమ్మెల్యే విరాళాలు ఇచ్చిన ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విరాళాలు ఇచ్చిన యాచరీల యజమానులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో హేచరీ ప్రతినిధులు సుభాజీ, ఏవీఎస్ రాజు, డిప్యూటీ డిఇఒ రవీంద్ర, ఎం ఈ ఓ లు రత్నం, రమణయ్య, హెచ్ఎం చంద్రమోళి, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**వలేటివారిపాలెం, జూలై 22, ప్రభాతవార్త**

మండలంలోని ఆమ్మపాలెం, వలేటివారిపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్నిఇంచార్జి మండల వ్యవసాయ అధికారి శ్రీమతి సి.హెచ్.వి.ఎల్. దుర్గ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రస్తుతం ఎల్ ని నో ప్రభావం గురించి అవగాహన కల్పిస్తూ నేల.తేమ ను మరియు భూ సారం నిలుపుటకు ప్రకృతి వ్యవసాయం పద్ధతులు ఎండిఎస్ ప్రధాన పంట ముందు వేసుకోవాలిని సూచించారు మరియు నీటి యాజమాన్యంపై తీసుకోవాల్సి న చర్యలు, తక్కువ నీటి తో పండే పెసర, మినుము, సజ్జ తో పాటు కరువు తట్టుకునే విత్తనాలు ఎంపిక చేసుకోవాలని రైతులకు సాంకేతిక సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రఘువీర్,హరికృష్ణ,మరియు వ్యవసాయ మార్కెటింగ్ సిబ్బంది సంబంధిత గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ కలిసిన కట్ట హనుమంతరావు

**వలేటివారిపాలెం జూలై 22 ప్రభాతవార్త**



మాజీ సీఎం జగన్‌ను కలిసిన కట్టా హనుమంతరావు పొగాకు రైతుల సమస్యలను మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లేందుకు కందుకూరు నియోజకవర్గం వైసిపి ఇన్ చార్జి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా రైతు విభాగం వైస్ ప్రెసిడెంట్, రైతు నాయకుడు కట్టా హనుమంతరావు తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, పంటకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

## తెలగతోటి రాములు వర్ధంతి సందర్బంగా బధిరులకు అన్నవితరణ

**జె.పంగులూరు జులై 22 ప్రభాతవార్త**



తెలగతోటి రాములు వర్ధంతిని పురస్కరించుకుని నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు భోజన వసతి కల్పించడం కుటుంబ సభ్యుల అనుబంధానికి నిదర్శనమని ప్రిన్సిపాల్ సురేంద్రబాబు అన్నారు. మండంలోని కశ్యాపురం గ్రామ మాజీ సర్పంచ్ తెలగతోటి రాములు 6వ వర్ధంతి పురస్కరించుకొని వారి కుటుంబం సభ్యులు పాఠశాల చైర్మన్ పూనూరి ఆరోగ్యం, ప్రిన్సిపాల్ సురేంద్రబాబు ఆధ్వర్యంలో అద్దంకి సింగరకొండ రోడ్డులోగల చైతన్య బధిరుల పాఠశాలలోని 70మంది బధిరుల విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం భోజన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు కుటుంబం సభ్యులు బధిరుల విద్యార్థిని, విద్యార్థులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో రాములు పెద్ద బావమరిది అద్దంకి మాజీ ఎంపీపీ జ్యోతి హనుమంతరావు, జడ్పీటీసీ జ్యోతి వెంకటరత్నమ్మ, కుమారులు పెద్దవెంకటరావు, రాజేష్ ఖన్నా, మనవడు జస్వంత్ కుటుంబం సభ్యులు పాఠశాల చైర్మన్ పూనూరి ఆరోగ్యం, ప్రిన్సిపాల్ సురేంద్రబాబు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖోఖోలో బాలురు, బాలికలు, పురుషులు, స్త్రీల ఎంపిక

**జె. పంగులూరు జూలై 22 ప్రభాతవార్త**

మండలంలోని మాగుంట సుబ్బరామిరెడ్డి మరియు బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలో ఎస్ ఆర్ ఆర్ ఖోఖో అకాడమీ స్పోర్ట్స్ వారు అమరావతి ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొనే ఖోఖో జట్లను ముందు గా నియోజకవర్గ స్థాయిలో 23వ తేదీన ఎంపిక కార్యక్రమం జరుగుతుందని కే.కే.ఎఫ్.ఐ వైస్ ప్రెసిడెంట్ మేకల సీతారామరెడ్డి తెలిపారు. కే.కే.ఎఫ్.ఐ వైస్ ప్రెసిడెంట్ మేకల సీతారామరెడ్డి మాట్లాడుతూ బాపట్ల జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అద్దంకి నియోజకవర్గం స్థాయిలో ఖోఖో ఎంపికలో నియోజకవర్గంలోని 17 సంవత్సరాల బాలురు, బాలికలు, 23 సంవత్సరాలు పురుషులు, స్త్రీలు జట్లు ఎంపికకు ఇన్చార్జి జెడ్ పి హెచ్ స్కూల్ కాకాని పాలెం పిడి విష్ణు ప్రసాదు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ ఎంపికలు ఉన్నత పాఠశాల స్థాయిలో మరియు కళాశాలలు స్థాయిలో క్రీడాకారులు పాల్గొనవచ్చునని, ఈ ఎంపికకు రాబోయే విద్యార్థులు ముందుగా అమరావతి ఛాంపియన్షిప్ లాగిన్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలన్నారు. ఎంపిక కార్యక్రమం మూడు గంటలకు ప్రారంభమవుతుందని పిడి విష్ణు ప్రసాద్ తెలియజేశారు. ఈ ఎంపికలు బాపట్ల డి ఎస్ డి ఓ శ్రీనివాస్, పిడి సుబ్బారావు, పిడి సీతారామరెడ్డి పాల్గొంటారు.

## రైతులు పంటల బీమా చేసుకోవాలి

**కొండపి, జులై 22, ప్రభాతవార్త**



ప్రకృతి వైపరీత్యాలనుంచి రైతులను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద తాము పండించే పంటలకు భీమ చేసుకోవాలని కొండపి వ్యవసాయ అధికారి, రైతులకు సూచించారు బుధవారం మండలంలోని ఇలవర కట్టవారి పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన, రైతులను మాట్లాడుతూ ఉద్దేచించి మాట్లాడుతూ ఖరీఫ్ పంటల భీమా నమోదుకు జూలై 31వరకే అవకాశం ఉందని తెలియజేసారు. కావున ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయూకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ కుమార్, వి హెచ్ ఏ పాండు మీరవాలి,గ్రామ రైతులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలకు వంట సామాగ్రి అందజేత

**చీమకుర్తి, జూలై 22, ప్రభాతవార్త**



పాటిమీద పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు నిప్పట్లపాడు ఎంపీటీసీ చిన్నపరెడ్డి వెంకటరెడ్డి వంట సామాగ్రి అందజేశారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మధ్యాహ్న భోజనం పథకానికి గ్యాస్ పొయ్యి, విద్యార్థులకు స్టీల్ గ్లాసులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ దాతలు ఇచ్చిన సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మంచి చదువులు చదవాలని పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఎస్ కె సిలార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చిన్నపరెడ్డి వెంకట్ రెడ్డి విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని నాయకులు కూడల మాలకొండయ్య, ఉపాధ్యాయులు కొనియాడారు. కార్యక్రమంలో నిప్పట్లపాడు ఎంపీటీసీ సభ్యులు చిన్నపరెడ్డి వెంకటరెడ్డిని, కూడలి మాలకొండయ్యలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఎస్ కే సిలార్, ఎస్.వి సంజీవి, వాకా కవిత, ఎం విజయలక్ష్మి, ఆర్ ఎన్ శివకుమారి, సిబ్బంది అంజమ్మ, అరుణ, రమణమ్మ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**కొరిసపాడు, జులై 22, ప్రభాతవార్త :**



ముందు వెళ్తున్న వాహనాన్ని బైక్ ఢీకొన్న సంఘటనలో ఒక యువకుడు మృతి చెందగా ,మరొకరు తీవ్ర గాయాల పాలైన సంఘటన మేదరమెట్లపోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం జరిగింది. వివరాలలోకి వెళితే విజయవాడకు చెందిన వల్లెపు ప్రదీప్ ఫిజియోథెరపీ కోర్స్ చదువుతున్నాడు.తన స్నేహితునితో కలిసి ఒంగోలు వైపు నుంచి సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో తన బైక్ పై విజయవాడ వెళుతున్నాడు .ఈ క్రమంలో మేదరమెట్లనార్త్ బైపాస్ పైలాన్ పై ముందు వెళ్తున్నవాహనాన్ని అదుపుతప్పి మోటర్ బైక్ తో ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో వల్లెపు ప్రదీప్ వయస్సు 24 సంవత్సరాలు ప్రమాదస్థలి లోనే మరణించాడు.అతని స్నేహితునికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాద వార్త తెలుసుకున్న మేదరమెట్ల ఎస్సై జి. రమేష్ బాబు తన సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరుకొని గాయపడిన అతని స్నేహితుడిన వైద్యచికిత్స కై వైద్యశాలకు తరలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

23-7Pg5_23-7Pg5.qxd 22/Jul/26 10:51 PM Page 1



# దేశంలో ముగిసిన ప్రజాస్వామ్యం



## పార్లమెంటులో, వీధుల్లో అన్నీ అప్రజాస్వామిక పరిస్థితులే

### విపక్ష ఎంపీలు నల్లజెండాలతో పార్లమెంటు వద్ద ఆందోళన

**న్యూఢిల్లీ:** విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావంగా నల్ల దుస్తులు ధరించిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో ప్రజాస్వామ్యం పూర్తిగా ముగిసిపోయిందని, పార్లమెంట్‌లోనూ, బయట వీధుల్లోనూ అప్రజాస్వామిక పరిస్థితులు నెలకొన్నాయని ఆమె ఆరోపించారు. బుధవారం పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన ప్రియాంక గాంధీ, యువత, విద్యార్థులకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశాలపై చర్చ జరగకుండా ప్రభుత్వం పదేపదే అడ్డుకుంటోందని విమర్శించారు. ప్రతిపక్ష నేతలకు సభలో మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారిక నివాసం లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద మంగళవారం కాంగ్రెస్ చేపట్టిన నిరసనను ప్రస్తావిస్తూ, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైనవని ప్రియాంక అన్నారు. శాంతియుత నిరసనలో ఎలాంటి అప్రజాస్వామికత లేదని, కానీ పార్లమెంట్‌లో జరుగుతున్న పరిణామాలు, వీధుల్లో నిరసనకారులపై వ్యవహరిస్తున్న తీరు మాత్రం పూర్తిగా అప్రజాస్వామికమని విమర్శించారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, ఇతర ప్రతిపక్ష సభ్యులు లేచి మాట్లాడేందుకు ప్రయత్నించిన ప్రతిసారీ వారిని అడ్డుకుంటున్నారని ఆమె ఆరోపించారు. సభాపతికూడా చర్చ జరగాలంటే ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పడం ఆశ్చర్యకరమని, "ఇదేనా ప్రజాస్వామ్యం? ప్రజాస్వామ్యం ముగిసిపోయింది" అని ప్రియాంక వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు ప్రదర్శించిన దౌర్జన్యాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష ఎంపీలు బుధవారం నల్ల దుస్తులు ధరించి పార్లమెంట్ వెలుపల ఆందోళన చేపట్టారు. ఈ నిరసనలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు పలువురు కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీల ఎంపీలు పాల్గొన్నారు. ప్రధానమంత్రి నివాసం వద్ద జరిగిన కాంగ్రెస్ నిరసన సందర్భంగా రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో పాటు పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయంపై స్పందించిన ప్రియాంక, తమను అరెస్ట్ చేయడం పెద్ద విషయం కాదని అన్నారు. "మేము విద్యార్థులకు అండగా నిలబడి వారి గొంతుకను వినిపిస్తున్నాం. అసలు ప్రశ్న ఏమిటంటే విద్యార్థులపై జరిగినది సరైందా కాదా అని ప్రశ్నించారు.

దేశంలోని ప్రతి తల్లిదండ్రి, ప్రతి విద్యార్థి, ప్రతి ఉపాధ్యాయుడు ఈ సమస్య ఎంత తీవ్రమైందో తెలుసునని ఆమె అన్నారు. విద్యార్థులు తమ హక్కులను మాత్రమే కోరుతున్నారని, ఎంతో కష్టపడి చదువుకుని భవిష్యత్తును నిర్మించుకోవాలనుకునే యువత భవిష్యత్తును ప్రభుత్వం నాశనం చేస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై కూడా ప్రియాంక విమర్శలు చేశారు. దేశ యువత విద్య కోసం కేవలం రూ.1.4 లక్షల కోట్లు మాత్రమే కేటాయిస్తున్న ప్రభుత్వం, అదానీ, అంబానీ సంస్థలకు రూ.16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తోందని ఆరోపించారు. రైతులకు, పేదలకు, విద్యార్థులకు ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయడం లేదని విమర్శించారు. మంగళవారం జరిగిన ఘటనలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తదితరులు ప్రధానమంత్రి నివాసం వద్ద ఆకస్మిక ధర్నా చేపట్టి మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అత్యంత భద్రత కలిగిన ప్రాంతంలో ఈ నిరసన జరగడంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్, కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిరసనకారులను అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరినా వారు వెనక్కి తగ్గలేదు. దీంతో సాయంత్రం పోలీసులు బలవంతంగా రాహుల్ గాంధీతో పాటు పలువురు ప్రతిపక్ష నేతలను అదుపులోకి తీసుకున్నారు.

రాహుల్ గాంధీని మోడల్ టౌన్‌లోని ఛత్రసాల్ స్టేడియానికి తరలించగా, ప్రియాంక గాంధీతో పాటు మరికొందరు ఎంపీలను మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అనంతరం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ వారిని పోలీస్ స్టేషన్‌లో కలిశారు. విద్యార్థులు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, తమపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ అంశం ప్రస్తుతం దేశంలో అత్యంత కీలకమైన సమస్యగా ప్రతిపక్షం భావిస్తోందని, అందుకే లోక్‌సభ, రాజ్యసభల్లో దీనిపై సమగ్ర చర్చ జరిపి తమ అభిప్రాయాలు వ్యక్తం చేసే అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన శరద్ పవార్, సుప్రియా సూలే

# ప్రధాని మోడీతో పవార్, సుప్రియ భేటీ

### శరద్ ఎన్సీపి ఎన్డీయేలో చేరేందుకు రంగం సిద్ధం?

**న్యూఢిల్లీ,జులై 22:** ఒకవైపు నీట్ లీకేజీతో పాటు పలు అంశాలపై పార్లమెంట్ వెలుపల విపక్ష ఎంపీలు తీవ్ర స్థాయిలో నిరసనలు, నినాదాలతో హోరెత్తిస్తుంటే మరోవైపు ప్రధాని కార్యాలయంలో జరిగిన ఒక కీలక భేటీ దేశ రాజకీయాల్లో పెను దుమారాన్ని రేపుతోంది. ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, ఆయన కుమార్తె సుప్రియా సూలేలు ప్రధాని నరేంద్ర మోడీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోల్లో ప్రధాని మోడీ స్వయంగా శరద్ పవార్‌ను చిరునవ్వుతో చేతిని పట్టుకుని ఆహ్వానించడం, ఇద్దరు నాయకులు ఎంతోసంతోషంగా నవ్వుకుంటూ చర్చించుకోవడం కనిపించింది. రైతుల సమస్యలు, నీటిపారుదల రంగానికి సంబంధించిన పలు అంశాలపై పవార్ ప్రధానికి వినతిపత్రం సమర్పించినట్లు సమాచారం. ప్రస్తుత పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం మూడింట రెండొంతుల మెజారిటీ కోసం ప్రయత్నాలు చేస్తోంది. ఈ సమయంలో 8 మంది ఎంపీలు ఉన్న శరద్ పవార్ పార్టీ మద్దతు ప్రభుత్వానికి చాలా కీలకంగా మారింది. దేశవ్యాప్తంగా 50 శాతం సీట్ల పెంపుపై ప్రభుత్వం లిఖిత పూర్వక హామీ ఇస్తే ఈ బిల్లుకు మద్దతు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని ఇటీవలే సుప్రియా సూలే సంకేతాలు ఇచ్చారు. ఈ పరిణామాల మధ్య శరద్ పవార్ పార్టీ ఎన్‌డిఎ కూటమిలో చేరుతుందనే ఊహాగానాలు కూడా మొదలయ్యాయి. మహారాష్ట్రలోని రెండు ఎన్సీపీ వర్గాలు (అజిత్ పవార్, శరద్ పవార్ వర్గాలు) మళ్లీ విలీనమైతేనే ఎన్డీఎలో అధికారికంగా భాగస్వామ్యం కల్పిస్తామని, వ్యక్తిగతంగా లేదా విడివిడిగా చేర్చుకునే ఉద్దేశం లేదని బిజెపి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. విపక్ష ఇండియా కూటమి కేంద్ర ప్రభుత్వంపై విమర్శల దాడిని తీవ్రతరం చేసిన సమయంలోనే, ఆ కూటమిలోని కీలక నేత శరద్ పవార్ ప్రధానితో భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది.

## నల్లదుస్తులతో పార్లమెంటుకు ఇండియా కూటమి ఎంపిలు

**న్యూఢిల్లీ,జులై 22:** ప్రధాని అధికారిక నివాసం వద్ద మంగళవారం జరిగిన హైడ్రామా తర్వాత రెండోరోజు బుధవారం కూడా ఇండియా కూటమి ఎంపీలు తమ నిరసనను తీవ్రతరం చేశారు. పోలీసుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ ఎంపీలందరూ నల్ల దుస్తులు ధరించి పార్లమెంట్‌కు చేరుకున్నారు. పార్లమెంట్ వెలుపల గుమిగూడిన విపక్ష నేతలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన చలో సంసద్ మార్చ్‌కు మద్దతుగా నిన్న విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ఈ క్రమంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సహా పలువురు ఇండియా కూటమి నేతలు ప్రధాని నివాసం వద్ద నిరసనకు యత్నించారు. పోలీసులు వారిని బలవంతంగా అదుపులోకి తీసుకుని వ్యాన్లు, బస్సుల్లో తరలించారు. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది.

ఈ అరెస్టులు, పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తూ విపక్ష ఎంపీలు నేడు నల్ల దుస్తుల్లో పార్లమెంట్‌కు వచ్చారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ సహా పలు పార్టీల ఎంపీలు మకర ద్వార్ వద్ద నిలబడి ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మాట్లాడుతూ నిన్న ప్రతిపక్ష నేతను సిగ్గులేకుండా అరెస్ట్ చేసి, గాయపరిచిన తీరు దారుణం. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతోందని చెప్పడానికి ఇదే నిదర్శనం. రాజ్యాంగం ఉనికిలో లేదు. ఈ ప్రభుత్వంతో శాంతియుతంగా పోరాడటమే మా ముందున్న ఏకైక మార్గమని తీవ్రంగా విమర్శించారు.

## నిరాహార దీక్ష విరమించండి

### వాంగ్‌చుక్‌కు సిజెపి విజ్ఞప్తి

### ఆస్పత్రిలో విపక్ష ఎంపిల పరామర్శ

**న్యూఢిల్లీ, జులై 22:** పరీక్షల గందరగోళానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిజెపిచేస్తున్న నిరసనకు బలాన్నిచ్చిన సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్షను విరమించాలని బొద్దింక జనతా పార్టీ విజ్ఞప్తి చేసింది. "సోనమ్‌సార్‌కు సిజెపి విజ్ఞప్తి" అని 'ఎక్స్'లో ఒక పోస్ట్‌లో సిజెపి పేర్కొంది. "అత్యంతగౌరవంతో, కృతజ్ఞతతో, దయచేసి మీ నిరాహార దీక్షను విరమించాలని తాము మిమ్మల్ని కోరుతున్నాము. మీ త్యాగం దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు స్ఫూర్తినిచ్చింది. జులై 20న, యువత మీకు, ఈ ఉద్యమానికి మద్దతుగా నిలిచేందుకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రయాణించి వచ్చారు. ఈ పోరాటం ఏ ఒక్క వ్యక్తి కన్నా గొప్పదని, విద్యార్థులు న్యాయానికి అర్హులని మీరు నిరూపించారు. కానీ ప్రస్తుతం, మీరు మీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. మీ నిరాహార దీక్షతో ఈ పోరాటం ముగిసిపోదని మేము వాగ్దానం చేస్తున్నాము. పరీక్షల న్యాయం కోసం మాడిమాండ్లు నెరవేరే వరకు తాము నిరసనలను కొనసాగిస్తాము, ఈ పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్తాము. దీనిని కొనసాగించడానికి తాము చేయగలిగినదంతా చేస్తాము. తాము ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తాము" అని సిజెపి శపథం చేసింది.

**విపక్ష ఎంపిలు పరామర్శ**

గురుగ్రామ్‌లోని మెదాంత ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వాంగ్‌చుక్‌ను విపక్ష ఎంపిలు పరామర్శించారు. వాంగ్‌చుక్‌ను కలిసిన వారిలో కాంగ్రెస్ రాజ్యసభ ఎంపి వివేక్ తంఖా, టిఎంసి రాజ్యసభ ఎంపి సాగరిక ఘోష్, సిపిఎం రాజ్యసభ ఎంపి జాన్ బ్రిట్టాస్ ఉన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో విద్యా రంగంలో జవాబుదారీతనం అంశాన్ని చేపడతామని ఎంపిలు ఈ సందర్భంగా వాంగ్‌చుక్‌కు హామీనిచ్చాయి.

### దేశానికి మీరు ఎంతో అవసరం..

# దీక్ష విరమించండి



### వాంగ్‌ఛుక్‌ను కలిసిన అభిజిత్ దీప్కే

**న్యూఢిల్లీ,జులై 22:** ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్న పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్‌చుక్‌ను దీక్ష విరమించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు సిజెపి వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే. ఈ మేరకు బుధవారం తన సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేశారు. దేశానికి సోనమ్ వాంగ్‌చుక్ అవసమరమని, అందువల్ల ఆయన దీక్ష విరమించాలని కోరారు. ఆయన ఆరోగ్యం ఇంకా క్షీణిస్తుండటంపై అభిజీత్ ఆందోళన వ్యక్తంచేశారు. సోనమ్ వాంగ్‌చుక్ తన ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, దీక్ష విరమించాలని కోరారు. దేశానికి ఆయన అవసరం ఉందన్నారు. ఇదే సమయంలో తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన కొనసాగిస్తామన్నారు. సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన తర్వాత ఆయన దీక్ష విరమించాలని అభిజీత్ దీప్కే కోరడం ఇదే మొదటిసారి. సోనమ్ ఆరోగ్యాన్ని ఇంకా ప్రమాదంలోకి నెట్టడం తమకు ఇష్టం లేదన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ దాదాపు 24 రోజులుగా వాంగ్‌చుక్ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు.

ఆయనను ఆస్పత్రికి తరలించినప్పటికీ అక్కడ కూడా దీక్ష చేస్తున్నారు. దీంతో ఆయన ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరో వైపు నీట్ పేపర్ లీకేజ్, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వంటి అంశాల్లో సిజెపితో చర్చలకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి జేపీ నడ్డా కూడా తెలిపారు. ఈ విషయంలో సిజెపి నేతలకు మద్దతు లభిస్తోంది. అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు ఉద్యమకారులు కూడా చర్చలకు సిద్ధంగానే ఉన్నారు.

# ఆడబిడ్డల బట్టలు చించేస్తారా!

### లోక్‌సభలో ఎంపి అఖిలేష్ యాదవ్ ఫైర్

**న్యూఢిల్లీ,జులై 22:** నీట్ పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారంపై లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల అంశం కాంగ్రెస్, బిజెపి లేదా సమాజ్ వాదీ పార్టీ ఇళ్లకు పరిమితమైనది కాదని, దేశంలోని కోట్లమంది విద్యార్థులు, యువత భవిష్యత్తుకు సంబంధించినదని ఆయన స్పష్టం చేశారు. పేపర్ లీకేజీలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని అఖిలేష్ డిమాండ్ చేశారు. సభలో ప్రతిపక్షాల గొంతుకను సరిగ్గా వినకపోతే, రోడ్లపైకి వచ్చి పోరాడటంతప్ప మరోమార్గం ఉండదని హెచ్చరించారు. నిరసనకారులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, మహిళా విద్యార్థినులను ఈడ్చుకెళ్లడం వంటి అమానవీయ చర్యలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీరును ఆయన ఎండగట్టారు. విద్యార్థుల కోసం తామందరం పోరాడుతున్నామని, వాళ్ల సమస్యలు వినకపోతే ఇలాంటి పరిణామాలే సంభవిస్తాయని అఖిలేష్ పేర్కొన్నారు. లాఠీఛార్జీ చేయడాన్ని తప్పుపట్టారాయాన. తమ గొంతుకను వినిపించడానికి రోడ్డెక్కిన విద్యార్థుల కాళ్లు చెతులు విరగ్గొట్టారని, తలలు పగులగొట్టారని గుర్తు చేశారు. ఆడపిల్లల బట్టలు చింపారని



ఆవేదన వ్యక్తం చేశారు. అలా మీరు చేస్తారా అని స్పీకర్ ను ఉద్దేశించి నిలదీశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే తాము లోక్‌కల్యాణ్ మార్గ్ వద్ద బైఠాయించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ సభ్యుడు కెసి వేణుగోపాల్‌కు ఎక్కువ సమయం పాటు మాట్లాడే అవకాశం ఇవ్వడం పట్ల అఖిలేష్ యాదవ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సభ్యులు కూర్చున్న వైపు వేలెత్తి చూపుతూ వారితో ఏవైనా లోపాయకారి ఒప్పందాలు కుదుర్చుకున్నారా అని స్పీకర్‌ను ప్రశ్నించారు. తమకు అవకాశం ఇవ్వాలంటూ పదే పదే అడుగుతున్నప్పటికీ పట్టించుకోకుండా కాంగ్రెస్ ఎంపిలతో మాట్లాడించడం సమంజసం కాదని చెప్పారు.

## జడ్జిల రిటైర్మెంట్ వయసు 61యేళ్లకు పెంపు

### ఈ విషయాన్ని పరిశీలించండి: రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, జులై 22:** న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 61 యేళ్లకు పెంచే విషయాన్ని పరిశీలించాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు కోరింది. దేశవ్యాప్తంగా జిల్లా న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 యేళ్లకు ఏకరీతిగా పెంచాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం విచారణ జరుపుతూ, భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సూర్యకాంత్, జస్టిస్‌లు జయమాల్య బాగ్చి, వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాన్ని జారీ చేసింది. "అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు (యుటిలు), తమ తమ అధికార పరిధిలోని హైకోర్టులతో సంప్రదించి ఈ విషయంపై ఒకనిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తున్నాము. ఒకవేళ వారు అంగీకరిస్తే, ఆ రాష్ట్రాల్లోని న్యాయాధికారులు 61 యేళ్ల వయస్సు వరకు సర్వీసులో కొనసాగడానికి అనుమతించబడతారు. అటువంటి కొనసాగింపు ఈ విచారణల తుది ఫలితానికి లోబడి ఉంటుంది" అని ధర్మాసనం ఆదేశించింది.

ఈ నిబంధన ఏప్రిల్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు 65యేళ్లు కాగా, హైకోర్టు న్యాయమూర్తులు 62 యేళ్ల వయస్సులో పదవీ విరమణ చేస్తారు. దేశవ్యాప్తంగా జిల్లా న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 యేళ్లకు ఏకరీతిగా పెంచాలా వద్దా అనే ప్రధాన న్యాయపరమైన ప్రశ్నపై తుది తీర్పునకు ఈ మధ్యంతర ఏర్పాటు ఆటంకం కలిగించదని కూడా అది పేర్కొంది. "రాష్ట్రాలు లేదా హైకోర్టులు ఏ వైఖరి తీసుకున్నప్పటికీ, ప్రారంభంలోనే రూపొందించిన ఈ న్యాయపరమైన ప్రశ్నను ఈ కోర్టు స్వతంత్రంగా నిర్ణయిస్తుందని తాము స్పష్టం చేస్తున్నాము" అని ధర్మాసనం తెలిపింది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ తమ హైకోర్టులను సంప్రదించిన అనంతరం, రెండు వారాల్లోగా తమ వాదనను రికార్డు చేయాలని ఆదేశించింది.

## ఇరాన్‌పై యుద్ధానికి అమెరికా రూ.3.6 లక్షలకోట్లు వ్యయం

### ప్రతినిధుల సభలో రక్షణమంత్రి పీట్ హెగ్సెత్ నివేదిక



**వాషింగ్టన్, జులై 22:** ఇరాన్‌తో కొనసాగుతున్న సైనిక చర్యల కోసం అమెరికాకు అక్షరాలా 37.5 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ. 3.6 లక్షల కోట్లు ఖర్చయిందని అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్‌సెత్ వెల్లడించారు. యుద్ధాన్ని కొనసాగించేందుకు, క్షీణిస్తున్న వనరులను తిరిగి సమకూర్చుకునేందుకు మరిన్ని అత్యవసర నిధులు కావాలని ట్రంప్ ప్రభుత్వం కోరుతున్న నేపథ్యంలో ఆయన ఈ వివరాలను చట్టసభ సభ్యులకు అందించారు. సెనేట్ అప్రాప్రియేషన్స్ కమిటీ ఎదుట జరిగిన విచారణలో హెగ్‌సెత్ ఈ నూతన అంచనాలను తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ 30తో ముగియనున్న నేపథ్యంలో ఆలోపు అయ్యే ఖర్చులనుకూడా కలుపుకుని ఈ అంచనాను రూపొందించారు. గతంలో మే, జూన్ నెలల్లో ఈ వ్యయం సుమారు 29 నుంచి 30 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా వేయగా, ప్రస్తుతం ఆ సంఖ్య గణనీయంగా పెరిగింది. యుద్ధ కార్యకలాపాల కోసం సుమారు 67బిలియన్ డాలర్ల అదనపురక్షణ నిధులను కేటాయించాలని జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కెయిన్‌తో కలిసి హెగ్‌సెత్ సెనేట్‌ను అభ్యర్థించారు. ఈ ఏడాది ఫిబ్రవరి చివర్లో అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో మొదలైన ఈఘర్షణ, ఈ నెల ప్రారంభంలో కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ విఫలం కావడంతో మళ్లీ తీవ్రరూపం దాల్చింది. ప్రస్తుతం ఇరుపక్షాల మధ్య ప్రతిరోజూ దాడులు, ప్రతిదాడులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హార్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టును బలహీనపరిచే లక్ష్యంగా అమెరికా దాడులు సాగుతున్నాయి. ఈ జలసంధిలో ఏర్పడిన అంతరాయాలు అమెరికాలో గ్యాస్ ధరల పెరుగుదలకు కారణమయ్యాయి. ఈ ఘర్షణలో ఇప్పటివరకు 17 నుంచి 18 మంది అమెరికా సైనికులు ప్రాణాలు కోల్పోయారని, వంద మందికి పైగా గాయపడ్డారని పెంటగాన్ వెల్లడించింది. గాయపడినవారిలో చాలామంది తిరిగి విధుల్లో చేరినట్లు అధికారులు తెలిపారు. యుద్ధ వ్యూహం, కాలపరిమితిపై స్పష్టమైన సమాచారం ఇవ్వడం లేదని ఇరు పార్టీల చట్టసభ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా మధ్యంతర ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ యుద్ధం వల్ల కలుగుతున్న ఆర్థిక, మానవ నష్టాన్ని డెమొక్రాట్లు ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. అత్యవసర నిధులు వెంటనే మంజూరు చేయకపోతే, సైనిక శిక్షణను తగ్గించాల్సి వస్తుందని, పరికరాల నిర్వహణ దెబ్బతిని దేశ రక్షణ సంసిద్ధతపై ప్రభావం పడుతుందని హెగ్‌సెత్ హెచ్చరించారు.

# సంక్షిప్త వార్తలు

## టిఎంసి ఎంపి కల్యాణ్‌బెనర్జీ లోక్‌సభనుంచి సస్పెన్షన్



**న్యూఢిల్లీ,జులై 22:** లోక్‌సభ సమావేశాల సందర్భంగా మహిళా ఎంపీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కారణంతో టిఎంసి పార్టీ ఎంపీ కల్యాణ్ బెనర్జీపై సస్పెన్షన్ వేటుపడింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రస్తుత పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగిసే వరకు సభ నుంచి కల్యాణ్ బెనర్జీని సస్పెండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం ప్రతిపక్షాల నిరసనల నడుమ సభ వాయిదా పడిన తర్వాత టిఎంసి ఎంపీ కల్యాణ్ బెనర్జీకి.. మాజీ టిఎంసి సభ్యులు కకోలి ఘోష్ దస్తీదార్, శతాబ్ది రాయ్, మితాలి బాగ్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా కల్యాణ్ బెనర్జీ తమను ఉద్దేశించి అసభ్యకరమైన భాష వాడారని, దూషించారని ఆరోపిస్తూ సదరు మహిళా ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## సాయుధబలగాల్లో అగ్నివీర్‌లకు 50% రిజర్వేషన్

**న్యూఢిల్లీ,జులై 22:** కేంద్ర సాయుధ బలగాల్లోకి మాజీ అగ్నివీరులను పరీక్ష లేకుండానే తీసుకోవాలని, 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర హోం శాఖ నిర్ణయించింది. సాధారణంగా బలగాల్లోకి ఎంపిక కోసం నిర్వహించే ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ వంటి పరీక్షలు వీరు రాయాల్సిన అవసరం లేదు. ఇప్పటివరకు ఉన్న 10 శాతం ఉన్న రిజర్వేషన్ 50 శాతానికి పెంచడం విశేషం. నాలుగేండ్ల పదవీకాలం పూర్తయ్యాక అగ్నిపథ్ పథకం నుంచి బయటకు వచ్చే సైనికులకు మరొకసారి సాయుధ బలగాల్లో ఉపాధి లభించనుంది.

## నెతన్యాహు అరెస్టుపై వెనక్కి తగ్గిన మమ్‌దానీ

**న్యూయార్కు, జులై 22:** ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు న్యూయార్క్ వస్తే అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఐసిసి) వారెంట్ ఆధారంగా అరెస్ట్ చేస్తానన్న ఎన్నికల హామీ నుంచి న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మామ్దానీ వెనక్కి తగ్గారు. నగర పరిపాలనా రంగానికి అటువంటి అరెస్టులు చేసే స్వతంత్ర చట్టపరమైన అధికారం లేదని న్యాయ సమీక్షలో తేలడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.

## సౌదీ అణు ఒప్పందానికి ట్రంప్ ఆమోదం



**వాషింగ్టన్, జులై 22:** పశ్చిమాసియాలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సౌదీ అరేబియాతో అత్యంత ప్రాధాన్యమున్న 30 యేళ్ల పౌర అణు ఒప్పందానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారికంగా ఆమోదంతెలిపారు. ఈచారిత్రక ఒప్పందం ద్వారా సౌదీ అరేబియా భూభాగంలోనే యూరేనియం శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశం లభిస్తుంది. వాషింగ్టన్, రియాద్ సంయుక్తంగా నిర్వహించే అధ్యయనంలో సాధ్యమేనని తేలితే, అమెరికన్ కంపెనీలు ఈ శుద్ధి కేంద్రాన్ని నిర్మిస్తాయి. తద్వారా విదేశీ పోటీదారులను పక్కనపెట్టి, సౌదీ అణు మౌలిక సదుపాయాల నిర్మాణంలో అమెరికా సంస్థలు పదిలమైన స్థానాన్ని దక్కించుకోవడమే కాకుండా వేల కోట్ల డాలర్ల వ్యాపార ఒప్పందాలను పొందుతాయి.

## ఉగ్రకాల్పుల్లో జవాను మృతి, మరొకరికి తీవ్రగాయాలు



**శ్రీనగర్,జులై 22:** జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఒక జవాన్ మరణించగా, మరొకరు గాయపడ్డారు. ఈ ఘటన బుధవారం, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్-కోకెర్‌నాగ్ రోడ్డు మార్గంలో జరిగింది. స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ (ఎస్‌ఒజి)కి చెందిన ఇద్దరు జవాన్లు బుధవారం ఉదయం అనంత్‌నాగ్-కోకెర్‌నాగ్ రోడ్డులో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో అక్కడికి వచ్చిన తీవ్రవాదులు ఈ జవాన్లపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన ఇతర భద్రతా సిబ్బంది వెంటనే వారిని చికిత్స కోసం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఆ ఇద్దరిలో తీవ్ర గాయాల కారణంగా ఒక జవాన్ అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు.

23-7Pg6exHMNWJQE_23-7Pg6exHMNWJQE.qxd 22/Jul/26 10:52 PM Page 1



# అంతర్జాతీయ మహిళా క్రికెట్‌లో ఆణిముత్యం నల్లపురెడ్డి శ్రీచరణి

## ఎపి జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ నాగలక్ష్మి



టీమిండియా మహిళా క్రికెటర్ నల్లపురెడ్డి శ్రీచరణి సత్కరిస్తున్న జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ నాగలక్ష్మి

**విజయవాడ, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ రంగ ఉద్యోగుల కుటుంబాల నుంచి భారత క్రికెట్‌కు ప్రాతినిధ్యం వహించిన ప్రతిభావంతులైన క్రీడాకారులు రావడం మొత్తం విద్యుత్ కుటుంబానికే గర్వకారణమని ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (ఎపి జెన్‌కో) మేనేజింగ్ డైరెక్టర్ నాగలక్ష్మి ు, పేర్కొన్నారు. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు (ఎపి ఎస్ఇబి)లో ఉద్యోగిగా పనిచేసిన మొహ్మద్ అజీజిద్దీన్ కుమారుడిగా భారత పురుషుల క్రికెట్ జట్టుకు నాయకత్వం వహించిన మాజీ కెప్టెన్ మొహమ్మద్ అజారుద్దీన్ దేశానికి విశిష్ట సేవలు అందించారన్నారు. నేడు రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఆర్‌టిపిపి) ఉద్యోగి చంద్రశేఖర్ రెడ్డి కుమార్తె నల్లపురెడ్డి శ్రీచరణి భారత మహిళల క్రికెట్ జట్టులో స్థానం సంపాదించి దేశం తరపున రాణించడం విద్యుత్ రంగ చరిత్రలో మరో గర్వించదగ్గ విషయం అని ఆమె అన్నారు. బుధవారం విజయవాడలోని విద్యుత్ సౌధలో ఎపి జెన్‌కో ఆధ్వర్యంలో భారత మహిళల క్రికెట్ జట్టు సభ్యురాలు నల్లపు రెడ్డి శ్రీచరణికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లా డుతూ, భారత పురుషుల జట్టులో మొహమ్మద్ అజారుద్దీన్, మహిళల జట్టులో నల్లపురెడ్డి శ్రీచరణి వంటి క్రీడాకారులు విద్యుత్ రంగ ఉద్యోగుల కుటుంబాల నుంచి దేశానికి ప్రాతినిధ్యం వహించడం ప్రతి విద్యుత్ ఉద్యోగికి స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యుత్ రంగ ఉద్యోగుల కుటుంబాల నుంచి భారత క్రికెట్‌కు ఇద్దరు అంతర్జాతీయ క్రీడాకారులు రావడం విద్యుత్ శాఖకు విశేష గౌరవాన్ని తీసుకువచ్చిందని ఆమె పేర్కొన్నారు. వైఎస్సార్ కడప జిల్లా నుంచి భారత మహిళల క్రికెట్ జట్టుకు ఎంపికైన తొలి మహిళా క్రికెటర్లలో ఒకరిగా నిలిచిన శ్రీచరణి, గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా కృషి, పట్టుదల, ప్రతిభ ఉంటే అంతర్జాతీయ స్థాయికి చేరుకోవచ్చని యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొ న్నారు. విద్యుత్ రంగ ఉద్యోగుల కుటుంబాల్లోని పిల్లలు విద్య, క్రీడలు, ఇతర రంగాల్లో మరెన్నో ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, నల్లపురెడ్డి శ్రీచరణి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి భారతదేశానికి, ఆంధ్ర ప్రదేశ్‌కు, విద్యుత్ కుటుంబానికి మరింత కీర్తి తీసుకురావాలని జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ నాగలక్ష్మి ు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీ చరణి మాట్లాడుతూ, తనతండ్రి పని చేస్తున్న సంస్థలో తనకు జరిగిన ఈ సన్మానం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జరుగబోయే క్రికెట్ పోటీల్లో మరింత మెరుగైన ప్రతిభను కనబరుస్తానని ఆమె ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీచరణి కుటుంబ సభ్యులతో పాటు ఎపి జెన్‌కో డైరెక్టర్లు ఉషా, సుజయ్ కుమార్, అశోక్ కుమార్ రెడ్డి, ఎపిపిడిసిఎల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎపి ట్రాన్స్‌కో డైరెక్టర్లు ఎవికె భాస్కర్, జెవి రావు,




## కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుపతిలో నిరసన

**తిరుపతి, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** నీట్ పరీక్షల్లో అక్రమార్కులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపి, లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రియాంక గాంధీతో బాటు ఆ పార్టీ ఎంపీలు ఆందోళనకు దిగితే వారిని బలవంతంగా అరెస్టు చేసి నిర్బంధించడాన్ని తిరుపతిలో నిరసన వ్యక్తం చేశారు. అణచివేయాలని చూస్తే మరింతగా ఉద్యమాలు విస్తరిస్తాయన్నారు. దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ప్రధాని ఇంటి ముందు బైఠాయించడం ఇదే తొలిసారి అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఉద్యమాలు తీవ్రతరం అవుతాయని కాంగ్రెస్ తిరుపతి అధక్షుడు గౌడపేర చిట్టిబాబు హెచ్చరించారు. రాహుల్, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ఎంపిల అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ నేతలు తిరుపతిలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం ముందు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చిత్రపటం దగ్ధం చేశారు. ఈ ర్యాలీలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలగురవం బాబు, తిరుపతి అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ నేతలు వెంకట నరసింహులు, కంభంపాటి మురళీకృష్ణ, తలప దామోదర్ రెడ్డి, రమేష్ రెడ్డి, దాసరి రత్నం, చిరంజీవి, కరీముల్లా, శ్రీనివాస్ గౌడ్, ఇళయరాజా, చిత్తూరు శివశంకర్, తవన్ కళ్యాణ్, శివకుమార్, గొడుగు చింత గోపి జ్యోతీశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల నిధులతో అంగన్‌వాడి భవనాలు



అంగన్‌వాడి భవనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్, జులై 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గ్రామా ల్లో పరిశ్రమల నిధులతో అభివృద్ధి కార్య క్రమాలను చేపడుతున్నట్లు శాసన సభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి వివరించారు. బుధవారం శ్రీకాళహస్తి మండలం చల్లపాళెం బిసి కాలనీలో అంగన్‌వాడి భవనాన్ని, అలాగే తిరుమంజనం వారి కండ్రిగలో ఆర్‌ఓ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. వీటికి నిధులు హిందూ స్తాన్ బెవరేజస్(కోకా కోలా) సియస్ఆర్ ప్రాజెక్టు నిధులతో అభివృద్ధి కార్యక్రమా లను చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ పిల్లల అభివృద్ధి కోసం కోకా కోలా యాజ మాన్యం ముందుకు రావటం అభినంద నీయం అన్నారు.

ఈ కార్యక్రమాల్లో కోకా కోలాకు చెందిన హిమాన్షు, జడ్‌పిటిసి వెంకట సుబ్బారెడ్డి, మార్కెటింగ్ కమిటి చైర్మన్ చెంచయ్య నాయుడు, మండలాధ్యక్షుడు కృష్ణయాదవ్, బత్తిరెడ్డి, తాటపర్తి రవీంద్రనాథ్ రెడ్డి, జగదీశ్వర రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కామేష్ యాదవ్, సుదర్శనం రెడ్డి, సిడిపిఓ శాంతి దుర్గ, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ద్రౌపదీ సమేత అర్జునుడు ఊరేగింపు



**శ్రీకాళహస్తి, జులై 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ద్రౌపదీ సమేత అర్జునుడు వధూవరులుగా పట్టణంలో బుధవారం దర్శనమిచ్చారు. ఆలయం వద్ద కన్నుల పండువగా అర్జునుడు ద్రౌపదీ వివాహం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఇఓ బికె వెంకటేశులు, డిప్యూటీ ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి, ఎంఎస్‌రెడ్డి, దేవస్థానం అధికారులు, ఉద్యోగస్తులు హాజరయ్యారు. బుధవారం ఉదయం స్వామి అమ్మవార్లు సప ్పర వాహనంలో దర్శనమిచ్చారు.

కళ్యాణ ముస్తాబుతోనే అర్జునసమేత ద్రౌపదీ అమ్మవారిని చక్కగా సప్పరంలో ప్రతిష్టించారు. ఆలయ సంప్రదాయంతో పూజారి పురుషోత్తంలు స్వామి అమ్మవార్లకు హారతులిచ్చి ఊరేగింపును ప్రారంభించారు.

మేళ తాళాలు పంబజోళ్ల మోతతో ఊరేగింపు జయరామారావువీధి, బజారువీధి, తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధుల మీదుగా సాగింది. మధ్యాహ్నం ఆలయంలో రాజసూయ యాగం ఘట్టాన్ని భారతంలో చదివి భక్తులకు వినిపించారు. రాత్రి రాజసూయ యాగాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి వర్షం కురుస్తున్నా స్వామి అమ్మవార్ల గ్రామోత్సవంను కన్నుల పండువగా నిర్వహించారు.

## పిల్లలే మన సంపద

- వారి చదువులే మనకు తరగని ఆస్తి
- విద్యా శాఖ మంత్రి నారా లోకేష్



**విజయవాడ, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** పిల్లలే మన సంపద. వారి చదువులే మనకు తరగని ఆస్తి అని ఎపి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. 'తల్లికి వందనం' కార్యక్రమంలో లబ్దిదారులకు నిధులు జమ బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ 'ఎక్స్'లో తల్లివందనం లబ్దిదారులను అభినం దిస్తూ పోస్టు చేసారు. "విద్యే మన రాష్ట్ర వెలకట్టలేని పెట్టుబడి. ఏ ఒక్క చిన్నారి విద్యకు దూరం కాకూడదనేది మా కూటమి ప్రభుత్వం లక్ష ్యం. అందుకే ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఇచ్చే పథకం తల్లికి వందనం రూపొం దించారు. వరుసగా రెండో ఏడాది తల్లికి వందనం నిధులు విద్యా సంవత్సరం ఆరంభంలోనే విడుదల చేసాం. తల్లికి వందనం ద్వారా ఈ ఏడాది 67.47 లక్షల మంది విద్యా ర్థుల తల్లులు 42.70 లక్షల మంది బ్యాంకు ఖాతాల్లో రూ.10,120.78 కోట్లు జమ చేస్తున్నాం. ఈ ప్రక్రియ 24 వరకు కొనసాగుతుంది. పిల్లలను చదివించే ప్రతి తల్లికీ నా వందనం" అని మంత్రి

## తిరుమలలో వేడుకగా మలయప్ప పల్లవోత్సవం



**తిరుమల, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో బుధవారం సాయంత్రం పల్లవోత్సవం వేడుకగా జరిగింది. మైసూరు మహారాజు జయంతిని పురస్కరించుకుని ఈ పల్లవోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సాయంత్రం సహస్రదీపాలంకారసేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఊరేగింపుగా కర్ణాటక సత్రానికి వేంచేపు చేసి మైసూర్ సంస్థానం తరపున మహారాణి, యువరాజు ఆతిథ్యాన్ని స్వీకరించారు. అనంతరం కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, మైసూరు సంస్థానం ప్రతినిధులు స్వామి, అమ్మవార్లకు ఆహ్వానం పలికి ప్రత్యేక హారతి సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు నరేష్, దర్శన్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## శ్రీవారి సేవలో వ్యాసాశ్రమం పరిపూర్ణానందస్వామి

**తిరుమల, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆషాడమాసం సందర్భంగా తిరుపతి జిల్లా ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతి పరిపూర్ణానందగిరి స్వామి శిష్యులతో కలిసి బుధవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ఆలయ సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించు కున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి ఆశీస్సులతో మంచి వర్షాలు కురవాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో 26న తులసి మహత్యం ఉత్సవం



**తిరుమల, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో ఈనెల 26న పవిత్రమైన తులసి మహత్యం ఉత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున 4.30 గంటల నుండి 6.30 గంటల వరకు గోవిందరాజస్వామి గరుడవాహనాన్ని అధిరోహించి ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్య దర్శనభాగ్యం కల్పించనున్నారు. అనంతరం ఉదయం 6.30 గంటల నుండి 7.30 గంటల వరకు స్వామివారి ఆస్థానం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అర్చకులు తులసి మహత్యం గురించి పురాణ పఠనం చేసి తులసీదేవి వైభవాన్ని భక్తులకు వివరిస్తారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తారు. ఈ దివ్య ఉత్సవంలో పాల్గొని గోవిందరాజ స్వామి అనుగ్రహం పొందాలని టిటిడి భక్తులను ఆహ్వానిస్తోంది.

## మేఘావృతంతో ఆలయ ప్రాంగణం కనువిందు

**తిరుమల, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** మారిన వాతావరణంతో శేషాచలంలోని తిరుమల ఆలయం పరిసరాలు ఆహ్లాదకరంగా మారాయి. బుధవారం ఉదయం శ్రీవారి ఆలయం ముందు పావురాలు సందడి చేస్తూ భక్తులను ఆకట్టుకున్నాయి. గుంపుగా వచ్చిన పావురాలు ఆలయం ముందు విహరించడం ఆధ్యాత్మిక వాతావరణానికి మరింత అందాన్ని తీసుకువచ్చింది. భక్తులు తమ సెల్‌ఫోన్‌లలో ఈ అనుభూతిని చిత్రీకరించారు.



# తిరుమల ఘాట్‌లో ఆంజనేయస్వామి విగ్రహం చోరీ

- రాతి విగ్రహం మాయంపై దిగ్భ్రాంతి



**తిరుమల, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌లోని 7వ మైలువద్ద ఉన్న ప్రసన్నాంజనేయస్వామి విగ్రహం క్రింది భాగంలోని ఒక అడుగు రాతివిగ్రహం చోరీ జరిగింది. అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిన ఈ చోరీ సంఘటన అటు భక్తుల్లో ఇటు టిటిడిలో పెద్ద దుమారం రేపుతోంది. దేవుని విగ్రహాన్ని చోరీ చేసుకెళ్ళడం వెనుక ఉన్న పెద్ద తతంగం ఏమిటనేది ఇప్పుడు హిందూ వర్గాల్లో కలకలంగా మారింది. బుధవారం వేకువజామున 2గంటల ప్రాంతంలో 7వ మైలువద్ద ఒక అడుగు ఆంజనేయస్వామి రాతివిగ్రహం ఎలా చోరీ జరిగిందనేది ఇప్పుడు భక్తులను తీవ్రంగా కలచివేస్తోంది. ఆ సమయంలో భద్రత సిబ్బంది కూడా కునుకుతీస్తుంటారు. అలాంటిది మొదటి ఘాట్ రోడ్‌లో 7వమైలు వద్ద ఉన్న క్రింద అమర్చిన ఆంజనేయస్వామి రాతి విగ్రహాన్ని ఓ వ్యక్తి టవల్‌లో దాచి ఎత్తుకెళ్ళాడు. ఈ చోరీలో ఇద్దరు ముగ్గురు పాల్గొని ఉంటారనేది అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాతికేళ్ళుగా కొలువై ఉన్న స్వామివారి రాతి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోవడం తిరుమల చరిత్రలోనే ఒక పవిత్రతకు కళంకంగా భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అర్ధరాత్రి యాత్రికుల కదలికలుగానీ, భద్రత సిబ్బంది గానీ ఎవరూ లేని సమయాన్ని ఆసరాగా చేసుకుని విగ్రహాన్ని ఎత్తుకెళ్ళినట్లు ప్రాథమిక సమాచారం బట్టి తెలుస్తోంది. ఉదయం 5గంటల ప్రాంతంలో పూజలు చేసేందుకు వచ్చిన భక్తులు, ఆలయ సిబ్బంది విగ్రహం ఉండాల్సిన స్థానంలో లేకపోవడాన్ని గమనించి తిరుమల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ విభాగానికి, తిరుమల 2టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, టిటిడి సెక్యూరిటీ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. తిరుమల పోలీసు యంత్రాంగం క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించి క్షేత్రస్థాయి ఆధారాలను సేకరించారు.

ఘాట్ రోడ్లలోని చెక్‌పోస్టులు, ఏడో మైలు పరిసర ప్రాంతాల్లో ఉన్న సిసి కెమెరాల పుటేజీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఓ వ్యక్తి ఆలయంలోకి వెళ్లి విగ్రహంతో పరుగులు పెడుతున్న దృశ్యాలు వీడియోల్లో రికార్డు అయ్యాయి. అర్ధరాత్రి సమయంలో ఆ మార్గంలో వెళ్లిన వాహనాల వివరాలను, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించారు. పోలీసులు 10 బృందాలతో దర్యాప్తు వేగవంతం చేశారు. నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుని, ఆంజనేయస్వామి విగ్రహాన్ని యథాస్థానంలో పునఃప్రతిష్ఠిస్తామని టిటిడి అధికారులు తేల్చారు. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ అంశంపై పూర్తి స్థాయి నిజాలను వెలికితీస్తామని, ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తిరుమల పోలీసులు తెలిపారు.

## నడకదారిలో భద్రతా లోపం

- 'పెద్ది' పోస్టర్‌తో తిరుమలకు అభిమాని




**తిరుమల, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చే అలిపిరి నడకమార్గంలో భద్రతా వైఫల్యం మరోసారి ప్రస్ఫుటమైంది. నడక మార్గాల్లో క్షుణ్ణంగా తనిఖీ చేసే భద్రత సిబ్బంది కొన్ని సమయాల్లో భక్తుల వద్ద ఉంటున్న నిషేధిత పదార్థాలు, వస్తువులను గుర్తించడంలో విఫలమవుతున్నారు. తాజాగా బుధవారం ఏకంగా అలిపిరి నడక మార్గంలో మోకాళ్ళపర్వతం వద్ద 'పెద్ది' చిత్రం పోస్టర్‌ను ఓ మహిళ భక్తురాలు ప్రదర్శించడం దుమారం రేపింది.

కడప జిల్లాకు చెందిన యువతిగా టిటిడి విజిలెన్స్ సిబ్బంది గుర్తించారు. ఏకంగా యువతి పెద్ది పోస్టర్‌తో తిరుమలకు రావడం, మోకాళ్ళ పర్వతం వద్ద మెట్లపై ప్రదర్శించడం విమర్శలకు తావిచ్చింది.

కడప జిల్లాకు చెందిన సితార 'పెద్ది' చిత్రం విజయవంతం కావడంతో శ్రీవారికి మొక్కుతీర్చుకునేందుకు కాలినడకన బుధవారం మధ్యాహ్నం తిరుమలకు వస్తుంది. ఆమె కాలిబాట మార్గంలో 'పెద్ది' చిత్రం పోస్టర్‌ను పట్టుకుని రావడంతో కలకలం రేపింది. ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రంలో ఆలయానికి సినిమా పోస్టర్ తేవడంపై భక్తులు అసహనం వ్యక్తం చేశారు. టిటిడి భద్రత సిబ్బంది దీనిపై చర్యలు తీసుకోనున్నారు.

# నడకమార్గాల్లో 'కంచె' అసంభవమేనా!?

- హైకోర్టు ఆదేశించినా నిపుణుల కమిటీ విముఖత



**తిరుమల, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** 'గోవిందా... గోవింద' నామస్మరణతో దేశం నలుమూలల నుండి ఎంతో భక్తిభావంతో తిరుమలకు అలిపిరి, శ్రీవారిమెట్టు కాలినడక మార్గాల్లో నడచివచ్చే భక్తుల భద్రతకు టిటిడి చర్యలు తీసుకుంటున్నా వన్యప్రాణుల కట్టడి చేయలేక పోతుండటం చర్చనీయాంశంగా మారింది. నాలుగేళ్ళ క్రిందట అలిపిరి కాలినడక మార్గంలో చిరుతపులి ఓ బాలుడ్ని ఎత్తుకెళ్ళి తీవ్రంగా గాయపరచగా మరో బాలికపై దాడిచేసి చంపితిన్న విషాద ఘటన తెలిసిందే. ఇంకా పలు సందర్భాల్లో చిరుతపులులు ఘాట్‌రోడ్లలో వాహనదారులపై దాడిచేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాలినడక మార్గంలో మెట్లకు ఇరువైపులా ఇనుపకంచే ఏర్పాటు చేస్తే భక్తులకు భద్రత కల్పించవచ్చనే సూచనలు అప్పట్లో వెల్లువెత్తాయి. ఆ దిశగా కొందరు హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం ధర్మాసనం కూడా కంచె ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఆదేశించింది. తిరుపతి అలిపిరి నుండి తిరుమలకు కాలినడక మార్గం సుమారు 10కిలోమీటర్లు దూరం అటవీ ప్రాంతంలోనే ఉంది. 3,550 మెట్లు మార్గంలో భక్తులు ప్రయాణానికి ఐదుగంటల సమయం పడుతుంది. ఈ మధ్యదూరం పూర్తిగా అటవీ ప్రాంతానికి ఆనుకునే ఉంది. అడపాదడపా చిరుత పులులు, ఎలుగుబంట్లు, ఏనుగులు ఆహారం కోసం, వన్యప్రాణి సంతతి ఉత్పత్తి కోసం అడవిని వదలి దారితప్పి ఇలా నడకమార్గాల్లోకి. ఘాట్‌రోడ్లపైకి వచ్చేస్తున్నాయి. ఎక్కడైనా ఒంటరిగా కనిపిస్తే దాడి చేస్తుండటంతో భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. అలిపిరి నడక మార్గంలో వన్యప్రాణుల నుంచి రక్షణ కోసం ఇనుప కంచె (ఫెన్సింగ్) ఏర్పాటుపై 2022లోనే ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. నడక మార్గంలో వన్యప్రాణుల దాడులను అరికట్టడానికి అలిపిరి నుండి తిరుమల వరకు దారికి ఇరువైపులా ఇనుప కంచె ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశించింది.

**అత్యాధునిక సాంకేతికతతో గుర్తింపు:** కాలినడక మార్గాల్లో భక్తుల రక్షణ చర్యలపై టిటిడి, అటవీశాఖ ప్రత్యేక దృష్టి సారించాయి. క్రూరమృగాల బారినుండి కాపాడటానికి అడవిలో అధునాతన ట్రాప్ కెమెరాలు ఏర్పాటుచేసి వాటి కదలికలను గమనిస్తున్నారు. ఈ ఘటనల నేపథ్యంలో తిరుమలకు వచ్చే కాలినడక భక్తుల రక్షణకు టిటిడి అధికారులు మరింతగా ఫోకస్ చేస్తున్నారు. నడకదారి భక్తులకు రక్షణ కల్పించేందుకు మెట్లమార్గాల్లో ఇరువైపులా ఇనుపకంచే ఏర్పాటు ప్రతిపాదనలు టిటిడి తయారుచేసి కేంద్రానికి, రాష్ట్రానికి పంపారు. క్రూరమృగాల కదలికలు నియంత్రించడానికి, మెట్లమార్గాల్లో రాకుండా చూసేందుకు కంచే ఏర్పాటు శరణ్యమని భావించారు. అయితే నడక మార్గంలో కంచె వేయటం మరింత ప్రమాదకరమనే సూచనలను కమిటీ సూచించింది. చిరుతలు చెట్టుపైకి ఎక్కి కొమ్మలపై చిరుత హాయిగా నిద్రపోతుందని, అలాంటిది ఐదు, పది అడుగుల ఎత్తైన కంచెలు చిరుతలను ఏ మాత్రం ఆపలేవనే వాదన వినిపించారు. మెట్లకు ఇరువైపులా కంచె వేసినా చిరుతలు దూకి కంచె లోపలికి పొరపాటున వస్తే, అప్పుడు ఇంకా పెద్ద ప్రమాదమే జరిగే అవకాశం ఉంటుందనేది కూడా కమిటీ తేల్చింది. ప్రాణభయంతో జనాల మధ్య తొక్కిసలాట, అదే ప్రాణభయంతో చిరుతలు కూడా మనుషులపై దాడిచేస్తే పరిస్థితి ఏంటనేది ఆందోళనకరమని స్పష్టం చేసింది. కంచే ప్రమాదకరమని కూడా తేల్చింది. దీనికంటే భక్తులకు చేతికర్రలు ఇచ్చి పంపడం వల్ల భద్రతకు ఢోకా ఉండదని 2023లో టిటిడి ధర్మకర్తల మండలి చేతికి కర్రలు ఇచ్చి పంపింది. ఆ తరువాత చిరుతల సంచారం తగ్గడంతో చేతికర్రలకు స్వస్తిచెప్పారు. అలిపిరి, శ్రీవారిమెట్టు నడకమార్గాల్లో అత్యవసర సమయాల్లో క్షణాల్లో స్పందించేందుకు శాశ్వత ప్రాతిపదికన ప్రత్యేక రక్షణ బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. భక్తుల భద్రత కోసం నడక మార్గంలో రాత్రి 9.30గంటల వరకే సమయం కేటాయించారు. గుంపులుగుంపులుగా భక్తులను 50మంది నుండి వందమంది వరకు అనుమతినిస్తున్నారు. ఒక్కరే కాకుండా గుంపులుగా వెళ్లటం వలన క్రూరమృగాలు దగ్గరికి రావని టిటిడి అధికారులకు అటవీశాఖ సూచనలు చేసింది. అటవీమార్గంలో వన్యప్రాణుల సంచారాన్ని నిరంతరం పర్యవేక్షి ంచేందుకు టిటిడి అటవీ శాఖ, విజిలెన్స్, ఇంజినీరింగ్, ఆరోగ్య శాఖలతో బాటు సంబంధిత అన్ని విభాగాల మధ్య సమన్వయాన్ని మరింత మెరుగుపర చుకుని, సమర్థవంతమైన పర్యవేక్షణతో సమాచార మార్పిడి, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనకు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. నడకమార్గంలో లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయం వద్ద ప్రత్యేక అత్యవసర ప్రతిస్పందన బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ బృందానికి అవసరమైన సిబ్బంది, ఆధునిక పరికరాలు, వాహనాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులో ఉంచి, వన్యప్రాణుల ఘటనలు చోటుచేసుకున్న వెంటనే తక్షణమే స్పందించేలా శాశ్వత

23-7Pg7exHMNWJQE_23-7Pg7exHMNWJQE.qxd 23/Jul/26 12:01 AM Page 1



## వైభవంగా నృసింహుని స్వర్ణ గరుడోత్సవ సేవ

**• భక్తి శ్రద్ధలతో స్వామి వారి జన్మనక్షత్ర వేడుకలు**



**రాపూరు (నెల్లూరు), జులై 22 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి బుదవారం స్వర్ణ గరుడోత్సవ సేవ నిర్వహించారు. స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా తెల్లవారుజామున స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, చందనాలంకారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు స్వామి వారికి శాంతి హోమం నిర్వహించిన అనంతరం స్వామి వారి నిత్యకళ్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన స్వర్ణ గరుడవాహనంపై శ్రీవారిని వుంచి స్వామివారికి క్షేత్రోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవాయిద్యాలు, గిరిజన వాయిద్యాల మద్య నిర్వహించిన స్వామివారి స్వర్ణ గరుడవాహన క్షేత్రోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావల్సిన భోజన, వసతి ఏర్పాట్లును ఆలయ ఇన్‌చార్జ్ ఇఓ కె.జనార్ధన్ రెడ్డి పర్యవేక్షణలో ఆలయ సూపరింటెండెంట్ పాలవల్లి లక్ష్మీనారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, పెంచలస్వామి, హరిష్ ఇతర సిబ్బంది పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

**25న వైకుంఠనాథ అలంకారంలో నృసింహుడు:** 25వ తేది శనివారం తొలి ఏకాదశి (పాల కడలిలో యోగనిద్రకి స్వామి ఉపక్రమించే రోజు) సందర్భంగా స్వామి వారి మూలమూర్తికి అభిషేకం నిర్వహించనున్నట్లు ఇఓ తెలిపారు. అనంతరం స్వామి వారికి వైకుంఠనాథ అలంకారం నిర్వహించి శేషవాహనం పై ఉభయ దేవేరులతో శేషవాహనోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఆంజనేయుని విగ్రహం చోరీ కేసు ఛేదన!

**• ఒంగోలులో అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**తిరుమల, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల మొదటిఘాట్‌రోడ్డులోని 7వ మైలు వద్ద 30 అడుగుల ప్రసన్న ఆంజనేయస్వామి విగ్రహం క్రిందిభాగంలో ఉన్న ఆంజనేయుని విగ్రహం చోరీ కేసులో పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ దొంగతనం జరిగిన 15గంటల్లోనే తిరుపతి జిల్లా తిరుమల పోలీసులు కొంత పురోగతి సాధించారు. బుధవారం తెల్లవారుజామున ఘాట్‌రోడ్డులోని 7వ మైలు వద్ద ఆంజనేయస్వామి రాతి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తి చోరీ చేయడం, ఉదయం భక్తులు గమనించడం జరిగింది. దీనిపై వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ 20 మంది పోలీసు బృందాలు రంగంలోకి దిగిన 15గంటల్లోనే ఈ కేసును ఛేధించారు. నిందితుడ్ని ఒంగోలు రైల్వేస్టేషన్‌లో ఆంజనేయుని విగ్రహంతో సహా అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న విగ్రహాన్ని తిరుమల పోలీసులు స్వాధీనం చేసుకుని నిందితుడు విశాఖపట్నం వాసి జశ్వంత్ కుమార్‌ను తిరుమలకు తీసుకువస్తున్నారు. మొత్తంమీద దేవుని మహిమ ఉందని భక్తుల్లో మరోసారి ప్రస్ఫుటమైంది. అయితే ఎందుకు విగ్రహం చోరీ చేయాల్సి వచ్చింది అనేది గురువారం తిరుమలలో పోలీసులు వెల్లడించనున్నారు. మొత్తంమీద హిందూ భక్తులను తీవ్రంగా కలచివేసిన ఆంజనేయుని విగ్రహం చోరీ నిందితుడిని 15 గంటల వ్యవధిలోనే పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో అంతా దేవుని మహిళ అన్నట్లు చర్చ మొదలైంది.

## పంచదార్ల రెవెన్యూ భూముల అక్రమ తవ్వకాల్లో పర్యావరణ ఉల్లంఘనలపై విచారణ

**• డి.సిఎం పవన్ కల్యాణ్ ఆదేశం • నో మైనింగ్ జోన్‌గా ప్రకటించాలని రెవెన్యూ, మైనింగ్ శాఖలకు సూచన • సహజ జలధారల సంరక్షణకు చర్యలు • పురాతన ఆలయ పరిరక్షణ మనందరి బాధ్యత • శ్రీ ఉమా ధర్మలింగేశ్వర ఆలయ సంరక్షణకు పురావస్తు, దేవాదాయ శాఖలు చర్యలు తీసుకోవాలని హుకుం**

**విజయవాడ, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండల పరిధిలోని పంచదార్ల కొండపై రెవెన్యూ భూముల్లో జరుగుతున్న గ్రావెల్ తవ్వకాల్లో పర్యావరణ నిబంధనల ఉల్లంఘనలపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖలను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. పంచదార్ల కొండ తవ్వకాల్లో అక్రమాలపై అనకాపల్లి జిల్లా కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో మాట్లాడారు. కలెక్టర్ ఇచ్చిన ప్రాథమిక నివేదికను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్, పీసీబీ అధికారుల ప్రాథమిక నివేదికల్లో మైనింగ్ అనుమతులు పొందిన సంస్థ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినట్టు ప్రాథమిక ఆధారాలు ఉన్న క్రమంలో పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా గ్రావెల్, మట్టి తవ్వకాలకు పాల్పడిన సదరు సంస్థపై నిబంధనల మేరకు జరిమానా విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మైనింగ్ కారణంగా పంచదార్ల కొండ దిగువన ఉన్న శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి ఆలయం, సహజ జలధారల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని సంరక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. జలధారల రంగు మార్పుపై జాతీయ జలవిజ్ఞాన సంస్థ శాస్త్రవేత్తలను ఆహ్వానించి, ఆ జలధార మూలాలను పరిశీలించి, సహజ ప్రవాహ సంరక్షణకు సంబంధించిన శాస్త్రీయ నివేదికలు తీసుకోవాలన్నారు. సహజ జలధారల సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించిన సంస్థపై జరిమానా తోపాటు పర్యావరణ పునరుద్ధరణ బాధ్యత కూడా వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పురాతన ఆలయాలు, ప్రకృతి వనరుల సంరక్షణ బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. పంచదార్ల కొండ వద్ద ఉన్న శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి ఆలయ పరిరక్షణకు పురావస్తు శాఖ, దేవాదాయ శాఖ సంయుక్త కార్యాచరణ చేపట్టాలని నిర్దేశించారు. దీంతోపాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పంచదార్ల కొండ పరిసరాలను నో మైనింగ్ జోన్‌గా ప్రకటించాలని రెవెన్యూ, మైనింగ్ శాఖలకు సూచించారు. సదరు మైనింగ్ సంస్థకు ఇచ్చిన పర్యావరణ అనుమతులు, ఎస్టాబ్లిష్ మెంట్, ఆపరేషన్స్ అనుమతులు తక్షణమే రద్దు చేయాలన్నారు.

## బ్రహ్మం చౌదరికి మంత్రి లోకేష్ పరామర్శ



**విజయవాడ, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మం చౌదరిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. మణిపాల్ ఆసుపత్రికి వచ్చిన మంత్రి.. బ్రహ్మం చౌదరిని కలిశారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. బ్రహ్మం మాట్లాడుతూ ప్రస్తుతం అంతా బాగానే ఉందని తెలిపారు. మణిపాల్ వైద్యులతో లోకేష్ మాట్లాడగా బ్రహ్మం చౌదరి పూర్తిగా కోలుకున్నారని, త్వరలో డిశ్చార్జ్ చేస్తామని వారు తెలిపారు. బ్రహ్మం చౌదరి సతీమణి గౌతమి శ్వేతతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

## ఇక గుంటూరులోని ఆరు జిల్లాల ఆడిట్స్

**• జిఎస్‌టి ఆడిట్ అసిస్టెంట్ కమిషనర్ జిట్టా వెంకటేశ్వర్లు**

**గుంటూరు లీగల్, జులై 22 ప్రభాతవార్త:** కృష్ణా, ఎన్.టి.ఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలలోని జీఎస్టీ రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారుల అకౌంట్స్, రిటర్న్స్ తనిఖీ నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం గుంటూరు అరండల్ పేట 3/2లో ఆడిట్ సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిందని సెంట్రల్ జీఎస్టీ ఆడిట్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ జిట్టా వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఐ.ఆర్.ఎస్ అధికారి అయిన వెంకటేశ్వర్లు ముంబై నుండి బదిలీపై వచ్చి, ఈ సర్కిల్‌కు అసిస్టెంట్ కమిషనర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ సూపరింటెండెంట్లు, ఇన్స్పెక్టర్లు తో కూడిన ఎనిమిది బృందాలు ప్రతిరోజు, ముందుగా నోటీసు పంపిన పన్ను చెల్లింపుదారుల వ్యాపార రికార్డులు, లావాదేవీల సమగ్రతను పరిశీలిస్తాయన్నారు. పన్ను తేడా లేదా లోపాలు గుర్తిస్తే, పన్ను చెల్లింపుతో పాటు వడ్డీ, జరిమానాతో సహా డిమాండ్ నోటీసు జారీ చేయబడుతుందని హెచ్చరించారు. జీఎస్టీ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఎ.పి సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్, సెంట్రల్ ట్యాక్స్ పెన్షనర్స్ అసోసియేషన్ నేతలు పి.వి.సత్యనారాయణ, గుమ్మడి సీతారామయ్య చౌదరి, ఎన్.ఎస్. నగేష్ బాబు, పి. కోటేశ్వరరావు తదితరులు నూతన అసిస్టెంట్ కమిషనర్‌కు అభినందనలు తెలిపారు.

## కేంద్రంతో ఫలించిన చర్చలు

### రైతు కష్టానికి అండగా కూటమి ప్రభుత్వం

**• జిఎస్‌టి తగ్గింపు, అదనపు సాయంపై కేంద్రం నుంచి శుభసూచనలు**

**• వాస్తవాలు తెలుసుకుని కూడా జగన్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు**

**• వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**విజయవాడ, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పొగాకు, ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రెండు రోజులు ఢిల్లీలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, లలన్ సింగ్, శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో విస్తృతంగా చర్చలు జరిపామని, రైతులకు ఊరటనిచ్చే నిర్ణయాలు త్వరలో వెలువడనున్నాయని వెల్లడించారు. ముడి పొగాకుపై జీఎస్టీ తగ్గింపు, అదనపు ఆర్థిక సాయం, ఆక్వా ఫీడ్ ధరల నియంత్రణ వంటి కీలక అంశాలపై కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. ఇటీవల కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారమన్‌తో సమావేశమై పొగాకు రైతుల సమస్యలను వివరించామని, ముడి పొగాకుపై జీఎస్టీని తగ్గించాలని కోరామని, ఆ అంశాన్ని జీఎస్టీ కౌన్సిల్ సమావేశ ఎజెండాలో చేర్చి సానుకూల నిర్ణయం తీసుకుంటామని కేంద్ర ఆర్థిక మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా టొబాకో బోర్డు వద్ద రైతుల నుంచి వసూలు చేసిన సుమారు రూ.750 కోట్ల సెస్ నిధుల నుంచి కిలోకు రూ.15 చొప్పున రైతులకు ఆర్థిక సాయం అందించాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. ఈ అంశంపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ఇప్పటికే చర్చలు జరిగాయని, రెండు రోజుల్లో సానుకూల నిర్ణయం వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**రాజకీయ నాటకాలతో రైతులను తప్పుదోవ పట్టించొద్దు:** గొడ్డలి పార్టీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి వ్యవసాయ, ఆక్వా, పొగాకు సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని ప్రయత్నిస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో వ్యవసాయ, నీటిపారుదల రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసిన వ్యక్తి ఇప్పుడు రైతుల పేరుతో రాజకీయాలు చేయడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. పొగాకు రైతుల సమావేశాల పేరుతో నిజమైన రైతులను కాకుండా వైసీపీ కార్యకర్తలకు కండువాలు కప్పి రైతులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భీమవరంలో జరిగిన ఆక్వా రైతుల ముఖాముఖి కార్యక్రమంలో కూడా డబ్బులు ఇచ్చి మహిళలు, వృద్ధులను తీసుకొచ్చి రైతుల సమావేశంగా ప్రచారం చేశారని విమర్శించారు. శ్రీకాకుళం జిల్లాలో ఇటీవల జరిగిన రెండు ఘటనలను ప్రస్తావించిన మంత్రి, మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు కుమారుడికి సంబంధించిన రోడ్డు ప్రమాదం కేసులో నిజానిజాలు వెలుగులోకి రావాల్సి ఉందని, ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుందని తెలిపారు. అలాగే మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం భూ ఆక్రమణ ఆరోపణలపైనా చట్టబద్ధ చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

## ఉద్యోగుల ఆర్థిక సమస్యలపై రాజీ ప్రశ్నే లేదు: జెఏసి చైర్మన్ బొప్పరాజు

**విజయవాడ, జులై 22 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక సమస్యలపై రాజీ పడే ప్రశ్నే లేదని ఎ.పి.జె.ఎ.సి. అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఉద్యోగ సంఘాలతో రాష్ట్ర మంత్రి వర్గ ఉపసంఘం బుధవారం చర్చలు జరిపిన అనంతరం జె.ఎ.సి. నాయకులు పలిశెట్టి దామోదరరావు, టీవీ ఫణి పేర్రాజు, తిమ్మసర్తి నాగేశ్వర రావులు మీడియాతో మాట్లాడారు. చర్చలు సానుకూలంగానే జరిగాయని తాము భావిస్తున్నామని, అయితే, ఉద్యోగుల ఆర్థిక సమస్యల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ఉద్యోగులకు గతవై.సి.పి. ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టి వెళ్లిందని మరల ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 20 వేల కోట్లు పైగా బకాయిలు పేరుకు పోతున్నాయని, ప్రభుత్వాలు మిగిలిన ఏ విషయాల్లోనూ చెప్పని బడ్జెట్ లెక్కలను ప్రభుత్వ ఉద్యోగుల చెల్లింపులు వచ్చేసరికి మాత్రం చెబుతున్నాయని వారు వాపోయారు. ఆర్థిక అంశాల చెల్లింపుల్లో ప్రధానంగా 12వ పీఆర్సీ కమిషనర్ నియామకం, తక్షణమే మధ్యంతర భృతి ప్రకటన, పెండింగ్లో ఉన్న 4 డిఎల ప్రకటన, గత ప్రభుత్వం బకాయిపెట్టిన షుమారు 25వేల కోట్ల రూపాయల పై ప్రభుత్వం ఏ ఉద్యోగులకి, పెన్షనర్‌కు ఎంత చెల్లించాలో ఉద్యోగుల పే స్లిప్‌లలో లేదా బాండ్ల ద్వారా పారదర్శకంగా లెక్కలు చెప్పాలని, వీటిపై ప్రభుత్వం జాప్యం చేయకుండా వెంటనే స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని ఏపీ జేఏసీ అమరావతి పక్షాన కోరామని తెలిపారు.

## తుంగభద్ర సమాంతర కాల్వ నిర్మించాలి

**• వైసిపి రాయలసీమ అధికార ప్రతినిధి కె.వి.రమణ**

**అనంతపురం, జులై 22 ప్రభాతవార్త బ్యూరో:** తుంగభద్ర సమాంతర వరద కాలవ విషయం ఈనెల 27వ తేదీన ఢిల్లీలో కేంద్ర జలవనుల శాఖ ఆధ్వర్యంలో జరిగే తుంగభద్ర హై లెవెల్ కమిటీ సమావేశంలో చర్చించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయలసీమ రీజియన్ అధికార ప్రతినిధి కె.వి రమణ విజ్ఞప్తి చేశారు. సమాంతర వరద కాలవను రాయలసీమలోని అన్ని నదులు, ప్రాజెక్టులకు అనుసంధానం చేస్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని, అందులో భాగంగా ఈ ప్రతిపాదనకు కూటమి ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర ప్రాజెక్టుకు నీళ్ల రాకుండా తుంగభద్ర నది పై భాగంలో అనధికారికంగా అప్పర్ బద్ర, నవళి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిందన్నారు. దేశంలోనే అతి తక్కువ వర్షపాతం కలిగి, నిత్యం కరువుల బారినబడి ఎడారిగా మారిపోతున్న రాయలసీమను కాపాడుకోవడానికి తుంగభద్ర సమాంతర కాలువ(వరద కాలువ) నిర్మాణం అత్యంత కీలకం అని చెప్పారు. తుంగభద్ర డ్యామ్‌కు కొత్త గేట్లు బిగించిన సందర్భంగా మూడు రాష్ట్రాల (కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) ముఖ్యమంత్రులు భవిష్యత్తులో తుంగభద్ర జలాలపై నిర్ణయాలు తీసుకోవడానికి హై పవర్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ మొదటిసారిగా ఈనెల 27వ తేదీన ఢిల్లీలో కేంద్ర జల వనరుల శాఖ ఆధ్వర్యంలో సమావేశం కాబోతున్నది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని సమాంతర కాలువ నిర్మాణం కోసం కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు. హెచ్ఎల్ సి, ఎల్ఎల్‌సి ద్వారా రాయలసీమకు నికరంగా రావలసిన వాటా నీళ్ల మాత్రం రావడం లేదు అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాయలసీమ పశ్చిమ ప్రాంతానికి తుంగభద్ర సమాంతర కాలువ గేమ్ చేంజర్ అవుతుంది. ఈ కాలువ ద్వారా నీళ్ల గ్రావిటీ పై తీసుకురావచ్చు అని కెవి రమణ వివరించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 'సంజీవని' అమలుకు టెండర్లు

**• ఆగస్టు 14 లోపు దాఖలు చేయాలి • డిజిటల్ వైద్య సేవల రంగంలో అనుభవం ఉన్న వారు అర్హులు • 5 కోట్లకు పైగా ఉన్న రాష్ట్ర ప్రజల ఆరోగ్య రికార్డుల నిక్షిప్తం • మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**



**విజయవాడ, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవల్ని అందించడంలో నూతన అధ్యాయం సృష్టించనున్న సంజీవని పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. సంజీవని ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ కేర్ కోఆర్డినేషన్ అండ్ హెల్త్ కేర్ డెలివరీ సిస్టం) అమలుకు అవసరమైన విస్తృతమైన, పటిష్టమైన సమీకృత సాంకేతిక వేదిక(ప్లాట్ ఫాం)ను రూపొందించి, 5 సంవత్సరాల పాటు సేవలందించేందుకు సంబంధించిన పలు నిబంధనలతో కూడిన ఆర్ఎఫ్‌పి (రిక్వస్ట్ ఫర్ పార్టిసిపేషన్)ని ప్రభుత్వం బుధవారం వెల్లడించింది. ఈ ఆర్ ఎఫ్‌పికి సంబందించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులతో సమగ్రంగా చర్చించి మంగళవారం వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు. ఈ పథకానికి సంబంధించిన వివిధ అంశాలను నిర్ణీత కాలపరిమితిలో అమలుపరిచేలా నిరంతర పర్యవేక్షణతో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రీబిడ్ మీటింగ్ జులై 27 ప్రీబిడ్ మీటింగ్ లో ఉత్పన్నమయ్యే అంశాలపై వివరణ జులై 31న ఇస్తారు.టెండర్ల దాఖలుకు ఆఖరు తేదీ ఆగస్టు 14 నిర్ణయించారు. టెక్నికల్ బిడ్ మదింపు ఆగస్టు 19న ఫైనాన్షియల్ బిడ్ మదింపు ఆగస్టు 31ని నిర్ణయించారు.టెండర్లపై తుది నిర్ణయం సెప్టెంబర్ 7న తీసుకుంటారు.,వేగంగా విస్తరిస్తున్న డిజిటల్ వైద్య సేవల రంగంలో అనుభవం ఉన్న భారతీయ సంస్థలు టెండర్లు వేయడానికి అర్హులని, వివిధ జాతీయ, రాష్ట్ర ఆరోగ్య పథకాల కింద సేవలందించిన అనుభవం ఉండాలని, మూడేళ్ల అనుభవాన్ని పరిగణలోకి తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడించింది. సంజీవని పథకం ప్రధానంగా డిజిటల్ సాంకేతికత ఆధారంగా అమలుకానున్నందున క్యూసీబియస్ విధానంలో టెండర్లపై తుది నిర్ణయాన్ని తీసుకుంటామని తెలియపరిచింది

**సంజీవనితో నూతన అధ్యాయం:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ వ్యయంతో పలు ఆరోగ్య పథకాలు అమలు చేస్తున్నా, అంతిమంగా ఆశించిన ఫలితాలు పొందడంలో స్పష్టమైన లోటు కనపడుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో ఆందోళన వెలిబుచ్చారు. దాదాపు 40 పథకాలు విడివిడిగా అమలవుతుండటం, వాటి మధ్య సమన్వయ లోపం, సమీకృత దృష్టితో కాకుండా విడివిడిగా ఆయా పథకాల ఫలితాలను అంచనా వేయడం, రియల్ టైంలో ప్రజల ఆరోగ్య స్థితిని మదింపు చేసి తగు విధంగా క్లినికల్ పరంగా జోక్యానికి వీలు లేకపోవడం వంటి పలు కారణాలతో ప్రస్తుత విధానంలో ఆశించిన మేరకు సత్ఫలితాలు రావడం లేదని మంత్రి వివరించారు. ఈ ప్రతికూల పరిస్థితిని అధిగమించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఆరోగ్య శాఖ సంజీవని పథకాన్ని రూపొందించి కుప్పంలో గత జులైలో పైలట్‌గా అమలుపరిచి త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అమలుపరిచేందుకు టెండర్లను ఆహ్వానించామని మంత్రి తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని మొత్తం 5 కోట్లకు పైగా ఉన్న ప్రజల ఆరోగ్య స్థితిగతులను నిక్షిప్తం చేసి, వివిధ అంశాల్లో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు నమోదే చేసి, ప్రజల ఆరోగ్య చరిత్ర ఆధారంగా వారి ఆరోగ్యానికి సంబంధించి ఎదురయ్యే సమస్యలపై ముందుగానే ప్రజలకు హెచ్చరించి, తగు చికిత్సల కోసం డాక్టర్లతో సంప్రదింపుల సమయాలను కూడా ఏర్పాటు చేసి, అవసరాల మేరకు టెలీకన్సల్టేషన్లు, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా వైద్య సేవలందించే సదుపాయాన్ని కల్పించి, వైద్యుల సూచనల మేరకు రోగులు చికిత్స పొందారా లేదా అన్న విషయాన్ని కూడా సంజీవని పథకంలో పర్యవేక్షిస్తారని మంత్రి వివరించారు.

డిజిటల్ ప్లాట్‌ఫాం ఆధారంగా అమలుకానున్న సంజీవని పథకం వలన సుదూర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు కూడా వైద్య సేవలందుతాయని, వ్యాధి లక్షణం బయడపడ్డ దగ్గరి నుంచి అది పూర్తిగా నయమయ్యే దాకా (కంటిన్యువం ఆఫ్ కేర్) ఈ పథకంలో పర్యవేక్షణ ఉంటుందని, ఈ విధంగా సంజీవని ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించనున్నదని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ పథకం ద్వారా తమ ఆరోగ్య రక్షణ కోసం పౌరులు తమ జేబుల్లోంచి పెట్టే వ్యయాన్ని తగ్గించనున్నామని మంత్రి అన్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించి 12 ప్రధాన అంశాలను సంజీవని పథకంలో ప్రభుత్వం పొందుపరిచింది. ఇవి తల్లి మరియు నవజాత. పిల్లల ఆరోగ్యం, రిప్రొడక్టివ్ హెల్త్, సంక్రమిక మరియు అసంక్రమిక వ్యాధులు, మానసిక ఆరోగ్యం, దంత ఆరోగ్యం, కన్ను, ఇన్‌ఎన్‌టి సంరక్షణ, ట్రామా కేర్, ఉపశమన వైద్యం, పెద్దల ఆరోగ్యం, వైద్య నిర్ధారణ పరీక్షలు మరియు ఉచిత మందుల సరఫరా.ఆయా ఆరోగ్య పథకాల కింద ఉత్పన్నమయ్యే వ్యక్తుల సమాచారాన్ని సమీకరించి దాని ఆధారంగా ప్రజలకు తగు సూచనలు, సలహాలను అందించి తద్వారా రియల్ టైంలో అవసరాల మేరకు వైద్య పరంగా జోక్యం చేసుకునేందుకు అవసరమైన డిజిటల్ హెల్త్ ప్లాట్ ఫాంను రూపొందించి, 5 ఏళ్ల పాటు టెండర్ విజేత నిర్వహించాల్సి ఉంటుందని ఆర్ ఎఫ్‌పిలో ప్రభుత్వం స్పష్టం చేసింది. వ్యాధులు సోకినప్పుడు చికిత్సనందించే సాంప్రదాయ విధానానికి భిన్నంగా, వ్యాధుల రాకను ముందుగానే పసిగట్టి వాటి నివారణకు చర్యలు తీసుకుని, తద్వారా వ్యక్తులు, సమాజంపై అనారోగ్య భారాన్ని భారీ స్థాయిలో తగ్గించేందుకు సంజీవని పథకం నూతన బాటలు వేస్తుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

## రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తా.. రైతులకు మద్దతుగా నిలుస్తా!

**• పొగాకు రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకూ పోరాటం కొనసాగిస్తా: - మాజీ సిఎం జగన్**

**విజయవాడ, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి రైతులకు మద్దతుగా నిలుస్తామని మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ధరల సంక్షోభంతో తల్లడిల్లు తున్న రైతులకు అండగా నిలిచేందుకు పోరాటం ఉధృతం చేస్తామని వెల్లడించారు. పొగాకు రైతులకు మద్దతుగా పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటన చేస్తానని తెలిపారు. రైతుల సమస్యలు తెలుసుకునేందుకు తానే స్వయంగా వారి వద్దకు వస్తానని జగన్ స్పష్టం చేసారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ పొగాకు రైతులతో సమావేశం అయ్యారు. పొగాకు రైతుల సమస్యలను తెలుసుకునేందుకు త్వరలో పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటిస్తానని వెల్లడించారు. గోపాలపురం లేదా జంగారెడ్డి గూడెంలో పొగాకు రైతులను కలుస్తానని చెప్పారు. ప్రభుత్వం పైన మరింత ఒత్తిడి తీసుకొచ్చే కార్యక్రమం ప్రారంభిస్తామని ప్రకటించారు. ఆ తరువాత కూడా ప్రభుత్వం స్పందించక పోతే కందుకూరులో మరో పర్యటన చేస్తానని చెప్పారు. పొగాకు రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకూ పోరాటం కొనసాగిస్తానని వెల్లడించారు. ఏ జిల్లాలో ఏ పంట కోసం రైతులు ఇబ్బంది పడుతున్నా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. పొగాకు వేలం ప్రారంభమై దాదాపు 94 రోజులు గడిచినా పండిన పంటలో కేవలం 16.5 శాతం మాత్రమే కొనుగోలు చేసారని జగన్ వివరించారు. సాధారణంగా వంద రోజుల్లో పూర్తి కావాల్సిన కొనుగోలు ప్రక్రియలో 94 రోజులు గడిచినా అయిదో వంతు కూడా కొనకపోవటం ప్రభుత్వ వైఫల్యంగా పేర్కొన్నారు. సెప్టెంబర్ లో కర్ణాటకలో వేలం ప్రారంభమైతే వ్యాపారులు అక్కడికి వెళ్లిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. పొగాకు రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని జగన్ ప్రకటించారు.

## మోడీ వినాశకాలం మొదలైంది.. లీకుల సర్కార్‌ను కూల్చేవరకు వదిలేది లేదు!

**• ఢిల్లీ వీధుల్లో విద్యార్థుల రక్తం ఏరులై పారుతోంది • ఇది ప్రభుత్వమా? రాక్షస రాజ్యమా? • సిడబ్ల్యుసి సభ్యులు ఎన్. రఘువీరారెడ్డి ధ్వజం**




**మడకశిర టౌన్, జులై 22 ప్రభాతవార్త:** "కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో దారుణంగా చెలగాటమాడుతోందని దేశంలో విద్యా వ్యవస్థను బూడిద చేస్తూ, నిరుద్యోగులను ఆత్మహత్యల వైపు నెట్టివేస్తున్న ఈ నిరంకుశ పాలనకు నూకలు చెల్లాయి" అని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సిడబ్ల్యుసి) సభ్యులు, మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి నిప్పులు చెరిగారు. బుధవారం శ్రీసత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోడీ అధికారంలోకి వచ్చిన గత 12 ఏళ్ల పాలనలో నీట్‌తో సహా ఏకంగా 152సార్లు పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని రఘువీరారెడ్డి దుయ్యబట్టారు. రేయింబవళ్లు కష్టపడి చదివే కోట్ల మంది విద్యార్థుల కష్టాన్ని లీకేజీ మాఫియాకు తాకట్టు పెట్టారని మండిపడ్డారు. పేపర్ల లీకేజీల వల్ల భవిష్యత్తు అంధకారమై దేశవ్యాప్తంగా వందలాది మంది విద్యార్థులు, నిరుద్యోగులు ఆవేదనతో ప్రాణాలు తీసుకుంటున్నా ఈ ప్రభుత్వానికి కనీసం చలనం లేకపోవడం దారుణమన్నారు. మోడీ ప్రభుత్వం చెప్పిన అబద్ధాలు, నెరవేర్చని హామీలపై రఘువీరారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యేడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ, ఉన్న ఉద్యోగాలనే ఊడగొట్టారని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో 4.5శాతంగా ఉన్న నిరుద్యోగం, నేడు మోడీ పాలనలో 15శాతానికి పెరిగిపోయిందన్నారు. 2014లో 6.5 కోట్లుగా ఉన్న నిరుద్యోగుల సంఖ్య నేడు 21 కోట్లకు చేరిందని గణాంకాలతో ఎండగట్టారు. దేశంలో 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేయకుండా యువత జీవితాలతో ఆడుకుంటున్నారని, పైగా దేశవ్యాప్తంగా 94 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి పేదలకు చదువును దూరం చేశారని ధ్వజమెత్తారు. లీకుల ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ గత నెల రోజులుగా ఢిల్లీ నడిబొడ్డున శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీలతో విరుచుకుపడటం హేయమైన చర్య అని రఘువీరారెడ్డి తీవ్రంగా ఖండించారు.

సోనమ్ గారు 20 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నా ఈ ప్రభుత్వానికి కంటికి కనిపించడం లేదా?

'చలో పార్లమెంట్' అని తరలివచ్చిన విద్యార్థులకు సమాధానం చెప్పలేక, లీకేజీలకు కారణమైన మంత్రులపై చర్యలు తీసుకోకుండా, అమాయక విద్యార్థులను రక్తం వచ్చేలా కొట్టించడం క్షమించరాని నేరం. ఈరోజు ఢిల్లీ వీధుల్లో విద్యార్థుల రక్తపు మరకలు ఏరులై కనిపిస్తున్నాయి. పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో మల్లికార్జున ఖర్గేలు విద్యార్థుల భవిష్యత్తుపై, నీట్ లీకేజీలపై చర్చించాలని డిమాండ్ చేస్తుంటే స్పీకర్ ప్రభుత్వ అనుమతి కావాలనడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమేనని రఘువీరారెడ్డి మండిపడ్డారు. నిరసన తెలపడానికి వెళ్లిన రాహుల్ గాంధీ పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు అహంకారపూరితంగా ఉందన్నారు. నిన్నటి వరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరిన యువత, నేడు 'మోడీ హఠావో.. దేశ్ కో బచావో' అనే నినాదంతో రోడ్లపైకి వచ్చారన్నారు. ఎవరితో పెట్టుకోకూడదో ఆ విద్యార్థులు, నిరుద్యోగులతో మోడీ ప్రభుత్వం పెట్టుకుంది. మీ వినాశ కాలం సమీపించిందని రఘువీరారెడ్డి అన్నారు. ఇక మిమ్మల్ని ప్రజలు ఎంతోకాలం భరించరు అని హెచ్చరించారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని, మోడీ ప్రభుత్వం పతనం అయ్యేంతవరకు ఈ పోరాటం ఆగేది లేదని రఘువీరారెడ్డి స్పష్టం చేశారు.

23-07pg10exHMNWJQE_23-07pg10exHMNWJQE.qxd 22/Jul/26 10:57 PM Page 1



## చైనా ఓపెన్‌లో ఉన్నతి, శెట్టిలను ఓడించిన సింధు

### పురుషుల సింగిల్స్‌లో ఆయుష్ సంచలనం






**న్యూఢిల్లీ:** చైనా ఓపెన్-2026 టోర్నమెంట్‌లో, పీవీ సింధు తన స్వదేశీ క్రీడాకారిణి ఉన్నతి హుడాపై మూడు గేమ్‌ల విజయంతో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. జపాన్ ఓపెన్‌లో విజయం సాధించి మంచి ఫామ్‌లో ఉన్న ప్రపంచ 15వ ర్యాంకర్ చాంగ్‌జౌలో బుధవారం జరిగిన చైనా ఓపెన్‌లో హుడాను 21-14, 9-21, 21-10 తేడాతో ఓడించింది. అలాగే పురుషుల సింగిల్స్‌లో, ఆయుష్ శెట్టి మొదటి రౌండ్‌లో ఇండోనేషియాకు చెందిన ప్రపంచ నంబర్ 11 అల్వి ఫర్హాన్‌ను మూడు గేమ్‌లలో ఓడించి సంచలనం సృష్టించాడు. యువ భారత షట్లర్ మాజీ జూనియర్ ఛాంపియన్‌ను 21-17, 5-21, 21-17 తేడాతో ఓడించి రౌండ్ ఆఫ్ 16లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. చైనా జట్టుతో జరిగిన పోరులో భారత డబుల్స్ జట్టుకు చాలా కష్టంగా గడిచింది. రోహన్ కపూర్-రుత్విక శివాని గద్దె, టాప్ సీడెడ్ జోడీ అయిన యాన్ జె ఫెంగ్-డాంగ్ పింగ్ హువాంగ్ చేతిలో 21-9, 21-16 తేడాతో ఓడిపోయారు. ఇక ధ్రువ్ కపిల-తనిషా క్రాస్టో కూడా జిన్ వా గువో-ఫాంగ్ హుయ్ చెన్‌ల చేతిలో వరుస గేమ్‌లలో 21-18, 21-18తో ఓడిపోయారు. పురుషుల డబుల్స్ జోడీ ఎంఆర్ అర్జున్-హరిహరన్ అమ్సకరుణన్ నాలుగో సీడ్ జోడీ వీ కెంగ్ లియాంగ్-చాంగ్ వాంగ్‌ల చేతిలో ఓటమి పాలయ్యారు.

## ఐసిసి వన్డే ర్యాంకింగ్ టాప్ 4లో

# గిల్, రోహిత్, కోహ్లీ




**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌పై అద్భుత ప్రదర్శనతో శుభ్‌మన్ గిల్ ఐసీసీ పురుషుల వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరువయ్యాడు. అదే సమయంలో, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కూడా తాజా అప్‌డేట్‌లో అగ్రస్థానంలో భారత్ ఉనికిని మరింత బలోపేతం చేశారు. మిచెల్ 802 రేటింగ్ పాయింట్లతో నెం.1 స్థానంలో కొనసాగుతుండగా, ఇంగ్లండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 188 పరుగులు సాధించిన గిల్ ఇప్పుడు కేవలం ఒక పాయింట్ వెనుకబడ్డాడు. కోహ్లీ 767 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతుండగా, రోహిత్ 758 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. భారత్‌తో జరిగిన సిరీస్‌ను ఇంగ్లండ్ కైవసం చేసుకుంది. సిరీస్ అంతటా నాటౌట్‌గా నిలిచి 249 పరుగులు చేసిన కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ జో రూట్ వన్డే బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో నాలుగు స్థానాలు ఎగబాకి 8వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ తరఫున బెన్ డకెట్ 11 స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 19వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. భారత్‌పై ఐదు 3 పడగొట్టిన ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ ఒక స్థానం ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్ ఎడమచేతి వాటం స్పిన్నర్ గుడకేష్ మోతీ ఏడు స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 9వ స్థానానికి చేరుకుని టాప్ 10లోకి ప్రవేశించాడు. భారత ఆటగాడు అక్షర్ పటేల్ కూడా 10 స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 32వ స్థానానికి చేరుకుని గణనీయమైన పురోగతి సాధించాడు. బ్రేస్‌వెల్ ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకి తన కెరీర్‌లోనే అత్యుత్తమమైన మూడవ స్థానానికి చేరుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన అజ్మతుల్లా ఒమర్జాయ్ ఈ విభాగంలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, బంగ్లాదేశ్ కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్ రెండవ స్థానంలో నిలిచాడు.




## ప్రణేష్ చేతిలో గుకేశ్ ఓటమి

**న్యూఢిల్లీ:** చెన్నై గ్రాండ్ మాస్టర్స్‌లో ఎం. ప్రణేష్, ప్రపంచ ఛాంపియన్ డి. గుకేష్‌ను 39 ఎత్తులలో ఓడించి తన కెరీర్‌లోనే అతిపెద్ద విజయాన్ని కైవసం చేసుకున్నాడు. దీంతో గుకేష్ వరుసగా రెండవ ఓటమిని చవిచూశాడు. అనుకూలమైన స్థితిలో ఉండి ఎరిగైసి అర్జున్ చేతిలో ఓడిపోయిన మరుసటి రోజే, గుకేశ్ మళ్ళీ ప్రణేష్ చేతిలో తన ఆధిక్యాన్ని చేజార్చుకున్నాడు. కరోకాన్‌లో తెల్ల పావులతో ఆడుతున్న ప్రణేష్, మొదట్లో ఆ ఎత్తుగడ తనను ఒత్తిడికి గురిచేసినప్పటికీ, లాంగ్ కాస్లింగ్ చేసి సంక్లిష్టతలను కొనితెచ్చుకున్నాడు. గుకేష్ బలమైన క్యూసి7 మరియు ఎన్‌బి4 ఎత్తుగడలను ఎదుర్కొని, విజయం సాధించేందుకు దగ్గరగా కనిపించాడు. అయితే, డి3 వద్ద సరైన సమయంలో లభించిన పాన్ బ్రేక్ వంటి అవకాశాలను చేజార్చుకోవడంతో, అతను తన పొజిషన్‌ను సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతను తన రూక్‌ను బి5కు కదిపిన తర్వాత ప్రణేష్ తిరిగి పోటీలోకి వచ్చాడు, కానీ బి5 ఎత్తు ఆ యువ ఆటగాడిని పూర్తి నియంత్రణలో ఉంచింది.

# నేటి నుండి జింబాబ్వేతో టి20 సిరీస్

### టీమిండియాకు హ్యాట్రిక్ క్లీన్ స్వీప్ ముప్పు

### అదే బలహీన స్కెచ్‌తో బరిలోకి జింబాబ్వే




**న్యూఢిల్లీ:** ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల్లో భారత బ్యాటింగ్ విభాగాన్ని కోలుకోలేని దెబ్బతీసిన బౌన్సర్ల ముప్పు, ఇప్పుడు జింబాబ్వే సిరీస్‌లోనూ టీమిండియాను తీవ్రంగా కలవరపెడుతోంది. పరుగుల వేటలో షార్ట్ పిచ్ బంతులను ఎదుర్కొలేక పదే పదే వికెట్లు పారేసుకుంటున్న టీమిండియా యువ బ్యాటర్లపై ఈ నెల 23 నుండి హరారే వేదికగా ప్రారంభమవుతున్న టీ20 సిరీస్‌లో మరోసారి పేస్ దండయాత్రకు ప్రత్యర్థి వ్యూహాలు రచిస్తోంది. ఇటీవల ముగిసిన ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల్లో టీమిండియా ఎదుర్కొన్న వరుస ఓటములకు ప్రధాన కారణం బ్యాటర్ల వైఫల్యమే. ప్రత్యర్థి ఫాస్ట్ బౌలర్లు సంధించిన పవర్ ఫుల్ షార్ట్ పిచ్ బంతులను అంచనా వేయడంలో టీమిండియా బ్యాటర్లు ఘోరంగా తడబడ్డారు. ఈ బలహీనతను పసిగట్టిన జింబాబ్వే బౌలర్లు కూడా అదే అస్త్రాన్ని ఉపయోగించేందుకు సిద్ధమయ్యారు. హరారే మైదానంలోని పిచ్‌లు ఎంతో వేగంతో పాటు అధిక ఉత్సాహపూరితమైన ఎత్తు (బౌన్స్) కలిగి ఉంటాయి. ఇది ప్రత్యర్థి ఫాస్ట్ బౌలర్లకు కొండంత బలాన్ని ఇవ్వనుంది. యూకే సిరీస్‌లో భారత ఆటగాళ్ల పరాభవాన్ని నిశితంగా గమనించిన జింబాబ్వే యాజమాన్యం, తమ జట్టులోని ధాటిగా బౌలింగ్ చేసే ఫాస్ట్ బౌలర్లను రంగంలోకి దించుతోంది. ముఖ్యంగా ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ రిచర్డ్ ఎన్గారవా తన యార్కర్లతో పాటు షార్ట్ బంతులతో విరుచుకుపడటంలో దిట్ట. ఇటీవల బంగ్లాదేశ్‌పై హరారేలోనే జరిగిన టీ20 సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌ల్లోనే 8 వికెట్లు తీసి ప్రత్యర్థులను వణికించాడు. అతనితో పాటు, పొడవాడి బౌలర్ బ్లెస్సింగ్ ముజరబానీ కూడా భారత బ్యాటర్లకు పెద్ద ముప్పుగా మారనున్నాడు. బంగ్లాదేశ్ సిరీస్‌లో కేవలం 5.75 ఎకానమీతో అత్యంత పొదుపుగా బౌలింగ్ చేసి కీలక వికెట్లు పడగొట్టాడు. వీరిద్దరితో పాటు మరో ఫాస్ట్ బౌలర్ బ్రాడ్ ఈవాన్స్ కూడా తన వేగవంతమైన షార్ట్ బంతులతో భారత ఆటగాళ్లను ఇబ్బంది పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాడు.

ఈ పరిస్థితుల్లో భారత జట్టులోని పలువురు కీలక ఆటగాళ్లు ఇటీవల షార్ట్ బంతులకు వికెట్లు సమర్పించుకోవడం ఆందోళన కలిగిస్తోంది. వైభవ్ సూర్యవంశీతో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ ఈ రకమైన బంతులను ఎదుర్కొనే క్రమంలో ఒత్తిడికి లోనవుతున్నారు.

వీరితో పాటు విస్ఫోటక ఓపెనర్ అభిషేక్ శర్మ, ఆల్‌రౌండర్ శివమ్ దూబే కూడా షార్ట్ పిచ్ బంతులకు ఔట్ కావడం గమనార్హం. జింబాబ్వేతో జరిగే ఈ మ్యాచ్‌లలో మన ఆటగాళ్లు తమ లోపాలను ఎంత త్వరగా సరిదిద్దుకుని, సాంకేతికతను మెరుగుపరుచుకుంటారో అనే దానిపైనే సిరీస్ ఫలితం ఆధారపడి ఉంటుంది.

## ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్‌లో నిరాశతో ప్రారంభించిన భారత్ షూటర్లు

**న్యూఢిల్లీ:** ఆసియా క్రీడల తొలి రోజున చైనా పతకాలను కైవసం చేసుకోగా, ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ ఆఖరి సన్నాహక మ్యాచ్‌లో భారత షూటర్లు తడబడ్డారు. ఈ ఈవెంట్‌లో భారత షూటర్లకు నిరాశాజనకమైన ఆరంభం లభించింది, దేశానికి చెందిన రెండు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ జట్లలో ఏదీ కూడా క్వాలిఫికేషన్ దశను దాటి ముందుకు సాగలేకపోయింది. బుధవారం జరిగిన ప్రపంచ కప్ తొలిరోజు ఆతిథ్య చైనా ఆధిపత్యం చెలాయించి, అందుబాటులో ఉన్న రెండు స్వర్ణ పతకాలనూ కైవసం చేసుకోగా, భారత్ పతకం లేకుండానే సరిపెట్టుకుంది. పలు ప్రపంచ కప్ స్వర్ణ పతక విజేతలైన సురుచి ఇందర్ సింగ్, కేదార్లింగ్ ఉచగన్వేల జోడి 577 మొత్తం స్కోరుతో తొమ్మిదో స్థానంలో నిలిచింది. ఇందులో సురుచి 292, కేదార్లింగ్ 285 స్కోరు సాధించారు.

కేవలం మొదటి నాలుగు జట్లు మాత్రమే ముందుకు వెళ్లే క్రమంలో, చైనా రెండు ఫైనల్ స్థానాలను దక్కించుకోవడం ద్వారా తన ఆధిపత్యాన్ని చాటుకుంది. వీరిలో ఒకరైన యావో కియాన్‌క్సున్ మరియు హు కై కలిసి 591 స్కోరు సాధించి క్వాలిఫికేషన్ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టారు. భారత్‌కు చెందిన రెండవ జోడీ సైన్యం, కమల్‌జీత్ కూడా 577 పరుగులు చేసినప్పటికీ, వరుసగా 288, 289 స్కోర్లతో 11వ స్థానంతో సరిపెట్టుకోవలసి వచ్చింది.




### ముడిచమురు, టారిఫ్ ఎఫెక్ట్:

# ఇన్వెస్టర్ల సంపద 4.2 లక్షలకోట్లు ఆవిరి

### నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబయి,జులై 22:** అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడం, ఇరాన్‌కు సంబంధించిన భౌగోళిక ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చడం, అమెరికా ప్రకటించిన కొత్త టారిఫ్ విధానం ప్రభావంతో భారత స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాలతో ముగిశాయి. గత 10 ట్రేడింగ్ సెషన్లలో ఇదే అతిపెద్ద పతనంగా నమోదైంది. మార్కెట్ పతనంతో పెట్టుబడిదారుల సంపదలో సుమారు రూ.4.2 లక్షల కోట్లు ఆవిరైనట్లు బీఎస్ఈ గణాంకాలు వెల్లడించాయి. నిఫ్టీ 50 సూచీ 191.45 పాయింట్లు కోల్పోయి 23,996.25 వద్ద ముగియగా, సెన్సెక్స్ 715.06 పాయింట్లు పడిపోయి 76,755.05 వద్ద స్థిరపడింది. వరుసగా మూడో ట్రేడింగ్ సెషన్‌లోనూ ప్రధాన సూచీలు నష్టాల్లోనే ముగిశాయి.అమెరికా మరోసారి ఇరాన్‌పై వైమానిక దాడులు జరపడంతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా ఎగిశాయి. ఇదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతి చేసుకునే జనరిక్ ఔషధాలపై దశలవారీగా భారీ టారిఫ్‌లు విధించనున్నట్లు ప్రకటించడం కూడా పెట్టుబడిదారుల ఆందోళనను పెంచింది. ఇరాన్‌కు సంబంధించిన భౌగోళిక పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారే అవకాశాలు ఉండటంతో మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి పెరిగింది.ముడి చమురు ధరలకు మళ్లీ జోష్‌అమెరికా వరుసగా 11వ రాత్రి కూడా ఇరాన్‌పై సైనిక దాడులు నిర్వహించడంతో బుధవారం అంతర్జాతీయ ముడి చమురు ధరలు దాదాపు 4 శాతం ఎగిశాయి.ప్రపంచ ప్రమాణమైన బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 3.5 శాతం పెరిగి 94.20 డాలర్లకు చేరగా, అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ధర 3.8 శాతం పెరిగి 87.56 డాలర్ల వద్ద ట్రేడైంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతి చేసుకునే జనరిక్ ఔషధాలపై కొత్త టారిఫ్ విధానాన్ని ప్రకటించారు. దీనితో ఫార్మా రంగ షేర్లపై కూడా ఒత్తిడి పెరిగింది.ట్రంప్ ప్రకటించిన ప్రణాళిక ప్రకారం ఓచ్చే ఆగస్టు 1 నుంచి వచ్చే రెండేళ్ల పాటు దిగుమతి జనరిక్ ఔషధాలపై సున్నా శాతం టారిఫ్ కొనసాగుతుంది. ఆ తరువాత ఒక సంవత్సరం పాటు 100 శాతం టారిఫ్ అమల్లోకి వస్తుంది.అనంతరం 200 శాతం టారిఫ్ విధించబడుతుంది.ఈ నిర్ణయం భారతీయ జనరిక్ ఔషధ ఎగుమతులపై భవిష్యత్తులో ప్రభావం చూపే అవకాశం ఉందనే ఆందోళనతో మార్కెట్లలో ప్రతికూల ప్రభావం కనిపించింది. మార్కెట్లకు ప్రధానంగా ఐసిఐసిఐబ్యాంకు 1.60శాతం, రిలయన్స్ 1.51శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.99శాతం నిఫ్టీపై ఒత్తిడి తెచ్చాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ 1.05శాతం, స్మాలక్యాప్‌సూచీ 1.39శాతం క్షీణించింది. బిఎస్ఇలో 1458 కంపెనీలు పెరిగితే 2780 కంపెనీలు క్షీణించాయి. 193 స్థిరంగా కొనసాగాయి. బ్రెంట్‌ముడిచమురు సెప్టెంబరు ఫ్యూచర్‌ధరలు బ్యారెల్‌కు 94.77 డాలర్లుగా ఉన్నాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు 96.59గా నడిచింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్ల 1.22శాతంపెరిగి రూ.1,44,623కి చేరాయి.

### వార్ ఎఫెక్ట్:

# బ్రెంట్ ముడిచమురు బ్యారెల్ 95.19 డాలర్లు




**ముంబయి,జులై 22:** అమెరికాఇరాన్ మధ్య సైనిక ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతుండటంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు బుధవారం భారీగా పెరిగాయి. బ్రెంట్ క్రూడ్ ధర ఆరు వారాల తర్వాత తొలిసారిగా బ్యారెల్‌కు 95 డాలర్ల మార్కును దాటి ట్రేడవుతూ ప్రపంచ ఇంధన మార్కెట్లలో ఆందోళనలను పెంచింది. మధ్యప్రాచ్య ప్రాంతం నుంచి చమురు సరఫరాలకు అంతరాయం ఏర్పడే అవకాశాలపై పెట్టుబడిదారులు ఆందోళన చెందడంతో ధరలు వేగంగా పెరిగాయి.రియల్‌టైమ్ మార్కెట్ డేటా ప్రకారం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3:15 గంటల సమయంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 95.19 డాలర్ల వద్ద ట్రేడవుతూ 4.23 శాతం లాభాన్ని నమోదు చేసింది. ఇదే సమయంలో అమెరికా ప్రమాణ ముడి చమురు వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ ధర కూడా గణనీయంగా పెరిగింది. అమెరికాదాడులతో ముడి చమురు ధరల పెరుగుదల మరింత వేగం అందుకుంది.ఇక ఎర్ర సముద్రం ప్రాంతంలో కూడా ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఇరాన్ మద్దతు ఉన్న యెమెన్ హౌతీ తిరుగుబాటు దళాలు, సౌదీ అరేబియాతో సంబంధాలు ఉన్న నౌకలపై నౌకాదళ దిగ్బంధనం విధిస్తామని హెచ్చరించాయి. ఈ హెచ్చరికల నేపథ్యంలో కొన్ని చమురు ట్యాంకర్లు తమ ప్రయాణ మార్గాలను మార్చుకున్నట్లు వార్తలు వచ్చాయి. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి ప్రాంతాల్లో ఒకటైన మధ్యప్రాచ్యం నుంచి ముడి చమురు ఎగుమతులకు అంతరాయం ఏర్పడే అవకాశాలపై ఆందోళనలు పెరిగాయి. ఇదిలా ఉండగా, ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించేందుకు ప్రయత్నించిన నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన రెండు చమురు ట్యాంకర్లను అడ్డుకుని నిలిపివేసినట్లు ఇరాన్ ప్రకటించింది. దీంతో ప్రపంచ చమురు సరఫరాలపై కొత్త ఆందోళనలు నెలకొన్నాయి.తాజా పరిణామాల నేపథ్యంలో బ్రెంట్ క్రూడ్ ధరలు జూన్ ప్రారంభం తర్వాత అత్యధిక స్థాయికి చేరుకున్నాయి. అమెరికాఇరాన్ మధ్య ఘర్షణలు మరింత ముదిరితే ప్రపంచ చమురు సరఫరాలకు దీర్ఘకాలిక అంతరాయం ఏర్పడే ప్రమాదాన్ని మార్కెట్లు ముందుగానే అంచనా వేస్తూ ధరలను పెంచుతున్నాయని మార్కెట్ నిపుణులుఅంచనావేస్తున్నారు.

## పేస్ స్టాక్‌బ్రోకింగ్‌పై సెబీ రూ.4 లక్షల జరిమానా

**ముంబై:** యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ ట్రేడింగ్ ఫ్రంట్‌రన్నింగ్ కేసు దర్యాప్తులో రికార్డుల నిర్వహణలో లోపాలు, అలాగే విచారణ సమయంలో తప్పుదారి పట్టించే సమాచారం అందించినందుకు పేస్ స్టాక్ బ్రోకింగ్ సర్వీసెస్ సంస్థపై సెబీ రూ.4 లక్షల జరిమానా విధించింది. ఈ ఉత్తర్వులో పేస్ స్టాక్ బ్రోకింగ్ సంస్థ ఫ్రంట్‌రన్నింగ్‌కు పాల్పడిందని సెబీ నిర్ధారించలేదు. సంస్థ నిబంధనలకు




అనుగుణంగా రికార్డులను నిర్వహించకపోవడం, దర్యాప్తుకు అవసరమైన కీలక సమాచారాన్ని సమర్పించడంలో విఫలమవడంపైనే చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. దర్యాప్తు సందర్భంగా మొత్తం 93 ట్రేడింగ్ లావాదేవీలకు సంబంధించిన ట్రేడర్‌ప్రత్యేక ఐపి అడ్రస్ వివరాలను పేస్ సమర్పించలేదని సెబీ తెలిపింది. ప్రతి ఆర్డర్‌ను ఏ డీలర్, ఏ ట్రేడింగ్ టెర్మినల్ ద్వారా అమలు చేశారో స్పష్టంగా గుర్తించగలిగే విధంగా రికార్డులు నిర్వహించడం స్టాక్ బ్రోకర్ల బాధ్యత అని నియంత్రణ సంస్థ గుర్తుచేసింది.ఈ విషయంలో పేస్ స్టాక్ బ్రోకింగ్ తన వాదనలో, సాంకేతిక పరిమితులు మరియు కోవిడ్ మహమ్మారి కాలంలో ఏర్పడిన ఇబ్బందుల కారణంగా నిర్దిష్ట ట్రేడర్లు ఉపయోగించిన ఐపిఅడ్రస్‌లను గుర్తించడం సాధ్యం కాలేదని తెలిపింది. ఆ వాదనలకు మద్దతుగా ఎలాంటి ఆధారాలు సమర్పించలేదని పేర్కొంటూ సెబీ ఆ వివరణను తిరస్కరించింది.సెబీ ఉత్తర్వు ప్రకారం, ప్రతి వ్యక్తిగత ట్రేడర్‌కు సంబంధించిన మ్యాక్ ఐడి, ఐపి అడ్రస్లను ఖచ్చితంగా గుర్తించి అనుసంధానించలేకపోయామని పేస్ స్వయంగా అంగీకరించింది. దీంతో స్టాక్ బ్రోకర్లకు వర్తించే రికార్డు నిర్వహణ నిబంధనలను సంస్థ ఉల్లంఘించినట్లు సెబీ తేల్చింది. అదనంగా, ట్రేడింగ్ టెర్మినల్ రిజిస్ట్రేషన్ల నిర్వహణలో కూడా పేస్ నిర్లక్ష్యం వహించిందని సెబీ గుర్తించింది.




## నిరాశపరిచిన డాక్టర్ రెడ్డీస్

### నికర లాభం రూ.444 కోట్లు

**ముంబయి,జులై 22:** డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ తొలి త్రైమాసికం ఫలితాల్లో బలహీన పనితీరును నమోదు చేసింది. ఆపరేటింగ్ మార్జిన్లు భారీగా క్షీణించడంతో కంపెనీ సమీకృత నికర లాభం గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు 68.7 పడిపోయి రూ.444 కోట్లకు పరిమితమైంది. మార్కెట్ అంచనాలప్రకారం కంపెనీ రూ.737 కోట్ల నికర లాభాన్ని నమోదు చేస్తుందని భావించినప్పటికీ, వాస్తవ ఫలితం రూ.444 కోట్లుగానే నమోదైంది.ఆదాయం కూడా తగ్గింది. గత ఏడాది తొలి త్రైమాసికంలో రూ.8,572 కోట్లుగా ఉన్న ఆదాయం ఈసారి 5.5 తగ్గి రూ.8,100 కోట్లకు చేరింది. నికర లాభం: రూ.1,418 కోట్ల నుంచి రూ.444 కోట్లకు తగ్గితే ఆదాయం రూ.8,572 కోట్ల నుంచి రూ.8,100 కోట్లకు చేరింది. ఎబిడిటా రూ.2,173 కోట్ల నుంచి రూ.861 కోట్లకు చేరింది. విశ్లేషకులు రూ.1,398 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు. ఎబిడిటా మార్జిన్ కూడా గత ఏడాది 25.3 నుంచి 10.6 కు పడిపోవడం ఆపరేటింగ్ పనితీరులో బలహీనతను స్పష్టంగా చూపించింది. మార్కెట్ అంచనా 17శాతం గా ఉండగా, వాస్తవ మార్జిన్ దానికంటే చాలా తక్కువగా నమోదైంది. ఇతర ఆదాయం మాత్రం పెరిగింది. గత ఏడాది రూ.290 కోట్లుగా ఉన్న ఇతర ఆదాయం ఈ త్రైమాసికంలో రూ.355 కోట్లకు చేరింది.

## ఇండస్ ఇండ్ బ్యాంక్ నికరలాభం రూ.1003 కోట్లు




**ముంబయి,జులై 22:** ప్రైవేట్ రంగంలోని ఇండస్‌ఇండ్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. బ్యాంక్ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 46.5 శాతం పెరిగి రూ.684 కోట్ల నుంచి రూ.1,003 కోట్లకు చేరుకుంది.బ్యాంక్‌కు సంబంధించిన నికర వడ్డీ ఆదాయం కూడా స్వల్పంగా పెరిగి రూ.4,640 కోట్ల నుంచి రూ.4,685 కోట్లకు చేరింది. ఇదే సమయంలో ఆపరేటింగ్ లాభం 1.2 శాతం వృద్ధితో రూ.2,652 కోట్ల నుంచి రూ.2,683 కోట్లకు పెరిగింది.ఆస్తుల నాణ్యత లో కూడా మెరుగుదల కనిపించింది. గ్రాస్ ఎన్‌పీఏ 3.43 శాతం నుంచి 3.25 శాతానికి తగ్గగా, నెట్ ఎన్‌పీఏ 1 శాతం నుంచి 0.95 శాతానికి తగ్గింది. బ్యాంక్ నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ 3.46 శాతం నుంచి 3.57 శాతానికి మెరుగుపడింది.ఇక రానిబాకీలకోసం కేటాయింపులు కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ త్రైమాసికంలో బ్యాంక్ రూ.1,340 కోట్ల ప్రొవిజన్లు చేయగా, గత త్రైమాసికంలో ఇవి రూ.1,484 కోట్లు ఉన్నాయి.

## ఉద్యోగులకోసం ఎఎస్ఎంఎల్ రూ.22 లక్షల స్టాక్‌గ్రాంట్ బోనస్!

**న్యూఢిల్లీ,జులై 22:** సెమీకండక్టర్ రంగంలో చిప్ తయారీ కంపెనీ ఏఎస్ఎంఎల్ హోల్డింగ్ ఎన్వీ తమ ఉద్యోగులను కాపాడుకునేందుకు ఒక భారీ ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. కంపెనీలో దీర్ఘకాలం పాటు కొనసాగే ఉద్యోగులకు 20,000 యూరోలు అంటే రూ. 22 లక్షలవరకూ షరతులతో కూడిన స్టాక్ గ్రాంట్‌ను అందించనున్నట్టు వెల్లడించింది. కృత్రిమ మేధ కారణంగా ఆధునాతన చిప్‌లకు డిమాండ్




విపరీతంగా పెరగడంతో ఈ రంగంలో ఏర్పడిన తీవ్రమైన నిపుణుల కొరతను అధిగమించేందుకే ఈ నిర్ణయం తీసుకుంది. నెదర్లాండ్స్‌కు చెందిన ఈ టెక్నాలజీ దిగ్గజం, ఈ రిటెన్షన్ బోనస్ పథకాన్ని 2027 జనవరి 1 నుంచి ప్రారంభించనుంది. ఈ పథకం కింద ప్రయోజనం పొందాలంటే ఉద్యోగులు 2030 చివరి వరకు కంపెనీలో కొనసాగాల్సి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఏఎస్ఎంఎల్‌లో సుమారు 44,500 మంది ఉద్యోగులు ఉండగా, అర్హులైన వారందరికీ ఈ పథకం వర్తిస్తుందని కంపెనీ స్పష్టం చేసింది. ఉద్యోగుల గత పనితీరుకు గుర్తింపుగా, భవిష్యత్తులో పెరగనున్న పనిభారానికి ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను అందిస్తున్నట్లు వివరించింది. ఈ స్టాక్ గ్రాంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో ఖరారు చేయనున్నారు. ఏఎస్ఎంఎల్ ఉద్యోగుల్లో సగానికి పైగా నెదర్లాండ్స్‌లో పనిచేస్తుండగా, సుమారు 8,500 మంది అమెరికాలో ఉన్నారు. ఇటీవల ఏఎస్ఎంఎల్ బలమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ 2.92 బిలియన్ యూరోల నికర లాభాన్ని ఆర్జించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps